హాయిలు
గత వారంలో జరిగిన ముఖ్యమైన పరిణామాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 220 పేజీలు: 10+4 వెల: 6.50


శుక్రవారం న్యూఢిల్లీలో ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు ఫొగట్, బజరంగ్ పునియా - '5'లో



## శుభాకాంక్షలు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీశ్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా శనివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 9వ తేదీ సోమవారం

## వరద నష్టం ప్రాథమిక అంచనా

# రూ.5438 కోట్లు

### కేంద్రం తక్షణమే సాయం అందించాలి

### విపత్తు నిధుల వినియోగం నిబంధనలు సవరించాలి

### తక్షణ మరమ్మతులు, పనులకు నిర్దేశించిన రేట్లు పెంచాలి

### ఎపితో సమానంగా నిధులు కేటాయించాలి

### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌తో సిఎం రేవంత్ రెడ్డి

### వరద నష్టాలపై ఫొటో ఎగ్జిబిషన్ తిలకించిన చౌహాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు6:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు,వరద బీభత్సంతో అపార నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కేంద్ర వ్యవసాయ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు వివరించారు.రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. అన్ని విభాగాలు క్షేత్ర స్థాయిలో వాస్తవ నష్టం వివరాలు సేకరిస్తున్నాయని,సమగ్రంగా అంచనాలు వేసిన తర్వాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఖమ్మం జిల్లాలో రాష్ట్ర మంత్రులతో కలిసి ఏరియల్ సర్వే చేశారు. అనంతరం కేంద్ర


శుక్రవారం కేంద్రమంత్రులు శివరాజ్‌సింగ్, బండి సంజయ్‌తో సమావేశమైన సిఎం రేవంత్

హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం సచివాలయానికివచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తమ్ముల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సిఎం వెంట ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవల భారీ వర్షాలతో వాటిల్లిన వరద నష్టపు తీవ్రతను ముఖ్యమంత్రి.... కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి మంత్రికి వివరించారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేటతో పాటు పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెంటిమీటర్ల వరకు వర్షం కురిసిందని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీ ప్రాణ నష్టం తప్పిందని,కానీ >>2


వరద ప్రాంతంలో నేల పరిస్థితిని పరిశీలిస్తున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, మంత్రి పొంగులేటి

## బాధిత రైతాంగానికి

# అండగా ఉంటాం

### కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రైతును పూజిస్తే దేవుడిని పూజించినట్లేనని అటువంటి రైతుకు ఏ కష్టం వచ్చినా ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్ అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదలకు పంటలు దెబ్బతిన్నాయి. రోడ్లు ధ్వంసం అయ్యాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పలువురు మృత్యువాతపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన కేంద్ర సహాయ మంత్రి సంజయ్‌కుమార్, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం పాలేరు మెయిన్ కెనాల్ గండిపడటంతో దెబ్బతిన్న >>2

## మహేష్ కుమార్ చేతికి

# పిసిసి పగ్గాలు


కొత్త టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్

### నిజామాబాద్‌కు రెండోసారి దక్కిన గౌరవం

### వెనుకబడిన తరగతులకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ అధిష్ఠానం

**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ నియమితులయ్యారు. టిపిసిసి పగ్గాలు మహేశ్ కుమార్‌కు దక్కడంతో ఇన్నాళ్లు ఎవరు టిపిసిసి అధ్యక్షుడు అవుతారనే ఉత్కంఠతకు శుక్రవారం సాయంత్రం తెరపడింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ టిపిసిసి అధ్యక్షుడి పేరును లాంఛనంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుడిగా రాష్ట్రంలో పార్టీని అధికార తీరాలకు చేర్చాడు. ఆయన పదవి కాలం జూలై 7తో ముగిసింది. రేవంత్‌రెడ్డి డిసెంబర్‌లో ముఖ్యమంత్రిగా రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి టిపిసిసి అధ్యక్షుడిని కొత్తగా నియమిస్తారని ఊహాగానాలు వ్యాప్తి చెందాయి. లోక్‌సభ ఎన్నికలవరకు రేవంత్ నాయకత్వంలోనే రాష్ట్ర పార్టీ వుండాలని అధిష్ఠానం భావించడంతో ఇన్నాళ్లు ఆయన స్థానంలో కొత్తవారిని నియమించలేదు. నిజామాబాద్‌కు చెందిన మహేశ్ >>2


నేటి సంచికతో వినాయక వ్రతకల్పం ఉచితంగా అందుకోండి - మేనేజర్

## ప్రపంచ ఎఐ సదస్సులో

# 21 ఒప్పందాలు


డబ్ల్యుటిసిఎతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మంత్రి శ్రీధర్‌బాబు

### వచ్చే మూడేళ్లలో 25 ఎఐ కార్యక్రమాలు చేపట్టనున్న ప్రభుత్వం

### సదస్సుకు హాజరైన రెండు వేల మంది నిపుణులు

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ప్రపంచంలో సాంకేతికరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తధ్యమని, కొంగ్రొత్త ఆవిష్కరణలు భవిష్యత్తులో ప్రపంచాన్ని నవ్యపథంవైపు పయనింపజేయటం ఖాయమని ఏఐ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసిసిలో రెండురోజుల పాటు జరిగిన ఏఐ గ్లోబల్ సమ్మిట్‌ను అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించిన సమ్మిట్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, ఎఐ నిపుణులతో సహా సుమారు రెండువేల మంది ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఎఐ అభివృద్ధికి చేపట్టే 25 కార్యక్రమాలను వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీపై ఐటీ శాఖ రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని దీంతో పాటు సుమారు వంద ఎఐ స్టాళ్లను ఆయన ప్రారంభించారు.

రెండురోజుల సదస్సులో సుమారు 150 మంది ప్రసంగాలతో పలువురు యువ పారిశ్రామిక వేత్తలు డిజైన్‌చేసిన పలు ఆవిష్కరణలకు సంబంధించి ప్రజెంటేషన్లను ఇవ్వనున్నారు. ఏఐతో సామాజిక, వ్యక్తిగత ప్రయోజనాలు ఏలా ఉంటాయనేది, ఐటీ, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్, సైయింట్ వ్యవస్థాపకులు బివిఆర్ మోహన్‌రెడ్డి తదితరులు తమ ప్రసంగాలలో వివరించారు. హైదరాబాద్ సమీపంలో 2వందల ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఎఐ సిటీలో రెండు కంపెనీలు తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను >>2

## వినాయకుని మండపాలకు ఉచిత విద్యుత్: సిఎం రేవంత్

## చాకలి ఐలమ్మ ఉత్సవాలకు కమిటీ - మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



## ప్రముఖ కవి, సినీ రచయిత

# వడ్డేపల్లి శ్రీకృష్ణ కన్నుమూత

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ప్రఖ్యాత కవి, లలిత సినీగేయ రచయిత, సాహితీవేత్త డా. వడ్డేపల్లికృష్ణ ఇకలేరు. ఆయన వయస్సు 76 సంవత్సరాలు. 1949 జూలై 30న సిరిసిల్లాలో జన్మించారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో స్థిరపడ్డారు. 1964 నుండి సాహితీ ప్రస్థానం కొనసాగిస్తూనే ఉన్నారు. సినిమా పాట పద్యం గేయం గజల్స్ విమర్శ వంటి అనేక ప్రక్రియల్లో చివరిదాకా శ్రమిస్తూనే ఉన్నారు. వృత్తి రీత్యా పోస్టల్ శాఖలోప ఉద్యోగం ఆరంభించి 1978లో తెలుగు లలితగీతాలపై పరిశోధన చేశారు. 1980లో పిల్ల జమీందార్ సినిమాలో పాటల రచయితగా అనేక సినిమాలకు పాటలు రాశారు. సినిమాలకు దర్శకత్వంకూడా చేశారు. ఆయన దర్శకత్వం వహించి నిర్మించిన గోభాగ్యం లఘుచిత్రానికి అంతర్జాతయ గుర్తింపు, పలు పురస్కారాలు లభించాయి. బతుకమ్మ, రామప్ప రామణీయంలాంటి లఘు చిత్రాలకు నంది పురస్కారాలు లభించాయి. రెండు రోజుల క్రితమే తెలుగు రాష్ట్రాల సినీ రచయితల సంఘం ఆయన్ని జీవితసాఫల్య పురస్కారంతో ఘనంగా సత్కరించింది. ఇటీవల అమెరికాలో అటా తదితర వేడుకల్లో పాల్గొని ఆరోగ్యం దెబ్బతినడంతో >>2

## విద్యా కమిషన్ చైర్మన్‌గా

# ఆకునూరి మురళి

### వ్యవసాయ, రైతు సంక్షేమ చైర్మన్‌గా ఎం. కోదండ రెడ్డి, బిసి కమిషన్ చైర్మన్‌గా జి. నిరంజన్


ఆకునూరి మురళి


ఎం. కోదండరెడ్డి


జి. నిరంజన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** తెలంగాణ ప్రభుత్వం పలువురికి కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళిని నియామకం చేశారు. ఆయన పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుంది. ఈ మేరకు పలు కమిషన్లకు చైర్మన్లను నియమిస్తూ శుక్రవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్‌గా జి.నిరంజన్(మున్నూరు కాపు),సభ్యులుగా రాపోలు జయప్రకాశ్ (పద్మశాలి), తిరుమలగిరి సురేందర్ (మున్నూరుకాపు), బాల లక్ష్మి(గౌడ్)నియమితులయ్యారు. మెంబర్ సెక్రటరీగా బిసి సంక్షేమ శాఖ కమిషనర్ వ్యవహరిస్తారు. వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా ఎం.కోదండరెడ్డి నియామకం అయ్యారు. ఈయన పదవీకాలం రెండేళ్ల పాటు ఉంటుంది. కాగా, రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పురుత్తేజింప చేయడానికి, సుస్థితర వ్యవసాయ అభివృద్ధి సాధించడానికి తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్‌ను >>2

## వరదలకు గురై

# 29 మంది మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదలవల్ల 29 జిల్లాలను వరద బాధిత జిల్లాలుగా ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు.

ఇప్పటికే నాలుగు జిల్లాలను వరద ప్రభావిత జిల్లాలుగా ప్రకటించి వెంటనే తగు సహాయ పునరావాస చర్యలు చేపట్టేందుకు నిధులను సంబంధిత జిల్లా కలెక్టర్లకు విడుదల చేశామని తెలిపారు. అదే విధంగా మిగిలిన 25 జిల్లాలకు మూడు కోట్ల రూపాయల చొప్పున సంబంధిత జిల్లా కలెక్టర్లకు నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. భారీ వర్షాలు,వరదల వల్ల సంభవించిన నష్టాలపై సవివర నివేదికను సోమవారం మధ్యాహ్నంలోగా సమర్పించాలని కోరుతూ శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 29 మంది మరణించారని వీరి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించేందుకు వివరాలు పంపాలని తెలిపారు.





శుక్రవారం ఖమ్మం జిల్లాలో బాధితులను పరామర్శిస్తున్న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్. చిత్రంలో మంత్రి పొంగులేటి తదితరులు

# అండగా ఉంటాం

>> ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారిని నాయకన్‌గూడెం వద్ద పరిశీలించారు. వంట పొలాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గండిపడిన పాలేరు కెనాల్‌ను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. పాలేరులో శుక్రవారం జవహర్‌లాల్ నెహ్రు నవోదయలో ఏర్పాటు కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పాల్గొని రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరదలు ఏ మేరకు నష్టాన్ని చేశాయో కేంద్ర మంత్రులకు రైతులు వివరించి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని పరిశీలించడం జరిగిందని సాగులో ఉన్న పంటలు తీవ్రంగా నష్టాన్ని మిగిల్చాయని, రైతుల కన్నీటిని వెలకట్టలేదని, ఓ వైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా సమన్వయంతో కలిసి రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జరిగిన నష్టాన్ని వివరించి తగిన సహాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. రైతులు కాయకష్టం చేసి అప్పులు చేసి వేసిన పంటలు వరదలకు దెబ్బతిన్నాయని అటువంటి రైతులకు రాజకీయాలకు అతీతంగా ఆదుకుంటామన్నారు.

గత ప్రభుత్వం రైతులను విస్మరించారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి చర్చించి రాష్ట్ర రైతాంగానికి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఖమ్మం బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, పలువురు ప్రజా ప్రతినిధులు బీజేపీ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

# రూ.5438 కోట్లు

>> వరదలతో ఆస్తి నష్టం భారీగా జరిగిందని సీఎం వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని దృశ్యాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పాటు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర మంత్రులకు చూపించారు.

ఒకే రోజులో అంచనాకు మించిన వర్షం పడటంతో ప్రధాన రహదారులతో పాటు రోడ్లు, ఇండ్లు, బ్రిడ్జిలు చాలా చోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని వివరించారు. మహబూబాబాద్ జిల్లాలో వరదలో కట్ట కొట్టుకుపోవడంతో వేలాడుతున్న రైల్వే ట్రాక్ పరిస్థితిని, రైల్ రాకపోకలు నిలిచిపోయిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో, బాధిత కుటుంబాలు కోలుకోలేని విధంగా నష్టపోయారని, ఇప్పటికి ఇబ్బందికర పరిస్థితి ఉన్నాయని సీఎం చెప్పారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున వరద బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు.

తెగిన చెరువులు, కుంటలు, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల తాత్కాలిక మరమ్మతులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వీటిని శాశ్వతంగా పునరుద్ధరించే పనులకు తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. విపత్తు నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడు అమలులో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సడలించాలని ముఖ్యమంత్రి రేవంత్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో 50శాతం ఉపయోగిస్తే... ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకునేలా గతంలో రాష్ట్రాలకు వెసులుబాటు ఉండేది. 2021 వరకు అదే విధానం అమల్లో ఉంది. ఇప్పుడు వందశాతం ఎస్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రాలు వినియోగిస్తేనే, శాశ్వత మరమ్మతు పనులకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోవాలనే నిబంధన విధించారు. గతంలో ఉన్నట్లుగా ఈ నిబంధనను సడలించాలని ముఖ్యమంత్రి కోరారు. వరద బాధిత ప్రాంతాల్లో తక్షణ మరమ్మతులకు, శాశ్వత పునరుద్ధరణ పనులకు అంశాల వారీగా నిర్దేశించిన యూనిట్ రేట్లను కూడా పెంచాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వరదలతో దెబ్బతిన్న చెరువులు, కుంటల తక్షణ మరమ్మతులకు కనీసం రూ.60 కోట్లు అవసరమవుతాయని, ఇప్పుడున్న నిర్ణీత రేట్ల ప్రకారం రూ.4 కోట్లు కూడా విడుదల చేసే పరిస్థితి లేదని అధికారులు వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లోనూ భారీ నష్టం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా వరద నష్టం సంభవించిన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు ఏపికి సమీపంలోనే ఉన్నాయని, అందుకే ఏపికి ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ కేంద్ర ప్రభుత్వం సాయం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న ప్రజలకు సాయంచేసే విషయంలో పార్టీలు, రాజకీయాలకు తావు లేదని కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ స్పష్టం చేశారు. కలిసికట్టుగా బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సి ఉంటుందని అన్నారు. కేంద్ర మంత్రితో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవోముఖ్యకార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఉత్సవాలకు కమిటీ
## - మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఛైర్మన్‌గా ఎమ్మెల్సీ వీర్లపల్లి శంకర్, సభ్యులుగా మరో 40 మంది ఉన్నారన్నారు. శుక్రవారం ఆయన సెక్రెటేరియట్‌లో బీసీ వెల్ఫేర్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. పాలకుర్తిలో చాకలి ఐలమ్మ స్మారక భవనం నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని, చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమం కోసం ప్రభుత్వం నుంచి రూ.15లక్షలు విడు దల చేశామన్నారు. ఈనెల 26న చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# వినాయకుని మండపాలకు ఉచిత విద్యుత్: సీఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు6:** వినాయక చవితి పర్వదిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వాడవాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలని సిఎం అన్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సిఎం ఆదేశించారు. ఈ ఏడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని సిఎం ఇప్పటికే ప్రకటించారు.

# ఆకునూరి మురళి

>> ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో కమిషన్ ప్రాథమిక లక్ష్యాలను వివరించింది. కమిషన్ బాధ్యతలను వివరించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 623177
2nd Prize Rs.7000/- 11637
3rd Prize Rs.3500/-
09438 21317 31491 33530 42498
51268 62409 84523 97697 97885
4th Prize Rs.200/-
0289 0274 3035 3117 3835
4398 6697 6779 7080 9700
5th Prize Rs.100/-
0001 0040 1632 1900 2634
3050 5000 6407 6849 7641
6th Prize Rs.50/-
0046 1276 4444 5970 7471 8716
0060 1411 4541 6048 7658 8755
0074 1471 4753 6133 7679 8913
0197 1588 4819 6147 7708 8940
0279 1771 4866 6152 7809 8964
0319 2577 4885 6214 7811 8981
0440 2631 4915 6232 8025 9039
0545 3032 4966 6244 8076 9052
0573 3139 5007 6246 8167 9086
0870 3148 5083 6708 8212 9196
0947 3263 5159 6701 8263 9515
1157 3384 5177 6937 8282 9582
1158 3420 5184 6964 8393 9654
1192 3778 5209 6975 8478 9822
1242 3781 5257 7036 8480 9864
1247 3840 5557 7116 8496
1252 4268 5624 7181 8592

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 714007
2nd Prize Rs.7000/- 48372
3rd Prize Rs.3500/-
03404 06735 15867 29596 36135
38561 38758 52841 61353 88041
4th Prize Rs.200/-
1204 2348 2895 4356 4771
6285 6876 7362 9514 9749
5th Prize Rs.100/-
8596 2076 2176 3288 6265
7201 8915 8460 9325 9742
6th Prize Rs.50/-
0048 2041 3755 5167 6538 8312
0137 2073 3820 5168 6712 8321
0446 2201 3993 5193 6750 8395
0547 2206 4056 5335 6961 8603
0620 2368 4288 5515 6966 8873
0612 2537 4298 5593 7015 8987
0859 2612 4420 5688 7054 9038
0882 2621 4437 5691 7134 9156
0967 2672 4451 5810 7139 9172
1011 2719 4472 5831 7342 9270
1112 2891 4500 5981 7379 9388
1153 2970 4506 6012 7452 9788
1313 3031 4547 6047 7484 9743
1398 3061 4605 6086 7491 9829
1588 3163 4758 6164 8003 9981
1615 3525 4762 6289 8189
1645 3668 4901 6512 8275

AZEEZ SERIES Dr No:10
1st Prize Rs.100000/- 791303
2nd Prize Rs.7000/- 38287
3rd Prize Rs.3500/-
02188 10558 11533 11695 25079
31824 34139 76024 79965 83613
4th Prize Rs.200/-
0301 1552 1910 3214 4091
4896 5019 6023 6504 9838
5th Prize Rs.100/-
1406 1509 1900 1974 2013
2926 2967 4170 6309 9671
6th Prize Rs.50/
0147 1995 3917 5392 6839 8692
0149 2317 3948 5461 6841 8782
0230 2319 3963 5492 7019 8819
0371 2711 4038 5613 7142 8854
0419 2745 4209 5614 7190 9009
0468 3150 4217 5625 7495 9180
0486 3185 4266 5755 7583 9222
0805 3187 4315 5758 7720 9249
1168 3338 4334 5790 7763 9258
1383 3662 4346 5904 7834 9321
1505 3730 4408 5898 8085 9428
1610 3741 4975 6222 8108 9437
1691 3786 5051 6307 8252 9527
1743 3821 5141 6548 8313 9959
1872 3866 5183 6571 8322 9957
1938 3906 5193 6647 8486
1967 3909 5237 6750 8548

MALLANEHAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 326101
2nd Prize Rs.7000/- 91149
3rd Prize Rs.3500/-
06815 11132 32006 40287 69231
70802 71611 75908 80674 88981
4th Prize Rs.200/-
0104 0709 1032 2555 2615
2861 3054 8092 8294 8370
5th Prize Rs.100/-
0445 1470 2577 4300 4826
5559 5881 7359 8303 9688
6th Prize Rs.50/
0073 2225 3518 5092 6750 8106
0180 2240 3568 5163 6751 8111
0275 2390 3606 5236 6775 8223
0338 2468 3674 5377 6849 8256
0340 2484 3747 5507 6888 8281
0473 2506 3778 5717 6912 8346
0562 2521 3852 5847 7066 8512
0926 2562 4133 5892 7069 8776
1042 2578 4173 6098 7075 8784
1229 2725 4208 6131 7134 9073
1249 2868 4241 6206 7249 9405
1272 2823 4305 6285 7296 9429
1381 2911 4443 6304 7377 9505
1434 2985 4615 6364 7785 9595
1466 2988 4502 6436 7797 9904
1799 3256 4952 6515 7840
1965 3303 5056 6627 7887

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 418745
2nd Prize Rs.7000/- 19304
3rd Prize Rs.3500/-
00920 08871 34105 39774 45590
80990 82873 86018 88547 97138
4th Prize Rs.200/-
2475 4498 5605 5640 5789
6785 6907 7296 7759 8892
5th Prize Rs.100/-
0441 1803 2069 2214 2646
4347 4576 5408 6041 7682
6th Prize Rs.50/-
0128 2039 3325 5043 7146 8587
0190 2059 3329 5052 7186 8602
0362 2234 3470 5263 7217 8968
0400 2275 3554 5364 7267 9029
0597 2298 3747 5784 7298 9105
0753 2408 3780 6044 7301 9174
0765 2767 3889 6315 7479 9351
1152 2844 3962 6492 7600 9378
1262 2808 4676 6611 7775 9458
1338 2943 4683 6774 7779 9572
1437 3073 4727 6909 7783 9680
1478 3147 4897 6936 7906 9740
1584 3173 4904 6987 8032 9824
1680 3213 4906 6991 8102 9909
1739 3233 4913 7028 8267 9942
1806 3238 4952 7048 8404
1841 3298 5013 7074 8506

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 358575
2nd Prize Rs.7000/- 20051
3rd Prize Rs.3500/-
03316 18719 50228 53892 54426
71283 82266 84742 85222 93982
4th Prize Rs.200/-
0397 2035 2220 2460 3989
6046 7005 7123 9852 9938
5th Prize Rs.100/-
0533 0776 1391 3265 5680
5716 6646 7951 9632 9763
6th Prize Rs.50/-
0103 1359 3195 5401 6473 8573
0159 1535 3212 5513 6811 8663
0188 1696 3489 5653 7074 8795
0220 1778 3658 5696 7112 8806
0401 1807 3711 5718 7266 8817
0423 1899 3933 5882 7278 8893
0448 1925 4102 5959 7478 9110
0469 2177 4109 6011 7512 9322
0701 2323 4302 6014 7722 9326
0720 2379 4375 6042 7823 9402
0736 2437 4379 6056 7850 9434
0936 2606 4698 6226 7999 9627
0995 2692 4706 6258 8097 9788
1096 3071 4820 6355 8107 9798
1132 3097 5028 6449 8305 9799
1254 3135 5258 6469 8376
1296 3153 5375 6608 8406

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 635854
2nd Prize Rs.7000/- 16394
3rd Prize Rs.3500/
03770 19362 19876 24815 30701
60476 69643 71290 76439 90069
4th Prize Rs.200/-
0838 1078 1746 2209 3169
3730 6239 8175 8552 9128
5th Prize Rs.100/-
0105 3268 3884 4064 5026
5655 6071 6538 7531 8580
6th Prize Rs.50/-
0010 2095 3046 4888 6296 8006
0275 2106 3144 4896 6359 8027
0356 2163 3194 5037 6517 8036
0465 2438 3240 5192 6634 8195
0494 2508 3474 5316 6802 8274
0534 2576 3520 5332 6903 8374
0746 2599 3557 5352 6930 8404
0884 2661 3791 5643 7046 8972
1144 2698 3978 5652 7063 8978
1409 2719 3979 5726 7155 9011
1470 2782 3993 5769 7411 9468
1705 2791 4120 5828 7460 9506
1751 2831 4354 5861 7525 9707
1837 2891 4633 5899 7613 9747
1880 2959 4651 5943 7864 9912
1911 2994 4753 6045 7878
2059 2998 4777 6228 8080

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 574792
2nd Prize Rs.7000/- 45415
3rd Prize Rs.3500/
15313 24431 32518 39658 41669
42789 44290 47980 51645 87429
4th Prize Rs.200/-
0819 1139 1321 2045 2921
3022 4206 8031 8250 9882
5th Prize Rs.100/-
0016 2118 2296 2665 3798
4434 6808 8071 8680 9645
6th Prize Rs.50/-
0216 3325 4259 5477 6929 8525
0556 3383 4264 5516 7010 8627
1270 3428 4286 5633 7081 8727
1361 3481 4398 5652 7238 8853
1410 3507 4447 5676 7387 8934
1447 3604 4502 5690 7457 9014
1539 3704 4626 5797 7435 9033
1815 3706 4675 5870 7518 9180
3070 3761 4787 5880 7575 9186
2259 3831 4798 5958 7631 9194
2307 3846 4802 6012 7771 9266
2438 3927 4806 6242 8072 9436
2558 3946 4893 6469 8136 9839
2703 3988 5012 6485 8279 9915
2727 4042 5210 6588 8412 9939
2732 4061 5335 6679 8426
3163 4237 5475 6900 8521

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 943384
2nd Prize Rs.7000/- 33463
3rd Prize Rs.3500/
20289 24710 25496 28794 41215
44951 46141 53572 88553 91572
4th Prize Rs.200/-
0066 1094 1882 2414 3196
3307 3896 5000 6326 8257
5th Prize Rs.100/-
0170 0344 2234 2959 3080
3507 6717 8323 8416 8583
6th Prize Rs.50/
0139 1578 3447 5217 6927 8747
0198 1816 3632 5223 6958 8751
0220 1881 3748 5293 7016 8801
0577 2065 3860 5494 7298 8868
0725 2110 3916 5830 7321 8910
0779 2192 4139 5860 7757 8917
0861 2373 4210 5984 7765 8987
0863 2597 4246 5948 8007 9134
0915 2598 4538 5981 8059 9138
0935 2707 4627 6056 8125 9217
1248 2759 4652 6158 8215 9233
1401 2420 4887 6171 8264 9327
1430 3035 4838 6283 8330 9674
1460 3048 4984 6355 8513 9831
1659 3191 4935 6523 8617 9967
1668 3232 4940 6795 8652
1674 3377 4935 6985 8742

TEANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 815738
2nd Prize Rs.7000/- 77803
3rd Prize Rs.3500/
06845 10473 15548 22410 27287
49503 55151 61305 69158 90809
4th Prize Rs.200/-
0018 1156 1601 2870 5354
5621 6487 6981 7597 8519
5th Prize Rs.100/-
0434 1452 1504 3162 5972
7237 7413 8342 9067 9356
6th Prize Rs.50/
0176 1971 3541 5226 6689 8223
0249 2221 3591 5437 6734 8473
0408 2400 3729 5510 6738 8533
0601 2543 3947 5588 6765 8728
0758 2550 4044 5689 7005 8917
0776 2566 4214 5713 7016 9013
0780 2581 4265 5827 7023 9047
0946 2598 4288 5917 7141 9110
1086 2658 4379 6019 7400 9271
1237 2750 4449 6137 7444 9283
1291 2892 4526 6306 7488 9318
1306 2928 4604 6411 7621 9309
1349 2945 4743 6509 7659 9741
1352 3005 4904 6512 7785 9745
1371 3098 4917 6528 7849 9800
1916 3200 4962 6564 7867
1966 3480 5134 6624 7879

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 454687
2nd Prize Rs.7000/- 32838
3rd Prize Rs.3500/-
19881 31796 32511 43529 43711
54323 65328 76465 98294 98711
4th Prize Rs.200/-
0906 1017 1128 5778 6363
6657 7804 8579 8815 9077
5th Prize Rs.100/
0135 2556 2839 3195 3757
5219 5312 5540 7106 8139
6th Prize Rs.50/-
0110 1606 3105 4581 6947 8251
0201 1675 3153 5182 7042 8313
0257 2323 3155 5305 7063 8358
0259 2363 3179 5310 7341 8383
0261 2358 3244 5403 7360 8549
0440 2373 3283 5944 7415 8682
0463 2378 3361 5958 7424 8823
0794 2379 3396 6291 7454 9012
0749 2491 3630 6402 7480 9432
0925 2538 3673 6421 7497 9520
1004 2574 3712 6427 7616 9701
1188 2665 3823 6509 7626 9767
1347 2686 3942 6512 7646 9781
1475 2722 4216 6566 7901 9842
1485 2740 4245 6650 7974 9932
1523 2742 4444 6863 8006
1548 2978 4518 6921 8214

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 564584
2nd Prize Rs.7000/- 75950
3rd Prize Rs.3500/-
18615 29452 31244 31766 42443
53396 64286 75435 86371 87260
4th Prize Rs.200/-
0805 3436 3503 3591 6327
6746 6750 7500 8860 9015
5th Prize Rs.100/
1736 4050 4304 4681 4693
6124 6451 7504 8404 9982
6th Prize Rs.50/-
0174 1520 2986 4851 7266 8786
0204 1544 3138 5124 7308 8910
0261 1594 3193 5250 7460 9133
0263 1596 3425 5476 7463 9287
0310 1674 3534 5818 7566 9255
0334 1704 3582 5821 7796 9278
0434 2005 3704 5839 7993 9321
0437 2019 3710 5878 8162 9342
0453 2084 4048 6067 8177 9450
0600 2226 4165 6215 8213 9444
0658 2340 4210 6264 8216 9581
0837 2513 4439 6298 8309 9627
0970 2586 4448 6571 8311 9812
0987 2603 4473 6677 8342 9830
0988 2604 4637 6705 8358 9865
1038 2610 4671 6893 8460
1139 2625 4823 7090 8553

# ఒప్పందాలు

>> ప్రారంభించటానికి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు జయేశ్ రంజన్ ప్రకటించారు. ఎఐ సమ్మిట్‌లో భాగస్వాములైన పలువురుని రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్ యూనివర్సీటీలో ఎఐ సంబంధిత నైపుణ్యాలపై తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు, కుదుర్చుకున్న ఏడబ్ల్యూఎస్, మైక్రోసాఫ్ట్, నెక్ ్ట ్స వేవ్. సౌత్ ఆసియా ఉమెన్ అండ్ టెక్ సంస్థల ప్రతినిధులను ఈ సమ్మిట్‌లో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్, జనవరి మాసాల్లో స్కిల్ యూనివర్సీటిలో మొదటి బ్యాచ్‌ను ప్రారంభించేం దుకు రంగంసిద్ధంచేస్తున్న జయేశ్ రంజన్ తెలిపారు.

**ప్రపంచ ఎఐ సదస్సులో 21 ఒప్పందాలు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ ఏఐ సదస్సులో 21 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకుంది. ఏఐ ఆధారిత తెలంగాణ కోసం నిర్ధేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతిక, విద్యాసంస్థలు, అంకుర సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదిరాయి. దేశంలోనే తెలంగాణ ఎఐలో సూపర్ పవర్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన వివిధ ఈ ఒప్పందాలు జరిగాయి. ప్రధానంగా ఏడు రంగాలలో ఎంఒయూలపై సంత కాలు కూడా జరిగాయి రాష్ట్రంలో ఎఐ వ్యవస్థలకు అవసరమై గణన వనరులను మెరుగుపరచేందుకు యొట్టా, సీడాక్ సంస్థలతో రెండు ఎంఒయూలు కుది రాయి. ఏఐ అభివృద్ధి చెందుతున్న రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్ ్సలెన్ ్స ఏర్పాటు చేయటానికి పాత్, నజారా టెక్నాలజీస్‌తో సర్కార్ ఒప్పందం చేసుకుంది. ప్రజారోగ్యం ఈ-స్టోర్ ్స, మొబైల్ గేమింగ్, ఇంటరాక్టివ్ మీడియా, డిజిటల్ కంటెంట్‌లో అవిష్కరణలు విధాన రూపకల్పనపై దృష్టి సారిస్తాయి.

# కన్నుమూత

>> హైదరాబాద్‌కు వచ్చి ఆస్పత్రిలో చేరారు. నెలరోజుల చికిత్స తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. నిన్న మళ్లీ ఇబ్బంది అనిపించడంలో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. వడ్డేపల్లికృష్ణ డా. సినారె ఇష్టపడ్డ రచయిత. పదివేలకుపైగా లలితగీతాలను పరిశీలించి పిహెచ్‌డి పూర్తిచేశారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఆయన వందలాది లలితగీతాలు ప్రసారమయ్యాయి. వడ్డేపల్లి 40కిపైగా నృత్య రూపకాలు రాశారు మరెన్నో పుస్తకాలు ప్రచురించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కృష్ణ జయజయహే తెలంగాణ నృత్య రూపకాన్ని రచించి రాష్ట్రవ్యాప్త ప్రదర్శనలు మంచి పేరుప్రఖ్యాతులు సాధించారు. ఆయన కుటుంబ సభ్యులు అమెరికా నుండి రావాల్సి ఉండగా డా. వడ్డేపల్లికృష్ణ అంత్యక్రియలు ఆదివారం నిర్వహించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన భౌతికకాయం నిమ్స్‌లోని మార్చురీలోనే భద్రపరిచినట్లు తెలిసింది.



వరదనష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, వివరిస్తున్న సిఎం

# పిసిసి పగ్గాలు

>> కుమార్ విద్యార్థిదశనుంచి కాంగ్రెస్ భావజాలంతో రాజ కీయ ప్రస్థానం మొదలు పెట్టారు. నిజామాబాద్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడిగా 1986 నుంచి 90 వరకు పని చేశారు. 1990-98వరకు రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా పనిచేశారు. అఖిల భారత యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా, పిసిసి సెక్రటరీ, అధికార ప్రతినిధిగా పిసిసి జనరల్ సెక్రటరీగా 2021 వరకు వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం ఆయన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తు న్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్సీగా బాధ్యతలు తీసుకున్నారు. టిపిసిసి నూతన అధ్యక్షుడిగా బిసి సామాజిక వర్గ నేతనే నియమించాలని అధిష్టానం నిర్ణయించడంతో నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేశ్ కుమార్ గౌడ్, మధుయాష్కీ పేరు తెరపైకి వచ్చింది. వీరిద్దరిలో ఎవరిని నియమించాలనే అంశంపై తీవ్ర కసరత్తు చేశారు. టిపిసిసి అధ్యక్షుడి నియామకం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలతో పలుమార్లు హైకమాండ్ భేటీ అయ్యారు. ఐదేళ్ల ముగ్గురిని ఢిల్లీకి పిలిపించు కొని వారి అభిప్రాయం తీసుకొంది. మరోవైపు ఆయన 2023 టిపిసిసి ఎన్నికల కమిటీ సభ్యుడిగా ఉంటూ నిర్మాణాత్మకమైన పాత్ర పోషించారని పార్టీ అధినాయకత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆయన ఎంపికపై అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఒక నిర్ణయానికి వచ్చారు.

**నిజామాబాద్ జిల్లాకు రెండోసారి దక్కిన గౌరవం**

నిజామాబాద్ జిల్లా నెలకొల్పిన తరగతులకు టిపిసిసి అధ్యక్షపదవి రెండోసారి దక్కింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన దివంగతనేత ధర్మపురి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ పిసిసి తొలిసారి నియామకం అయ్యారు. 2004లో కాంగ్రెస్ శాసనసభ నాయకుడిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడిగా డి.శ్రీనివాస్ జోడీతో ఆనాటి బలమైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అదే జిల్లాకు చెందిన బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు తెలంగాన పిసిసి చీఫ్ పదవి దక్కింది. మహేశ్ కుమార్ గౌడ్ 1966లో నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం రహత్‌నగర్ గ్రామంలో మే 24న జన్మించారు. విద్యార్థి దశనుంచి రాజకీయాల్లోకి వచ్చారు. 90వద దశకంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించారు. కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టారు. 1994 డిచ్‌పల్లి, 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2013 నుంచి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఇప్పుడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ 4వ అధ్యక్షుడిగా ఆయన నియామకమైనాడు. తొలి టిపిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, రెండో అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి మూడో అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 4వ టిపిసిసి అధ్యక్షుడిగా బిసి సామాజికవర్గం చెందిన మహేశ్‌కు అవకాశం వచ్చింది.

**నాపై నమ్మకంతో పెట్టిన బాధ్యతను వమ్ముచేయను: మహేశ్‌కుమార్**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నాపై అత్యంత నమ్మకంతో పెట్టిన బాధ్యతను వమ్ము చేయనని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తానని, యుక్తులను వాడుకుంటానని టిపిసిసి నూతన అధ్యక్షుడిగా నియామకమైన మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్, ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రులకు ఎంపిలకు ఎమ్మెల్సీలకు ఎమ్మెల్యేలకు డిసిసి అధ్యక్షులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**మహేశ్‌కు సిఎం రేవంత్, మంత్రుల అభినందనలు**

టిపిసిసి నాల్గవ అధ్యక్షుడిగా ఎంపికైన మహేశ్ కుమార్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. కొత్తగా తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ ఎంపిక చేయడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఆయన తన పదవీకాలంలో కాంగ్రెస్‌ను మరింతగా క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా తీర్చిదిద్దాలని అనేక మంది కార్యకర్తలను నాయకులుగా రూపొందించే దుకు కృషిచేయాలని టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కొత్తగా ఎంపికైన టిపిసిసి అధ్యక్షుడికి శుభకాంక్షలు తెలుపుతూ పార్టీ బలహీన వర్గాలకు సముచిత స్థానం ఇస్తుందని రాబోయే రోజుల్లో బిసిలు కాంగ్రెస్ పార్టీ నీడలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి మహేశ్‌కుమార్ నియమకం తోడ్పాటు నిస్తుందని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.7.58,
స్వాతి మ.3.30,
వర్జ్యం రా.9.42-11.28,
దు.సా.4.42-5.31
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తులాభం.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఆనందం కలిగిస్తుంది. ధనలాభం.

**మిథునం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. చర్చలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం:** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి. పనులు పూర్తి.

**కన్య :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. విలువైన వస్తు - ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** రుణాలు తీరి ఊరటచెందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** అందరిలోనూ గుర్తింపు రాగలదు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** పట్టుదలతో ముందుకు సాగుతారు. వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మీనం :** ఎంతటివారినైనా ఆకట్టుకొని ముందుకుసాగుతారు. విలువైన వస్త్రాభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 07-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
చవితి సా.5.37,
చిత్త మ.12.33
వర్జ్యం సా.6.50-8.38,
దు.ఉ.6.03-7.41,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.30-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాలవారికి విదేశ పర్యటనలు వుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** సంతానం నూతన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తి.

**కర్కాటకం :** సన్నిహితుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** ఎంతటివారినైనా మాటలతో ఆకట్టు కుంటారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి.

**కన్య :** సన్నిహితుల సాయంతో ముందడువేస్తారు. వృత్తి-వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**తుల :** సంతానం విదేశాలలో విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత కలిసివచ్చే కాలం. వాహనాల కొనుగోలు.

**ధనుస్సు:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తుసేకరణ.

**మకరం:** జీవిత భాగస్వామినుండి ఆస్తి లాభం పొందుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మీనం :** ఎంతటి పనినైనా పట్టుదలతో పూర్తిచేస్తారు. వృత్తి - వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మద్యం మత్తులో మరో విమానంలోకి

### జార్జియా బదులుగా ఇండియా దారి

**టిబ్లిసీ(జార్జియా), సెప్టెంబరు 6:** పూటుగా మద్యం సేవించి ఒక దేశానికి వెళ్లాల్సిన యువతి మరోదేశానికి టికెట్ కొనుక్కుని విమానం ఎక్కిన ఉదంతం అందరినీ విస్తుపోయేలా చేసింది. తీరా ఇండి యాకు టికెట్ కొనుగోలుచేసి విమానం ఎక్కిన తర్వాత పైలట్ హిందీ లో మాట్లాడటంతో ఉలి క్కిపడింది. విమా నంలో మగతగా కూర్చున్న ఆమె పైలట్ హిందీలో మాట్లాడుతూ ప్రయాణీకులకు సూచనలు చెప్పగానే వింతగా చూసింది. ఇందుకు సంబంధించిన ఇన్‌స్టాగ్రామ్ విడియో ఒకటి ఇపుడు వైరల్ అవుతోంది. మీరు తాగిన మత్తులో జార్జియాకు ఫ్లైట్ బుక్ చేసుకున్నారు. మీరు ఇపుడు విమానంలో ఉన్నారు. మీకు తెలుసా. నిజానికి ఈ విమానం ఇండియా వెళుతోందని ఆ విడియోపై రాసు కొచ్చారు. ఈ విడియోను మూడు లక్షలమందికిపైగా వీక్షించారు. కొంద రయితే తాగినా కూడా విమానం ఎక్కనిస్తారా అని ప్రశ్నలువేసారు. మరికొందరుమాత్రం ఎలాగూ ఇండియా వస్తున్నారని ఇక్కడ చూడాల్సిన ప్రదేశాలు చాలా ఉన్నాయని వాటిని చూసి వెళ్లాలని సూచించారు. ఇంకొందరు మాత్రం ఈ మహిళకంటే బోర్డింగ్‌పాస్ ఇచ్చిన వ్యక్తే ఎక్కువ తాగి ఉంటారని అందుకే ఈ పొరపాటు జరిగిందని చెప్పుకొచ్చారు.

## తప్పతాగి పోలీసులకే ఫోన్

### జైలుశిక్ష విధించిన కోర్టు



లక్ష్మణ్ (ఫైల్)

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** మద్యం తాగిన వ్యక్తుల్లో కొందరు చిత్తం వచ్చినట్లు ప్రవర్తిస్తుండడం తెలిసిందే. వీరిలో ఇంకొందరు ఏకంగా ప్రభుత్వ విభాగా లకు ఫోన్‌లు చేస్తూ అధికారులను దుర్భాష లాడడడం విదితమే. ఇలాంటి పనిచేసిన ఓ తాగుబోతుకు నిర్మల్ జిల్లా కోర్టు జైలు శిక్ష విధించింది. వివరాలు ఇలావున్నా యి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రాంరెడ్డి పల్లె గ్రామానికి చెందిన శివరాత్రి లక్ష్మణ్ అనే వ్యక్తి చిత్తుగా మద్యం సేవించిన తరువాత 100కు పలుమార్లు ఫోన్ చేసి అక్కడి పోలీసులను వేధించాడు. మొదట దీని గురించి పట్టించుకోని పోలీ సులు ఆ తరువాత తాగుబోతుపై న్యూసెన్స్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని స్థానిక కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడికి రెండురోజుల జైలుశిక్షను విధించారు. మరోసారి ఇలాంటి పనులు చేయవద్దని మందలించారు. ఈ ఘటన నిర్మల్ జిల్లాలో సంచలనం రేపింది.

## జైనూరు ఘటనపై సర్కారు సీరియస్.. డిఎస్‌పిపై వేటు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో బుధవారం ఆదివాసి మహిళపై జరిగిన లైంగిక దాడి ఘటన, తదనంతరం చోటుచేసుకున్న అల్లర్ల నేపథ్యంలో పోలీసు శాఖ చర్యలకు ఉపక్రమించింది. జైనూరు ఘటన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు డిఎస్‌పి సైదయ్యపై వేటు వేశారు. ఆయన స్థానంలో కరుణాకర్‌ను కొత్తగా నియమించారు. జైనూరులో శాంతి భద్రతలను పూర్వస్థితికి తెచ్చేందుకు శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఐజి చంద్రశేఖ ర్ రెడ్డి సహా ఇతర అధికారులు రెండు రోజులుగా అక్కడే మకాం వేశారు.

ప్రస్తుతం జైనూరు లో పరిస్థితులు కుదుటపడ్డాయి. పోలీసు బలగాల పహారా కొనసాగుతోం ది. కీలక ప్రాంతాలలో సాయుధులను మోహరించారు. ఈ ఘటనలో సోషల్ మీడియాలో అడ్డదిడ్డ పోస్టింగ్ పెట్టినందుకు దిలీప్ అనే వ్యక్తిని అరెస్టు చేయడం తెలిసిం దే. ఇదే సమయంలో ఆదివాసి మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డ ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. జైనూర్ ఘటన విషయంలో ఎవరు ఇష్టాను సారం వ్యవహరించవద్దని పోలీసులు కోరారు.

## రైతు బీమాకు మొబైల్ యాప్

### సక్రమ అమలుకు వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రైతు బీమా పథకాన్ని సక్రమంగా అమలు చేసేందుకు గాను ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఈ యాప్‌తో పథకం అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను నివారించి, సజావుగా అమలు చేయవచ్చని భావిస్తోంది. రాష్ట్రంలోని 18 నుండి 60 ఏళ్ల లోపు వయసు ఉన్న రైతులు ఏ కారణం వల్ల మృతి చెందినా, సంబంధిత కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పున సాయం అందిస్తోంది. అయితే కొన్ని సాంకేతిక సమస్యతో 10 శాతం మంది రైతు కుటుంబాలకు ఈ పథకంలో సాయం అందడం లేదు. ప్రధానంగా వయో పరిమితి, ఆధార్‌లో తప్పులు, నామినీ పేర్లు సరిగా లేకపోవడం, బ్యాంక్ ఖాతల నెంబరులో పొరపాట్లు, మరణ ధృవీకరణ పత్రాల జాప్యం, నామినీ వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో రైతు కుంటుం బాలకు బీమా పరిహారం అందడం లేదు. వీటితో పాటు బీమా పరిధిలోకి కొత్త రైతుల నమోదు లోనూ సమస్యలు ఎదురవు తున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని మరింత పటిష్టంగా, సమస్యలు లేకుండా ఉండేలా యాప్‌ను అందుబాటు లోకి తీసుకురానుంది.

## అక్టోబర్ 4నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## బుక్‌లెట్ ఆవిష్కరణ



**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి తొమ్మిదిరోజులు ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగవైభవంగా జరగనున్నాయి. బ్రహ్మో త్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు రూపొందిం చారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణం రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్స వాల బుక్‌లెట్‌ను శుక్రవారం సాయంత్రం తిరుమలలో విడుదల చేశారు.

అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభ మవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. 8వతేదీ గరుడసేవ, 12న చక్రస్నానం ఉంటుంది.

# రసాస్వాదనలో ఓలలాడించిన ఘంటసాల స్వరామృతధార



గిరీశ్ దంపతులకు సత్కారం చేస్తున్న వరప్రసాద్ గురూజీ, శరత్‌చంద్ర, వంశీరామరాజు, సాయిమాధవ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి) సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఘంటసాల ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో స్వరసమ్రాట్ డా. టి.శరత్‌చంద్ర స్వరసారథ్యంలో కన్నులపండువగా అమృత గాయకుడు ఘంటసాల స్వరామృతధార సినీసంగీత కార్యక్రమం హాజరైన అశేషప్రేక్షకులు, ఘంటసాల అభిమానులను రసోస్వాదనలో ఓలలాడించి సంగీతలోకం విహరింపజేసింది. తెనాలి నుండి విచ్చేసిన రంగస్థల కళాప్రవీణుల పద్యగానం మరింత శోభను చేకూర్చింది. స్వరసమ్రాట్ డా. శరత్‌చంద్ర స్వరసారథ్యంలో వాతిపిగణపతింభజే; దేవదేవ నారాయణ; ఆలయాన వెలసిన; నన్నుదోచుకుందువటే; కనులీవేళ చిలిపిగ; మత్తువదలరా; అనగనగా ఒకరాజు; భగవద్గీత శ్లోకాలు తదితర 25 ఆణిముత్యాల్లాంటి పాటలను సుమధురంగా గానంచేసి వీనులవిందు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీసంపూర్ణ తూర్పుకాశీక్షేత్రం, ఘంటసాల స్మారకపీఠం పీఠాధిపతి వరసిద్ధి వరప్రసాద్ గురూజీ జ్యోతిప్రకాసనంచేసి ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ 2025-27వరకు నూతన అధ్యక్షుడుగా ఎంపికైన గిరీష్ ఇయ్యపు దంపతులకు ఘనంగా ఆత్మీయ అభినందన సత్కారం కావించి శుభాశీస్సులందజేశారు. సంస్థ అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు అతిథివరేణ్యులకు ఘనసత్కారం చేశారు.

సభాధ్యక్షుడు వంశీ ఇంటర్నేషనల్ సంస్థాధినేత డా. వంశీరామరాజు అమెరికాలో స్థిరపడిన తెలుగువారి సంగీత, సాహిత్య, నృత్యకార్యక్రమాల ప్రోత్సాహం గురించి సవివరపరిచారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు నటుడు సుమన్, గజల్ శ్రీనివాస్, శివారెడ్డి తదితరులను ఘనంగా సత్కరించారు. తులసీరామ్ కార్యక్రమాన్ని నిర్వహించగా శ్రీరామ్, విజయ్, నారాయణలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## గోదావరి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన రంపచోడవరం ఎమ్మెల్యే

### పోలవరం పరిహారం ఇప్పించాలని బాధితుల వినతి, అండగా ఉంటానని భరోసా



వరద బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

**చింతూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది.దాంతో విలీన మండలాలైన చింతూరు,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాక మండలాల్లో అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.పరిస్థితి తెలుసుకున్న రంపచోడవరం యంయల్ఏ శిరీషదేవి శుక్రవారం ముంపు మండలాల్లో పర్యటించి వరద భాధితులను పరమర్శించారు.భారీ వరదలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చటంతో కూనవరం-వి.ఆర్.పురం మధ్య ఉన్న గోదావరి-శబరి సంగమం వద్ద శబరినది ఎగపోటు వేసింది.శబరి నదికి ఉపనదులైన అనే వాగులు, నదుల్లోకి వరదనీరు ఎగబాకుతుంది.దాని కారణం గా ముంపు మండలాల్లోని దాదాపు 30 గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కు కున్నాయి, రహదారులు నిటమున గటంతో భాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి పోయాయి. ఆటోలు, బస్సులు, కారు,బండ్లు తిరిగే రోడ్లపై పడవలు తిరుగుతున్నాయి. కమ్ముకుంటున్న కారుమబ్బులు, పెరుగుతున్న గోదావరి వరద పరిస్థితి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తుంది.నాట్లేసిన వరి పొలాలు నీటమునిగిపోయాయి.నారు కూళ్ళి పోయే పరిస్థితి దాపురించింది.దాంతో ఏ గ్రామములో చూసిన రైతుల ముఖాల్లో విషాదఛాయలతో నిశబ్ద వాతావరణం నెలకొంది.ముంపునకు గురైన విలీన మండలాల్లోని వరరామచంద్రాపురం, కూనవరం మండలాల్లోని పలు ముంపు గ్రామాల్లో రంపచోడవరం యంయల్ఏ శిరీషదేవి వరద భాధిత కుటుంబాలను పరమర్శించటానికి కూనవరం,వి.ఆర్.పురం మండలాల్లోని వరద ముంపు గ్రామాలకు లాంచీలో చేరుకున్నారు.ముంపునకు గురైన గ్రామాల్లో ప్రజలను ఆమె ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలలను ఆమె అగిడి తెల్సుకున్నారు.ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని,ఎటువంటి పరిస్థితి ఎదురైనా ప్రజలను ఆదుకోవటానికి ప్రభుత్వం, అధికార యంత్రాంగాన్ని సిద్దంగా ఉందని ,అండగా ఉంటానని భుజం తట్టి ఆమె హామి ఇచ్చారు.యంయల్ఏ ఏ ఇంటికి వెళ్ళి పలకరించినా అమ్మ మాకు పోలవరం ప్యాకేజి ఇప్పించండి అనే మాటలే వినపడ్డాయి.తమకు ప్యాకేజి ఇప్పించి ఇక్కడ నుండి పంపించాలని,ప్రతి ఏడాది వరదలతో అవస్థలు పడుతున్నామని,పోలవరం బ్యాక్ వాటర్‌తో మొత్తం మునిగిపోయి వ్యవసాయం మొత్తం కుదేలు అయ్యిందని,జూన్ నుంచి సెప్టెంబర్ చివర వరకు బిక్కు బిక్కు మంటూ గడపాల్సి వస్తుందని,తమ దీన పరిస్దితిని గమనించి ప్రభుత్వం దృష్టికి పరిస్దితిని తీసుకోని వెళ్ళి ముంపు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇప్పించాలని ప్రజలు యంయల్ఏ శిరీషదేవిని అభ్యర్ధించారు.

# డిఎస్సీ ఫైనల్ కీ విడుదల

### స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో రెస్పాన్స్ షీట్లు

### త్వరలోనే జనరల్ ర్యాంకింగ్‌లు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్సీ-2024 పరీక్షలకి సంబంధించిన ఫైనల్ కీని విడుదల చేశారు. అభ్యర్థులకి సంబంధించిన ఫైనల్ రెస్పాన్స్‌షీట్స్‌ను పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందు పరచినట్టు పాఠశాల విద్య డైరక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్‌సీకి సంబంధించిన ఫైనల్ కీని విడుదల చేసిన నేపథ్యంలో రెండు మూడు రోజుల్లో అభ్యర్థులకి సంబంధించిన జనరల్ ర్యాంకింగ్ లిస్టును విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

డీఎస్‌సీ-2024కి సంబంధించి.. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్(ఎల్‌పీ), సెకండరీగ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పోస్టులకి సంబంధించి వేర్వేరుగా ప్రాథమిక కీని అధికారులు విడుదల చేశారు. అభ్యర్థుకి సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ని కూడా పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. డీఎస్‌సీ-2024కి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఆగస్టు 20 సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించారు. సుమారు 28వేలకి పైగా దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఫైనల్ కీని శుక్రవారం విడుదల చేశారు. ఫైనల్ కీని విడుదల చేసిన నేపథ్యంలో రెండు, మూడు రోజుల్లో జనరల్ ర్యాంకింగ్స్‌ను ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 11,062 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం డీఎస్‌సీ-2024ను జారీ చేయగా.. పరీక్షలను జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించారు. డీఎస్‌సీ-2024 పరీక్షలకి 87.61 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకి 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,45,263 మంది హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) పరీక్షలకి 1,37,872 (85.24 శాతం) మంది.. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పరీక్షలకి 81,053 (92.10 శాతం) మంది.. లాంగ్వేజ్ పండిట్స్(ఎల్‌పీ)కి 16,092 (88.36 శాతం) మంది.. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పరీక్షలకి 10,246 (85.41 శాతం) మంది హాజరయ్యారు. మొదటిసారిగా డీఎస్‌సీ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించారు.

## భోగాపురం విమానాశ్రయం 40 శాతం పనులు పూర్తి

### ప్రపంచంలోనే అత్యున్నత ఎయిర్‌పోర్టుగా తీర్చిదిద్దుతాం

**భోగాపురం (విజయనగరం), సెప్టెంబర్ 6, ప్రభాత వార్త :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు శర వేగంగా జరుగుతున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఇప్పటికే 40 శాతం పనులు పూర్తయ్యాయని, విమానాశ్రయ నిర్మాణాన్ని ఆరు నెలల ముందే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనుల స్థితిగతుల గురించి అధికారులను, జిఎంఆర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రన్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ పోర్టు ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ 2026 జూన్ నాటికి భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా యంత్రాంగం, స్థానికులు నుంచి కూడా సంపూర్ణ సహకారం అందుతోందన్నారు. గత నెలలో పరిశీలించే సమయానికి సుమారు 36% పనులు జరిగాయని, ప్రస్తుతం దాదాపు 40 శాతం వరకు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, అత్యాధునిక నమూనాతో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోందన్నారు. దేశంలో పౌర విమానయాన రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, పదేళ్ల క్రితం 74 ఎయిర్ పోర్టులు ఉండగా, ప్రస్తుతం 157కి పెరిగాయన్నారు.

## నిలకడగా సీతారాం ఏచూరి ఆరోగ్యం

### ప్రకటించిన సిపిఎం కేంద్ర కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్యం నిలకడ గానే ఉందని పార్టీ కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి పార్టీ కేంద్ర కమిటీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితిపై పార్టీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో గత నెల 19న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరి ఐసీయూలో చికిత్స పొందు తున్నట్టు పార్టీ ప్రకటనలో తెలిపింది. చికిత్సకి ఏచూరి సానుకూలంగా స్పందిస్తు న్నారని.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారికంగా సీపీఎం కేంద్ర కమిటీ ప్రకటనను విడుదల చేసింది.

## సిఎం రేవంత్‌ను కలిసిన మాదిగ గ్లోబల్ ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం సాయంత్రం మాదిగ,మాంగ్, చమర్,అనుబంధ కులాల గ్లోబల్ ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రతినిధులు కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో జాతీయ అధ్యక్షుడు,రిటైర్డ్ ఐపిఎస్ కె.బాబురావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు కె.రత్నప్రభ, డాక్టర్ విద్యాసాగర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కూడా ఉన్నారు.

**సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కేంద్ర ప్రభుత్వ మాజీ సెక్రటరీ ఖాజా**

సిఎం రేవంత్‌రెడ్డిని కేంద్ర ప్రభుత్వ మాజీ సెక్రటరీ ఆర్.హెచ్. ఖాజా మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిహెచ్‌ఈఎల్ సిఎండి కె.సదాశివమూర్తి తదితరులు కలిశారు.



ఏడుపాయల వనదుర్గ ఆలయం ముందు పరవళ్లు తొక్కుతున్న మంజీర

## జలదిగ్బంధంలో వనదుర్గమ్మ

### రాజగోపురంలో పూజలు

### పరవళ్లు తొక్కుతున్న మంజీరా

**పాపన్నపేట, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వనదుర్గా ప్రాజెక్టు పొంగిపొర్లుతోంది. మంజీర నది పాయలు పవళుల తొక్కు తున్నాయి. పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం జలదిగ్బందలో చిక్కుకుంది. సింగూరు ప్రాజెక్టు నుంచి దిగవకు వరద నీరు విడుదల చేయడంతో మంజీరాలో నీటిప్రవాహం పెరిగింది. వనదుర్గ ప్రాజెక్టు నుంచి 30వేల క్యూ సెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. ప్రాజెక్టు పై నుంచి గంగమ్మ పరవళ్లు తొక్కుతూ వనదుర్గా భవానీమాత ఆలయం ముందున్న నదీ పాయలు ఉధృతంగా ఉగ్రరూపం దాల్చినట్లుగా వరద నీరు ప్రవహిస్తోంది. నీరు అధికంగా ప్రవహిస్తుం డటంతో వనదుర్గా భవానీ మాత ప్రధాన ఆలయాన్ని మూసేసి రాజగోపురలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వరద ఉధృతి తగ్గాక అమ్మవారిని ప్రధాన ఆలయంలో దర్శించుకునేలా చర్యలు తీసు కుంటామని ఆలయ ఇఒ, ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎప్‌సెట్, నీట్, జెఇఇ క్లాసులు

### అకడమిక్ ప్లాన్‌లోనే కొనసాగించాలి

### ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకి పూర్తి ఉచిత విద్యను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం .. ఈ ఏడాది నుంచి ఎప్‌సెట్, నీట్, జేఈఈ క్లాసులను బోధించనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జారీ చేశారు. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇప్పటికే అమలు చేయనున్న అకడమిక్ యాక్షన్ ప్లాన్‌తోపాటే.. నీట్, ఎప్‌సెట్, జేఈఈ కి సంబంధించిన క్లాసులను కూడా బోధించేలా ప్లాన్ చేసుకోవాలని ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్‌ను ఆదేశిస్తూ మెమో జారీ చేశారు. గత ఏడాది వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ముగిసిన తరువాత ఎప్‌సెట్, నీట్, జేఈఈ పరీక్షలకి ప్రత్యేకంగా క్లాసులను బోధించేవారు. ఇకపై అలా కాకుండా విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులకి ఎప్‌సెట్, నీట్, జేఈఈ క్లాసులను బోధించాలని పేర్కొంటూ మెమో జారీ చేశారు. దీంతో ఇప్పటి నుంచే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకి ఎప్‌సెట్, నీట్, జేఈఈ క్లాసులను కూడా బోధించనున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని 424 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకి మేలు జరగనుంది.

**ఇంటర్మీడియట్ కమిషనరేట్‌లో అకడమిక్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్**

ఇంటర్మీడియట్ కమిషనరేట్‌లో కొత్తగా అకడమిక్ గైడెన్స్, ట్రెయినింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ (ఏజీటీపీసీ)ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేయనున్న ఏజీటీపీసీ విధులను ఉత్తర్వులో పేర్కొన్నారు. విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమికన క్యాలెండర్‌ను రూపొందించాలి. కాలేజీల వారీగా స్టాఫ్, కోర్సు, స్టూడెంట్స్ వివరాల డాటాను పర్యవేక్షించాలి. కొత్త కోర్సులను ప్రారంభించాల్సి వస్తే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించాలి. విద్యార్థులకి నీట్, జేఈఈ, ఎప్‌సెట్‌కి సంబంధించిన కోచింగ్ క్లాసుల నిర్వహణను పర్యవేక్షించాలి. అలాగే జూనియర్ లెక్చరర్లకి కెపాసిటీ బిల్డింగ్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహించాలి. విద్యార్థులకి సంబంధించిన కెరీర్ గైడెన్స్, స్టూడెంట్ ట్రయినింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్‌తోపాటు జాబ్ మేళాలను నిర్వహించాలి. అలాగే టీచర్స్ డే, స్టూడెంట్ టాపర్ అవార్డులకి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించాలి. వాటితోపాటు ఇంటర్ కమిషనరేట్‌లో సిబ్బందికి సంబంధించిన బయోమెట్రిక్స్‌ను పర్యవేక్షించడంతోపాటు కాలేజీల్లో స్టూడెంట్స్, లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్ అటెండెన్స్‌లను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ-ఆఫీస్ నిర్వహణ, సీసీ కెమెరాలు, వెబ్‌సైట్ నిర్వహణ, డాటా బేస్‌కి సంబంధించిన మొత్తం పనులను పర్యవేక్షించాల్సి ఉంటుందని ప్రభుత్వం జారీ చేసిన మెమోలో పేర్కొంది.

## అంగరంగ వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

**తిరుమల,సెప్టెంబర్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు అంగరంగవైభవంగా నిర్వహించనున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు నాలుగుమాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఉండే ప్రతి భక్తునికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కాలినడకన తిరుమలకు వచ్చే భక్తులకు అలిపిరి పాదాలమండపం వద్ద దివ్యదర్శనం టోకెన్లు జారీ చేసే కౌంటర్లు, గాలిగోపురం వద్ద స్కానింగ్ కౌంటర్లను త్వరలో పునఃప్రారం భించేందుకు చర్యలు తీసు కుంటున్నా మన్నారు. శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ముందు భక్తులనుద్దేశించి ఇఒ మాట్లాడారు. తిరుమలలో భక్తులకు ఆధార్‌ప్రామాణికంగా టిటిడి సేవలందించేందుకు,కేంద్ర ప్రభుత్వం నుండి ప్రాథమికంగా అనుమతి లభించిందని శ్యామలరావు తెలిపారు. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో రాష్ట్రప్రభుత్వం నుండి వెలువడనుందని, తద్వారా దర్శన, వసతి ఇతర సేవలను దుర్వినియోగం చేస్తున్న దళారులను అరికట్టవచ్చని చెప్పారు. భక్తులకు లడ్డూలు పారదర్శకంగా అందించేందుకు దర్శన టోకెన్ లేని భక్తులకు ఆదార్ ఆదారంగా 2లడ్డూలు, దర్శనం చేసుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూతోబాటు 50రూపాయలు ఎన్ని లడ్డూలు అవసరమైతే అన్ని నిల్వను బట్టి విక్రయిస్తామన్నారు. బయటి ప్రాంతాల్లో శాశ్వతంగా లడ్డూలు విక్రయాలు జరుగుతాయన్నారు. ప్రసాదాల నాణ్యత పాటించేందుకు ఆవునెయ్యి వినియోగిస్తున్నామని, అన్నప్రసాదాలు నాణ్యత పెంచామన్నారు. జూన్‌లో వారానికి 1.05లక్షల టైమ్‌స్లాట్ ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేయగా, ఇప్పుడు వారానికి 1.63లక్షల టోకెన్లు జారీచేస్తున్నామన్నారు.

వార్త

శారీరకంగా కానీ, మానసికంగా కానీ, నైతికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ ఏ విధంగా కూడా బలహీనత పనికిరాదు.

-సోక్రటీస్

# భారత్‌కు హెచ్చరిక!

బంగ్లాదేశ్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం అక్కడి కొన్ని ప్రధాన పార్టీలు పాకిస్థాన్, చైనాలతో సంబంధాలను బలోపేతం చేసుకునే లక్ష్యంతో ఉన్నట్లు ప్రస్తుత పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. నెలరోజుల కిందటివరకూ భారత్‌తో సన్నిహితంగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు చైనా, పాకిస్థాన్‌లతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలని కోరుకుంటున్నది. అందుకుగాను ఇటీవలి కాలంలో ఆదేశంలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాలే ఊతం ఇస్తున్నాయి. బంగ్లాదేశ్‌లోని పాకిస్థాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ ఈనెల తొలినాడే తాత్కాలికమంత్రి నహిద్ ఇస్లాంతో భేటీ అయ్యారు. ఈ భేటీ కేవలం 1971నాటి సమస్యను పరిష్కరించుకునే విషయమై నహిద్ ఇస్లాంతో సయ్యద్ అహ్మద్ చర్చలుజరిపారని కథనాలు కూడా వెలువడ్డాయి. 1971నాటి యుద్ధం కొన్నేళ్లుగా ఈరెండు దేశాలమధ్య ప్రధాన సమస్యగా ఉన్న సంగతి తెలిసిందే. అంతకు ముందే పాక్‌ప్రధాని షాబాజ్ షరీఫ్ తాత్కాలిక అధినేత మహ్మద్‌యూనస్‌తో మాట్లాడారు. బంగ్లా విముక్తిపోరాటం తర్వాతనే బంగ్లాకు స్వాతంత్ర్య లభించింది. స్వతంత్ర దేశంగా ఏర్పాటులో భారత్ ఆనాడు కీలక భూమిక పోషించింది. బంగ్లాదేశ్ ఏర్పాటును ఆనాడు తీవ్రంగా వ్యతిరేకించిన చైనా ఇప్పుడు బంగ్లాదేశ్‌వైపు అడుగులు వేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా నిషేధిత సంస్థగా ఉన్న జమాత్ ఎ ఇస్లామిపై తాత్కాలిక ప్రభుత్వం నిషేధం ఎత్తివేసింది. హసీనాకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో జరిగిన పోరాటంలో ఆనాడు ఈ సంస్థ విద్యార్థులు కీలకంగా పనిచేసారు. దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న వాదన బలంగా వచ్చింది. భారత్‌లో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జమాత్ ఎ ఇస్లామి పొరుగుదేశంలో హిందూ వ్యతిరేక అల్లర్లను రెచ్చగొట్టింది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా పనిచేసే సంస్థ అనిముద్రపడింది. దీనికితోడు బంగ్లాదేశ్‌లో సంభవించిన వరదలకు భారత్ కారణమని తమ దేశానికి ఇష్టంలేని పనులు గతంలో భారత్ చాలా చేసిందంటూ సంస్థ అధినేత షఫీక్ ఉర్ రెహమాన్ అన్నారు. బంగ్లాదేశ్ పాలకులు ఇకపై భారత్‌ను వదిలించుకుని అమెరికా, చైనా, పాకిస్తాన్‌లతో బలమైన సంబంధాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు కూడా. హసీనా ప్రభుత్వం వైదొలిగిన తర్వాత బంగ్లాదేశ్‌లో చైనా, పాక్‌లకు అనుకూల విధానాలు అమలవుతున్నాయనే వాదన బలంగా ఉంది. హసీనా హయాంలో చైనా కంటే భారత్‌తోనే సంబంధాలకు ఎక్కువప్రాధాన్యం ఇచ్చారు. గత జులైలో హసీనా తన చైనా పర్యటనను మధ్యలోనే ముగించుకుని వచ్చేసారు. తీస్తా ప్రాజెక్టుపై భారత్ చైనాలు ఆసక్తితో ఉన్నాయని, అయితే ఆప్రాజెక్టు భారత్ పూర్తిచేయాలని కోరుకుంటున్నట్లు కూడా ఆమె ప్రకటించారు. సహజంగానే చైనాకు హసీనా ప్రకటన నచ్చలేదు. వీటికితోడు చైనా రాయబారి జమాత్ నేతలతో భేటీ కూడా భారత్ వ్యతిరేక కోణంనుంచే చూడాల్సి వస్తోంది. ఆనాడు బంగ్లాదేశ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన చైనా పాకిస్థాన్‌లతోపాటు జమాత్ కూడా వ్యతిరేకించింది. జమాత్ కూడా చైనాలో జరుగుతున్న ఉయ్‌గర్ ముస్లింల ఊచకోతను పక్కనపెట్టి చైనాకు మద్దతివ్వడమే మిటని కొందరు బంగ్లా కాముకులు కొత్తవాదన తెచ్చారు. ఇప్పుడు తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వపరిస్థితి కూడా డోలాయమానంగా ఉంది. అక్కడి క్షేత్రస్థాయి పరిస్థితులు భారత్‌కు, మహిళలకు, హిందూ వాదులకు ప్రజాస్వామ్యానికి తీవ్ర వ్యతిరేకమని ప్రఖ్యాత రచయిత్రి తస్లీమా నస్రీన్ వ్యాఖ్యలు ఇప్పుడు నిజమనిపిస్తున్నాయి. నిజానికి హసీనా కాలంలో బంగ్లాదేశ్ పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు లేవు. తమ దేశ సార్వత్రిక ఎన్నికల్లో పాక్ హైకమిషన్ జోక్యం చేసుకుంటున్నదన్న ఆరోపణలు కూడా వచ్చాయి. తాత్కాలిక ప్రభుత్వం నుంచే పాక్, చైనాలవైపు అడుగులు పడితే భారత్‌కు కొంత ఇబ్బందికర సమస్యలేనని చెప్పాలి. ద్వైపాక్షిక అంశాల భేటీతోపాటు సరిహద్దుల నుంచే మళ్లీ చొర బాట్లకు ఈ రెండు దేశాలు బంగ్లాలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని తరచూ అల్లర్లను ప్రోత్సహిస్తాయన్నది నిర్వివాదాంశం. మాజీ ప్రధాని హసీనా హయాంలో హింసాత్మక మతసంస్థలపై వేటువేసారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తాత్కాలిక ప్రభుత్వ చర్యలు సవ్యదిశలో లేవు. రానురాను బంగ్లాదేశ్ మరో పాకిస్థాన్‌గా మారిపోతున్నదని రాజకీయ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు స్వేచ్ఛగా బంగ్లాలో ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయని ఊహించలేం. ఒకవేళ జరిగినా కచ్చితంగా చైనా, పాకిస్థాన్‌లో తెరవెనుక జోక్యం మరింతగా పెరిగిపోతుంది. అలాంటి సందర్భంలో భారత్‌కు పొరుగుదేశం నుంచే ముప్పు ఎదురవుతుందని సులువుగా ఊహించుకోవచ్చు. ఈ తరుణంలో ఇప్పుడు అమెరికా వంటి దిగ్గజ దేశాలు జోక్యం చేసుకుని బంగ్లా పరిస్థితిని చక్కదిద్దుతాయా లేక బంగ్లాదేశ్‌పై ఈ దేశాలు ఆంక్షలు విధిగా ప్రకటిస్తాయా అన్నది కాలమే సమాధానం చెప్పాలి. పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్‌తో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పటిష్టమైన స్నేహబంధంతో భారత్ కొనసాగుతోంది. ప్రధానులు ఎంత మంది మారినా మైత్రీబంధానికి ఢోకాలేదు. ఇదేవిధానం ఇప్పుడున్న పరిస్థితుల్లో బంగ్లాలో కొనసాగుతుందా అన్నది ప్రశ్నార్థకమే. అందువల్లనే మారుతున్న బంగ్లా పరిస్థితులను నిశితంగా పరిశీలించాల్సిన తక్షణావసరం భారత్‌కు ముంచుకొచ్చింది. చొరబాట్లను కట్టుదిట్టంగా అరికడుతున్న భారత్ ఇరుగు పొరుగుతో సత్సంబంధాలను పునః సమీక్షించుకోవాల్సిన తక్షణావసరాన్ని బంగ్లాదేశ్ పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయనడంలో సందేహంలేదు.

మన ప్రవర్తనలో ముందుగా మార్పువస్తే సహజంగానే ప్రపంచంలో మార్పు వస్తుంది.



షేక్ స్పియర్

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### విద్యారంగం ప్రక్షాళన

రాష్ట్రంలో ఎందరో పేదలు విద్యకు దూరం అవుతున్నారు. విద్య భారం అయింది. కార్పొరేట్ స్కూల్స్ వచ్చి గవర్నమెంట్ స్కూల్స్‌ను నెమ్మదిగా దెబ్బతీశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రక్షాళన చేయడానికి సిద్ధపడుతుంది. ఇది ముమ్మాటికీ గొప్ప నిర్ణయం. మన విద్యావ్యవస్థలో అనేక లోపాలున్నాయి. వాటిని నిర్మూలించాలి. కానీ ముందు పేదలకు ఉచితంగా విద్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, పదోతరగతి వరకూ సర్కారు ఇవ్వాలి. ప్రైవేట్ బడుల ఫీజులను నియంత్రించాలి. ప్రభుత్వ పాఠశాలలో తగిన సదుపాయాలు, సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### చేనేత పార్కులను ఏర్పాటు చేయాలి

చేనేత పార్కులను తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ప్రారంభించాలని ప్రధాని తలపెట్టిన ఈ పథకం విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. కాకతీయుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన వరంగల్ ధర్రీలు, పల్లవుల కాలం నాటికే ప్రసిద్ధి చెందిన కాంచిపట్టు లాంటివి చారిత్రక నేపథ్యాలుగా తోస్తుండగా భౌగోళికంగా ఉన్న కృష్ణ, కావేరి, సరయు, ఛాంబల్ నది తీరాలు పొడుగుపింజ పత్తి అంటే ఏడూ గింజల పత్తి పండించడానికి సహాయ కారిగా ఆ భూములు నిలుస్తున్నాయి. అంతమాత్రమే కాదు తెలంగాణలోని పోచంపల్లి నుండి గద్వాల్ నారాయణ పేట వరకు అది ఒక చేనేత కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి విస్తృతమైన అవకాశాలు కలిగిన గనిగా ఆ ప్రాంతం నిలుస్తుంది.

-భారత అవినాష్, జనగామ

### సమయం వృథా చేయకండి

సమయం ఎంతో అమూల్యమైనది. టైంవిలువ తెలిసిన వాళ్లు శ్రమ, పట్టుదలతో సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థానానికి చేరుకొని ఇతరులకు ఆదర్శనీయులవుతారు. అందుకే నిపుణులు కాలాన్ని వృథా చేయకండి, గడిచిన కాలం తిరిగిరాదు, ఏదో ఒకటి చేస్తూ ఉండండి అని అంటుంటారు. గతాన్ని తలుచుకోని వారుండరు. ఆ తీపిజ్ఞాపకాలతో ఆనందానికి లోనవుతుంటారు. వ్యసనాలను పాతిపెట్టాలి. కృషిని ఎక్కుపెట్టాలి.

-కె.నారాయణ, హైదరాబాద్

### నీటిలో కరిగే విగ్రహాలను పూజించాలి

నిరంకుశ, వినాయకుడి ప్రతిమను తయారు చేయడం నుంచి పూజించడం, నిమజ్జనం చేయడం దాకా అంతా ప్రకృతి కేంద్రంగా జరుగుతుంది. అంటే సంప్రదాయ పూజ పద్ధతిలో 'రీసైకిల్' అనే ఒక పర్యావరణ నియమం మనకు స్పష్టంగా కనబడుతుంది. కానీ ప్రస్తుతం సమాజంలో వినాయక చవితి పండుగ జరుపుకొనే విధానం పర్యావరణ విధ్వంసం కలిగించే విధంగా ఉంటున్నది. మట్టితో తయారు చేసిన ప్రతిమలకు బదులుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనే విష రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించడం ఆనవాయితీగా మారిపోయింది. ఈ పద్ధతిని విడనాడి మట్టిలో నీటిలో కరిగే వాటిని పూజిస్తాం.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్రప్రభుత్వం చేతులెత్తేసిందని చెప్పవచ్చును. ఎక్కడా నిబంధనలప్రకారం వీటివినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసిన చట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును. అప్పుడప్పుడు వీటిని చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కేవాస్తేగా తోపుడు బండ్లపై పూలు, పండ్లు, మిఠాయి, చిల్లర అంగళ్ల లాంటి చిన్న చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూఉన్నారు. వీటిలో కూడా అధికారుల చేతివాటంస్పష్టంగాకనిపిస్తుంది. ఉత్పత్తి చేస్తున్న కంపెనీలను వదిలేసి చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉండడం వల్ల అధికారులకు వ్యాపారులకు మధ్య వాగ్వివాదాలు జరుగుతున్నాయి. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థంకావడం లేదు.

-ఎస్.జైనుల్లా, రాయచోటి

### తల్లిదండ్రులే మానసిక నిపుణులవ్వాలి

నేటి సమాజంలో తల్లిదండ్రులు కేవలం పిల్లల సంరక్షకులుగా మాత్రమే కాకుండా, వారిమానసిక నిపుణులుగా కూడా మారవలసిన అవసరం ఉంది. పిల్లల శారీరక, మానసిక, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత. సమాజంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో పిల్లల ప్రవర్తన, భావోద్వేగాలు, ఆలోచనా విధానం సరిగ్గా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పిల్లల ప్రవర్తన, డబ్బుల వినియోగం, ఆరోగ్యం, స్నేహితులు, ఇంటర్నెట్ వాడకంవంటిఅంశాలను గమనించాలి.

-బి. సురేష్, శ్రీకాకుళం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇంకెన్నాళ్లీ చిలుక జోస్యం?

**ఎవరెన్ని చెప్పినా, ప్రజలకు, ముఖ్యంగా రైతులకు వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే విశ్వాసం పెరిగిపోతున్నది. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశీలన కేంద్రాలపై జోకులు వేసుకునే పరిస్థితులకు దిగజారిందంటే ఊహించుకోవచ్చు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా కేంద్ర పెద్దలు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను, వాతావరణ పరిస్థితులను సాధ్యమైనంతవరకు వాస్తవానికి దగ్గరగా ఉండేవిధంగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి.**

దామెర్ల సాయిబాబ

రూపం, వేషం, భావం కంటే చెప్పేమాటలు ఎంత వరకు విశ్వసనీయంగా ఉంటాయనేదాన్నిబట్టి వ్యక్తులపై కానీ, సంస్థలపై కానీ నమ్మకం ఏర్పడి అభిమానం పెరిగి అనుకరణీయం అవుతాయి. బాధ్యతలు పెరిగే కొద్దీ మాటలకు విలువల పెరుగుతుంది. సంస్థలైతే మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కోట్లాది మంది ప్రజలకు ప్రధానంగా రైతుల జీవనోపాధికి సంబంధించిన సమాచారం అందించాల్సిన వాతావరణ పరిశీలన కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశంలో కోట్లాది మంది రైతులను తప్పుతోవ పట్టించడానికి కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడం లేదు. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైన సమాచారం ఇవ్వడంతో విఫలమవుతున్న మాట వాస్తవం. ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాల పట్ల రాను రాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఎంతోమంది అనుభవజ్ఞులైన నిపుణులు, మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సమగ్రమైన, సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్నప్రశ్న. ప్రధానంగా రుతుపవనాలను, వర్షపాతాలను, వాయుగుండాలను అంచనా వేయడంలో విఫలమవుతున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఏదో కొన్ని సందర్భాల్లో తప్ప వారు చెప్పేమాటలకు, వేసే అంచనాలకు జరుగుతున్న దానికి పొంతన లేకుండాపోతున్నది. గతవారం రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో కురిసిన, కురుస్తున్న కుంభవృష్టి గురించి అంచనాలు వేయడంలో విఫలమయ్యారనేచెప్పొచ్చు. వాతావరణ శాఖేకాదు ఇంజినీరింగ్ విభాగం కూడా సమర్థవంతంగా వ్యవహరించలేకపోయిందనే విమర్శలు విన్పిస్తున్నాయి. గోదావరి, కృష్ణా నదుల ఎగువనున్న మహారాష్ట్ర, కర్ణాటక పరివాహక ప్రాంతాల్లో గత రెండునెలలుగా కురిసిన వర్షాల కారణంగా ఆ రాష్ట్రాల్లోని భారీ, మధ్యతరహా ప్రాజెక్టులే కాదు తెలుగు రాష్ట్రాల్లోని శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, తదితర ప్రాజెక్టులన్నీ ఆగస్టు చివరి వారం నాటికే నిండుకుండలా కళకళలాడుతున్నాయి. వర్షాకాలం మరో మూడు నెలలు ఉంది. అల్పపీడనాలు, వాయు గుండాలు, తుఫాన్లు ఎక్కువగా వచ్చే అవకాశాలున్నాయి. వీటి ద్వారా వచ్చే వర్షాలు, వరదల ద్వారా వచ్చే నీరు సముద్రం పాలుకావాల్సిందే. ఇప్పటికే వేలాది టిఎంసిల నీరు సముద్రునిపాలైంది. ఇలాంటి పరిస్థితుల్లో అధికార యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా ఉండాలి. ఎగువప్రాంతం నుండి ప్రాజెక్టుల్లో వచ్చే నీటి ప్రవాహాన్ని అంచనా వేసు కొంటూ నీటిని కిందికి వదులుతూ ఇరవైనాలుగు గంటలు మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. భారీ ప్రాజెక్టులే కాదు పెద్దపెద్ద చెరువులు, చివరకు చిన్ననీటి వనరల విషయంలో కూడా ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఒక్కసారిగా ఎగువ నుండి వరద ప్రవాహం పెరిగితే ప్రాజెక్టును కాపాడుకుంటూ నీటిని కిందకి వదలాలి. అలా వదిలేముందు ముంపు ప్రాం తాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ఇవన్నీ అధికారులకు తెలియని విషయాలేమి కాదు. అయినా తరుచుగా విఫలమౌతున్నారు. ఇష్టానుసారంగా నాలాలు, నదుల ఒడ్డున ఆక్రమణలు కూడా ఇందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఇప్పుడు జరిగిన వరదల బీభత్సానికి ఇలాంటి కారణాలే కన్పిస్తున్నాయి. నదుల్లోని, వాగుల్లోని ప్రవాహాన్ని అడ్డుకుంటూ అక్రమంగా ఇళ్లు, కాలనీలు నిర్మిస్తే ఆ నదులు, వాగులు ఇళ్లల్లోకి వస్తాయనే పెద్దల నాటి మాట ఇప్పుడు రుజువు అవుతున్నది. మరో ఐదారురోజులు వర్షాలు పడే అవకాశాలున్నాయి అంటూ వాతావరణ శాఖ తన సహజ ధోరణిలో ప్రకటనలిచ్చి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిపోయింది.

## ఒక్క మాట

20.5సెంటీ మీటర్లు మించి ఉంటే అత్యంత భారీ వర్ష సూచన చేసే రెడ్‌ఎలెర్ట్ హెచ్చరికలు జారీచేయాలి. 11.5 సెంటిమీటర్లు పైన ఉంటే ఆరెంజ్ ఎలెర్టు, 6.4సెంటీ మీటర్లు పైనా ఉంటే ఎల్లో ఎలెర్ట్ జారీచేయాలి. గత శనివారం రాత్రి కొన్ని ప్రాంతాల్లో రికార్డుస్థాయిలో 50 సెంటీ మీటర్లు దాటి కుంభవృష్టి, మరోపదిచోట్ల 30 సెంటీమీటర్లు దాటి వర్షంకురిసినా అంచనా వేయలేకపోయారు. ఫలితంగా ముందుగా సమాచారం రాకపోవడంతో ప్రజలనుఅప్రమత్తం చేయకపోవడం భారీనష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కోల్‌కతా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్ర నష్టాన్ని కలిగించడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన చెందింది. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, వరదలు, ఎండలు రుతుపవనాలు వర్షపాతాలు వంటి సమాచారాన్ని ముందుగా సేకరించి అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను హెచ్చరించడానికి 1875లో కోల్‌కతా కేంద్రంగా వాతావరణ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఆ తర్వాత అది అంచలంచెలుగా అభివృద్ధిచెంది దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించింది. అందుకోసం యేటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయితే ఇందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపడం లేదని కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. మనం ఉపయోగిస్తున్న రిగ్రెషన్ మోడల్ కొన్ని పరిమితుల్లో పనిచేస్తుందని వారు అంటున్నారు. దీర్ఘకాలిక అంచనాలకు కొంతమేరకు ఉపయోగపడినా స్వల్పకాలిక అంచనాలకు మాత్రం దీని ద్వారా ఏ పరిస్థితుల్లోనూ రూపొందించలేమనే వారి వాదన. అమెరికా లాంటి దేశాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొంతవరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే అంచనాలను అందిస్తున్నాయి. ఇలాంటి ఎన్నో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరిజ్ఞానంతో కాలం గడుపుతున్నారు. రుతుపవనాల గమనం వర్షపాతం విషయంలో భారత వాతావరణ విభాగం కచ్చితమైన సమాచారం ఇవ్వలేకపోతుందనే విషయం గతంలో పార్లమెంటులో కూడా బాధ్యత కలిగిన పాలకపెద్దలే అంగీకరించారు. 1988 నుండి 2012 వరకు పాతికేళ్లలో వెలువడిన దీర్ఘకాలిక రుతుపవనాల వర్షపాతం అంచనాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు పన్నెండేళ్లలో మాత్రమే కచ్చితమైన సమాధానాలు వెలువడ్డాయని స్వల్పకాలిక ప్రశ్నకు సమాధానంలో పార్లమెంటులో మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులను అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక, గణాంక విధానాల్లో అంచనాలు వేస్తున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది. కొన్నివేల వాతావరణ కేంద్రాల నుంచి విశ్లేషణలు సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతి. చాలావరకు స్వల్పకాలిక అంచనాలకే తోడ్పడుతుంది. గణితశాస్త్ర ఆధారంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనావేసేది సంఖ్యాత్మక పద్ధతి. ఈ పద్ధతిని 1940 నుంచి అనుసరిస్తున్నప్పటికీ ఆ తర్వాతకాలంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రస్తుత వాతావరణానికి సంబంధించి నిర్దిష్ట వివరాలను భారీఎత్తున సేకరించి వాతావరణాన్ని కచ్చితంగాఅంచనా వేయవలసి ఉంటుంది. ఇక గణాంక పద్ధతులను సంఖ్యాత్మక పద్ధతిలో అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయవచ్చు అంటున్నారు. అమెరికా తదితర దేశాల అనుభవాలు ఈ వాదాన్ని బలపరుస్తున్నాయి. అమెరికా జాతీయ వాతావరణ కేంద్రం చిన్నస్థాయి కంప్యూటర్లను ఉపయోగిస్తుండగా ఐరోపా కేంద్రం ఐబిఎం వ్యవస్థ ద్వారా అద్భుత ఫలితాలను సాధిస్తుంది. ఈ కాలంలోనే ఐదారు అల్పపీడనాలు, వాయుగుండాలు ఏర్పడి వాయువ్య దిశగా పయనించి వర్షాన్ని ఇస్తాయి. అందులో కొన్నితుఫాన్‌లుగా కూడా మారుతాయి. ఎవరెన్ని చెప్పినా, ప్రజలను, ముఖ్యంగా రైతులను వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపైనమ్మకాలు సన్న గిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే విశ్వాసం పెరిగిపోతున్నది. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశీలన కేంద్రాలపై జోకులువేసుకునే పరిస్థితులకు దిగజారిందంటే ఊహించుకోవచ్చు. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా కేంద్రపెద్దలు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని, వర్షపాతాలను, వాతావరణ పరిస్థితులను సాధ్యమైనంతవరకు వాస్తవానికి దగ్గరగా ఉండేవిధంగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. ●

# అసమానతలను పెంచి పోషిస్తున్న నిరక్షరాస్యత!

బి.మధుసూదన్ రెడ్డి

విద్యావంతులు నాయకత్వం వహించే సమాజం సుస్థిర సమగ్రాభివృద్ధి దిశలో పయనిస్తుంది. విద్యతోనే అన్ని సమస్యలకు సమాధానాలు దొరుకుతాయి. పేదరిక నిర్మూలనలో విద్యపాత్ర వెలకట్టలేనిది. ప్రపంచ దేశాల తొలి ప్రయత్నం అక్షరాస్యత రేటును పెంచడం అవుతుంది. అక్షరాస్యులకు ఉన్నత విద్య గొడుగును కల్పిస్తే కుటుంబాల జీవనశైలిలో సమూల మార్పులు చోటు చేసుకుంటాయి. విద్యకు తొలిమెట్టు అక్షరాస్యత మాత్రమే. నిరక్షరాస్యత సమాజం నిశిధిలో మగ్గినట్లే. అక్షరాస్యతను విస్తరిస్తే విద్యాకుసుమాల సుగంధం సమాజంలో వ్యాపిస్తుంది. దేశ సమగ్రాభివృద్ధి అక్షరాస్యత రేటుతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచ వయోజనుల అక్షరాస్యత రేటు 86 శాతం (పురుషుల్లో 90శాతం, స్త్రీల్లో 83 శాతం) ఉండగా భారతదేశ అక్షరాస్యత రేటు77.7శాతంగా (పురుషుల్లో 86 శాతం, స్త్రీల్లో 67శాతం) నమోదు అయింది. ప్రపంచదేశాల్లో 15-24 యేళ్ల యువతలో అక్షరాస్యత రేటు 92 శాతంగా ఉంది. ఉన్నత విద్యలో చేరుతున్న భారత యువతకు సంబంధించిన గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఈఆర్) 27.1 శాతంగా ఉండగా, ప్రపంచ దేశాల్లో అత్యధికంగా టెర్షరీస్థాయి విద్య ఆస్ట్రేలియాలో 67 శాతంగా నమోదు అయింది. ప్రపంచంలోని 145 పేద అల్పాదాయ, మధ్యఆదాయవర్గ దేశాల విద్యారంగాలకు అభివృద్ధి చెందిన దేశాలు చేయూతను ఇవ్వాలి. విశ్వ విద్యకు, ఆరోగ్య కల్పనకు పెద్ద పీట వేయాలి. సామాజిక ఆర్థిక ప్రగతి, పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు, అధిక జనాభా, శాంతిసామరస్యాల జీవనం లాంటివి విద్యతోనే పరిష్కరించబడతాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 జాబితాలో 4వ లక్ష్యంగా నాణ్యమైన విద్యకు పెద్ద పీట వేశారు. ఐరాస ఎజెండా 2030కి సంబంధించిన 2021 నివేదిక ప్రకారం కొవిడ్-19 కల్లోలం విద్యారంగాన్ని అత్యంత ప్రభావితం



చేసిందని తేలింది. విద్యకు విఘాతం కలిగితే అన్ని రంగాలపై దాని దుష్ప్రభావం పడుతుంది. పేదలు, అల్పఆదాయ వర్గాల పిల్లల విద్యార్జన కుంటుపడింది. ప్రపంచవ్యాప్తంగా గత పది యేళ్లలో (2010-19) సెకండరీ విద్య పూర్తి చేసిన యువత 46శాతం నుంచి 53శాతానికి పెరిగారు. 2010లో ప్రాథమిక విద్య70 శాతం ఉండగా, 2018లో 84 శాతానికి పెరిగింది. 2030నాటికి 89శాతానికి చేరవచ్చని ఐరాస అంచనా వేస్తున్నది. కరోనావిపత్తుతో 2030నాటికి 200మిలియన్ల ప్రపంచ బాలలు పాఠశాల విద్యకు కూడా దూరంగా ఉంటారని అంచనా. నేటికీ 65శాతం పాఠశాలల్లో మాత్రమే కనీస వసతులు కల్పించబడి ఉన్నాయి. నిరంతర విద్య కల్పనతోపాటు నైపుణ్య శిక్షణలను పెంపొందించే కృషి జరగాలి. విద్యారంగంలో లింగ వివక్ష మరింత దుష్ప్రభావాన్ని చూపుతున్నది. బాలికలకు విద్యను అందిస్తే అనంతర కాలంలో కుటుంబమే విద్యావంతుల కోవెల అవుతుంది. మహిళా సాధికారతకు మహిళా విద్య ప్రధాన ఆయుధం కావాలి. పాఠశాలలు లేకపోవడం, వసతుల లేమి, బాలికలకు టాయిలెట్స్ కొరత, విద్యుత్ కనెక్షన్ లేకపోవడం, ఆధునిక ఐసిటి వనరుల లేమి, నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, పేదరికం, అధిక జనాభా లాంటి ప్రతికూలతలు విద్యావ్యాప్తిని నిరోధిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధికి దోహదపడే అంశాలుగా పేదరిక నిర్మూలన, ఉచిత విద్య కల్పన, వైద్య ఆరోగ్య వసతులు, సామాజిక రక్షణ, ఉద్యోగ ఉపాధుల కల్పన, వాతావరణ ప్రతికూల మార్పులను తగ్గించడం లాంటి చర్యలు తీసుకోవడం మరువరాదు. అందరికి నిర్బంధ పాఠశాల విద్య ఉచితం చేయాలి. వృత్తి నైపుణ్యాలు అందించే విద్య ప్రణాళికలు వేసి కార్యరూపం ఇవ్వాలి. ఉన్నత విద్యలో జిఈఆర్‌ను క్రమంగా పెంచేలా చర్యలు తీసుకోవాలి. విశ్వం కుగ్రామమైన ఈ డిజిటల్ యుగంలో దేశాల మధ్య అసమానతలు ప్రపంచ మానవాళికిప్రతిబంధకాలు కానున్నాయి. విద్యతోనేవిశ్వకళ్యాణం కలుగుతుందని, మానవాళి సంక్షేమానికి విద్యఉత్తమ ఉపకరణమని తెలుసుకొని అందరుపిల్లల్ని, యువతను విద్యావంతులుగా మార్చేమహాయజ్ఞంలో అందరం భాగస్వామ్యంకావాలి. ●

# బాధితులను ఆదుకోవాల్సిన తరుణమిదే!

పుల్లూరు వేణుగోపాల్

ఏకధాటిగా కురిసిన వర్షాలు జన జీవనాన్ని అతలాకుతలం చేశాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. విలయ తాండవం చేసిన వరదలతో రోజువారి కూలీలు, చిన్నాచితక ఉద్యోగాలు, వ్యాపారాలతో బతుకుబండి నెట్టుకొచ్చే మధ్యతరగతి ప్రజలు, చిన్న సన్నకారు రైతులతోపాటు మరెందరినో వరదలు అత్యంత దారుణంగా దెబ్బతీశాయి. చెరువులకు గండ్లు పడడంతో ముంపు ప్రాంతాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. కొట్టుకుపోయిన రోడ్లు జలవిలయానికి అద్దంపడుతున్నాయి. రాకపోకలు లేక జనజీవనం స్తంభించిపోయింది. ఆహారం, తాగునీరు, నిత్యావసరాల కోసం బాధితులు అల్లాడుతున్నారు. ఎటుచూసినా కట్టుబట్టలతో మిగిలిన ప్రజలు, కూలిపోయిన ఇండ్లు, చెరువులను తలపిస్తున్న పంటపొలాలు, కూలిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన రహదారులు వరదల్లో కొట్టుకుపోయిన వాహనాలు, విపరీతమైన పశు నష్టం, బట్టలు, బియ్యం, వంటసామాగ్రి, టీవీలు, వాషింగ్ మిషన్లు, ఫ్యాన్లు ఇతర వస్తువులన్నీ వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఎటు చూసినా బురదతో నిండిన ప్రాంతాలే. రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు సృష్టించిన బీభత్సంలో దాదాపు 20మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. భారీ వరదల కారణంగా భవిష్యత్తు ఉన్న ఒక యువ సైంటిస్ట్, ఆమె తండ్రి అసువులు బాశారు. వరద బీభత్సం ప్రజల కంట కన్నీరు మిగిల్చింది. అయిన వారిని కోల్పోయిన వారు కొందరైతే కట్టుబట్టలతో మిగిలిన వారు మరికొందరు. విద్యార్థుల ఉద్యోగుల ధ్రువపత్రాలు, పట్టాలు, బ్యాంకు దస్త్రాలు, వైద్య రిపోర్టులు అన్నీ కూడా వరదలో కొట్టుకుపోయి బాధితులను కలవరపెడుతున్నాయి. ఆస్తి పత్రాలు, భూముల పట్టాదారు పాసుపుస్తకాలు, విద్యార్థుల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులు అన్ని కొత్తవి ఇచ్చేలా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలి. ఇప్పటికే ప్రజలు రకరకాల జ్వరాలతో ఆస్పత్రుల తిరుగుతున్నారు. ఈ వరద దెబ్బకు మరిన్ని అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉంది. పారిశుధ్యం పడకేయకుండా చూసుకోవాలి. వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి అంటు రోగాలు ప్రబలకుండా చూసుకోవాలి. వ్యవసాయరంగానికి భారీ నష్టం జరిగినట్లు అంచనాలున్నాయి. ప్రజల ఆస్తులతో పాటు ప్రభుత్వ ఆస్తులు ముఖ్యంగా రహదారులు, చెరువులు నీటిసరఫరా, వంతెనలు రైల్వేలు, విద్యుత్ రంగాలకు కూడా అపారమైన నష్టం జరిగింది. వరద బాధితులను



ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. ఇది మానవత్వం చూపాల్సిన సమయం. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, కార్పొరేట్‌సంస్థలు, కార్పొరేట్ హాస్పిటల్స్, స్వచ్ఛంద సంస్థలు, సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు, వ్యాపార సంస్థలు ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాల్సిన సమయమిది. ఇప్పటికే ఉద్యోగ సంఘాలు, ఇతర సంఘాల వారు పెద్దఎత్తున విరాళాలు సమర్పిస్తున్నారు. మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఎడతెరిపిగా కురుస్తున్న వర్షాలను లెక్క చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అధైర్యం వద్దు అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల మధ్యనే ఉంటూ వారికి మనోధైర్యం కల్పిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వరదబాధితులకు పునరావాసం కల్పించడమే కాకుండా వారికి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తూ సర్వశక్తులు ఒడ్డుతూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, వైద్యశిబిరాల ఏర్పాటు మొదలైనవి యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల తక్షణ అవసరాలు తీర్చేందుకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషిచేస్తున్నవి. మృతుల కుటుంబాలకు, పంట పశునష్టాలకు, బాధిత కుటుంబాలకు తక్షణ అసవరాలకు ముఖ్యమంత్రి సహాయనిధిని ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో భారీవర్షాల వలన సంభవించిన నష్టం అపారం. చెరువులు, నదులు నాళాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వలన వరద వెళ్లే మార్గం లేక ఇళ్లను ముంచేసింది. దీనికి అందరూ బాధ్యులే. రాజకీయ పార్టీలు ఒకరిని ఒకరు నిందించుకోవడం మానుకొని బాధితులను ఆదుకోవాలి. ప్రభుత్వానికి అండగా నిలవాలి. అన్ని పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి సహాయచర్యల్లో నిమగ్నం కావాలి. ఇప్పటికైనా జలప్రవాహానికి అడ్డుగా ఉన్నఅక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో అక్రమనిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుంటే ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. అన్నిచోట్ల ప్రజలు తమ జిల్లాల్లో హైడ్రాను అమలు చేయాలని కోరుతున్నారు. వరదల నివారణకు ప్రభుత్వాలు శాశ్వతచర్యలు తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం కోరినట్టు కేంద్రం వెంటనే ఈ వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగు సహాయ సహకారాలు అందించి బాధితులను ఆదుకోవాలి. నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న వరదబాధితులకు ఆపన్నహస్తం అందించడం కనీసధర్మం. ప్రతి ఒక్కరూ విధిగా ఉదారంగా వారికి సహాయపడాలి. సహాయ చర్యల్లో ప్రభుత్వానికి తమవంతు తోడ్పాటును అందించి, వీలైనంత తొందరలో ప్రజాజీవనం గాడినపడేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి. ●

# భారత్-సింగపూర్ బంధం మరింత బలోపేతం

## ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నతీకరించుకున్న భారత్



**సింగపూర్, సెప్టెంబరు 6:** భారత్-సింగపూర్ బంధం మరింత బలపడనుంది. ద్వైపాక్షిక సంబంధాలను ఇరు దేశాలు తాజాగా 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి ఉన్నతీకరించుకున్నాయి. సెమీకండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సేవల రంగాలకు సంబంధించి నాలుగు కీలక అవగాహన ఒప్పందాలను (ఎంఒయులు) కూడా కుదుర్చుకున్నాయి. సింగపూర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనవేళ గురువారం ఈ కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఆ దేశాధ్యక్షుడు ధర్మన్ షణ్ముగరత్నంలతో మోడీ విడివిడిగా భేటీ అయ్యారు. పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వారితో విస్తృతంగా చర్చలు జరిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి సింగపూర్ మద్దతు ప్రకటించింది.

**అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్ఫూర్తి:** ప్రగతి పథంలో సింగపూర్ ప్రస్థానాన్ని లారెన్స్ వాంగ్‌తో సమావేశంలో మోడీ కొనియాడారు. అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికీ సింగపూర్ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశీయంగా అనేక సొంత సింగపూర్‌లను తయారు చేసుకోవాలని భారత్ కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆ దిశగా సింగపూర్‌తో కలిసి పనిచేస్తుండటం సంతోషాన్నిస్తోందన్నారు. అనుసంధానత, డిజిటలైజేషన్, ఔషధాలు- ఆరోగ్య సేవలు, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, రక్షణ, భద్రత, విద్య, కృత్రిమ మేధ (ఎఐ), ఫిన్‌టెక్, శాస్త్ర సాంకేతికత తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార స్థాయిలను మోడీ, వాంగ్ సమీక్షించారు. సింగపూర్‌ను ఢిల్లీకి కీలక భాగస్వామిగా ప్రధాని అభివర్ణించారు. భారత్‌లో ఆ దేశ పెట్టుబడులు 16వేలకోట్ల డాలర్ల వరకు ఉన్నట్లు గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు ప్రవాహం మరింత పెరగాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

**భారత్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు:** సింగపూర్‌లోని పలు ప్రముఖ కంపెనీల సిఇఒలు, పలువురు వ్యాపారవేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశంలో మోడీ పాల్గొన్నారు. భారత్‌లో విమానయానం, ఇంధనం, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని వారితో అన్నారు. వాటిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విమానయాన రంగంలో దేశీయంగా ట్రాఫిక్ రద్దీ పెరుగుతోందని.. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు భారత్‌కు 100కుపైగా కొత్త విమానాశ్రయాలు, మరిన్ని విమానయాన సంస్థలు అవసరమని తెలిపారు. వచ్చే కొన్నేళ్లలో భారత్‌లో రూ.5లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు పెడతామని సింగపూర్ కంపెనీలు తాజాగా హామీ ఇవ్వడం విశేషం.

**తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం**

సింగపూర్‌తో సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవడం కోసం ఆ దేశంలో తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాన్ని భారత్ ఏర్పాటు చేయనున్నట్లు మోడీ ప్రకటించారు. ఈ తరహా కేంద్రం ప్రపంచంలో ఇదే మొట్టమొదటిది అవుతుందని తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు సింగపూర్‌లో 'ఇన్వెస్ట్ ఇండియా' కార్యాలయాన్ని స్థాపిస్తామని కూడా ప్రధాని చెప్పారు.



# వినేశ్‌ఫొగాట్, పునియాకు కాంగ్రెస్ తీర్థం

## ఖర్గే సమక్షంలో చేరిక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న హర్యానాలో రాజకీయ వేడి పెరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరికలు కూడా పెరిగాయి. ప్రముఖ రెజ్లర్లు వినేశ్‌ఫొగాట్, భజరంగ్‌పూనియాలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఇద్దరూ ఒలింపిక్‌క్రీడాకారులే. గత ఏడాది రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా లేవనెత్తిన నిరసనల్లో వీరు కీలకంగా వ్యవహరించారు. శుక్రవారం సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి తమ అభిమతాన్ని స్పష్టంచేసారు. 30ఏళ్ల ఈ కీలక రెజర్లరు ఫొగ్, పూనియాలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలిసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చక్‌దే ఇండియా, చక్‌దే హర్యానా మా ప్రతిభ కగలిగిన ఛాంపియన్లు వినేశ్ ఫొగాట్; భజరంగ్‌పూనియాలను కలిసాను. ప్రపంచంలోనే భారత్‌ను గర్వకారణంగా నిలిపిన వీరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం అంటూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

**రైల్వే ఉద్యోగానికి రాజీనామా:** కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కొన్ని గంటలముందే వినేష్ ఫొగట్ తన రైల్వే ఉద్యోగానికి రాజీనామాచేసారు. ఉత్తరరైల్వేలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ పోస్టుకు వ్యక్తిగత కారణాలను చూపిస్తూరాజీనామాచేసారు. తన రాజీనామా పత్రాన్ని సోషల్ మీడియాలోపోస్టుచేసారు. రైల్వేలకు సేవలందించడం తనకు జీవితంలో గుర్తుండిపోతుందని ప్రస్తుతపరిస్థితుల్లో తన జీవితాన్ని రైల్వే సేవలనుంచి వేరుచేసుకోవాలని భావిస్తూ రాజీనామా పత్రాన్ని సంబంధిత అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. 50 కిలోల విభాగంలో ఫైనల్స్‌వరకూ వెళ్లిన ఫొగట్ బరువు కారణంగా అనర్హత వేటుకు గురయిన సంగతి తెలిసిందే. తీవ్రమన స్థాపానికి గురయిన ఫొగట్ రెజ్లింగ్‌కు రిటైర్మెంట్‌కూడానరపకటించింది. గత వారంలోనే ఆమె హర్యానా పంజాబ్ శంభు సరిహద్దుల్లోకి వచ్చిన తర్వాత ఆమె రైతులకు సైతం తన మద్దతును తెలిపింది. హర్యానా బిడ్డగా తాను రైతులకు మద్దతునిస్తానని ఆమె ప్రకటించింది. రైతుల ఆందోళన 200 రోజులకు చేరిం దని, మీహక్కులు నెరవేరాలని, మీ లక్ష్యం సిద్ధించాలని తాను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. మనం కూడా భారత పౌరులమేనని మనవాణి వినిపించడం రాజకీయంకాదని, ప్రభుత్వాలు రైతుల గోస పట్టించుకోవాలని కోరారు.

**కాంగ్రెస్‌కు మంచి బూస్ట్**

అంతర్జాతీయంగా పేరుపొందిన రెజ్లర్లు భజరంగ్ పూనియా, వినేశ్ ఫొగట్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆ పార్టీకి బూస్ట్ ఇచ్చినట్లయిందని నేతలు చెపుతున్నారు. రైతుల మద్దతు కూడా పొందుతామని హర్యానా బ్లాక్‌లో కాంగ్రెస్ భావిస్తోంది. 2014నుంచి హర్యానాలో ఉన్న బిజెపిని గద్దెదించేందుకు రైతుల మద్దతు ఎంతో మేలుచేస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. అలాగే ఇండియా కూటమి మిత్ర పక్షం ఆప్‌తో కూడా చర్చలు జరిపేందుకు మరింత మార్గం ఏర్పడుతుందన్నారు. ఆప్ పది స్థానాలు కావాలని కోరుతుంటే కాంగ్రెస్ పార్టీకే వలం ఐదు సీట్లుమాత్రమే ఇస్తామని చెపుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఐదు లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న తర్వాత కాంగ్రెస్‌పార్టీకి హర్యానాలో అధికారం ఖాయం అన్న ధీమా పెరిగింది.

**పొగట్, పునియా రాజీనామాలకు రైల్వేలు బ్రేక్**

కాంగ్రెస్‌లో చేరిన ఒలింపిక్స్ రెజర్లు రాజీనామాలకు రైల్వేలు మెలికపెట్టాయి. వారి రాజీనామాలను ఇప్పటివరకూ ఆమోదించలేదని, కనీసం పరిశీలనలోకి కూడా తీసుకోలేదని చెపుతున్న రైల్వే అధికారులు వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాల రాజీనామాలు ఆమోదించేంతవరకూ వారు ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హులుకాదని చెపుతున్నారు. దీనితో రాజకీయాల్లోకి రావాలన్న పూనియా, ఫొగట్‌ల లక్ష్యానికి రైల్వేలు బ్రేకులు వేసినట్లయింది. ఇప్పటివరకూ వారి రాజీనామాలు ఆమోదించలేదని, అలాంటప్పుడు ఎన్నికల్లో పోటీ ప్రసక్తి రాదని అధికారులు స్వయంగా కొందరు వెల్లడించారు.

# కుటుంబ పెద్ద మహిళకు సాలీనా రూ.18 వేలు

### డిగ్రీ నిరుద్యోగులకు ప్రయాణభత్యంగా మూడువేలు

### యేడాదికి మహిళలకు రెండు ఉచిత సిలిండర్లు

### జమ్ముకాశ్మీర్‌లో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో



**శ్రీనగర్, సెప్టెంబరు 6:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకుగాను భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదలచేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం జమ్ములో ఈమేని ఫెస్టోను విడుదల చేసారు. అభివృద్ధి, భద్రత ఆర్థికవృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బిజెపి స్పష్టంచేసింది. జమ్ము కాశ్మీర్‌లో సుస్థిరత ప్రగతికి బిజెపి కట్టుబడి ఉంటుందని వెల్లడించింది. కుటుంబ పెద్ద అయిన మహిళలకు ఏటా 18 వేల రూపాయలు ఇచ్చేందుకు మా సమ్మాన్‌యోజన అనేపథకం తీసుకువస్తామని బిజెపి హామీ ఇచ్చింది. ఉజ్వల స్కీమ్ కింద ఏటా రెండు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ప్రగతి శిక్షా యోజన కింద కళాశాల విద్యార్థులకు ట్రావెల్ అలవన్స్‌గా ఏటా 3వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా రోజ్‌గార్ యోజన కింద జమ్ముకాశ్మీర్‌లో ఐదు లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ట్యాబ్‌లు, లాప్‌టాప్‌లు ఇస్తామని వాగ్దానంచేసింది. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ 370వ అధికరణం రద్దు చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో శాంతి, ప్రగతి సామాజిక న్యాయం సుసాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మౌనంగా నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను సమర్థించిందని విమర్శించారు. మౌనం వల్ల లాభంలేదని, నేషనల్ కాన్ఫరెన్స్ అజెండాను అంగీకరిస్తున్నారా లేదా అనేది రాహుల్‌గాంధీ దేశ ప్రజలు, జమ్ము కాశ్మీర్ ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. 370 అధికరణం అనేది గతచరిత్ర అని ఎట్టిపరిస్థితుల్లోను పునరుద్ధరణ జరగదని చెప్పారు. అధికరణం 370 కారణంగానే జమ్ముకాశ్మీర్‌యువకులు హింసవైపు మళ్లారని ఆయన గుర్తుచేసారు. బిజెపికి జమ్ముకాశ్మీర్‌తో చారిత్రక బంధం ఉందన్నారు. పండిట్‌ప్రేమ్‌నాథ్ డోగ్రా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వంటి ప్రముఖులుచేసిన కృషిని గుర్తుచేసారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటినుంచి జమ్ముకాశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది. ఈ ప్రాంతాన్ని ఇండియాతో కలిపి ఉంచేందుకు మేం నిరంతరం ప్రయత్నిస్తున్నామని కశ్మీర్ భారత అంతర్భాగమని ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే కొనసాగుతుందని, కాశ్మీర్ భారత అభివృద్ధిలో భాగంగా ఉంటుందని, అందుకు బిజెపి ధృడసంకల్పంతో ఉందన్నారు.



# 30యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడని అరెస్ట్ వారెంట్!

**పాట్నా, సెప్టెంబరు 6:** 34 యేళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడనే కేసులో ఓ కానిస్టేబుల్‌పై కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారి చేసిన అరుదైన ఘటన బీహార్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 1990లో బీహార్‌లోని సహర్సా రైల్వేస్టేషన్‌లో అప్పటి కానిస్టేబుల్ సురేశ్ ప్రసాద్ సింగ్ విధులు నిర్వర్తించేవాడు. 1990 మే 6న స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పై కూరగాయల మూటను తీసుకువెళుతున్న సీతాదేవి అనే మహిళను ఆపి, రూ.20 లంచం ఇవ్వాలని సురేశ్ ప్రసాద్ డిమాండ్ చేశాడు. ఆమె అతడికి డబ్బులు ఇస్తున్న సమయంలో అప్పటి రైల్వేస్టేషన్ ఇన్‌ఛార్జి కానిస్టేబుల్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో అతడిని అరెస్ట్ చేశారు. అయితే 1999లో ఆ కానిస్టేబుల్ బెయిల్ తీసుకుని పరారయ్యాడు. దీంతో అతడికి బెయిల్ రద్దు చేసి, అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. నిందితుడు తప్పుడు చిరునామా, వివరాలు ఇవ్వడంతో అతడి ఆచూకీ పోలీసులకు దొరకలేదు. మాజీ కానిస్టేబుల్‌ను అప్పటి నుంచి పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడంతో ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరు పరచాలని ముప్పైనాలుగు యేళ్ల తర్వాత స్పెషల్ విజిలెన్స్ జడ్జి సుదేష్ శ్రీవాస్తవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ని ఆదేశించారు. పోలీసు శాఖలో అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తున్న సమయంలో తాజాగా ఈ కేసుపై కోర్టు దృష్టి సారించినట్లుగా అధికారులు పేర్కొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా సావిత్రి జిందాల్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత సంపన్న మహిళ సావిత్రి జిందాల్ హర్యానా ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొన్నాళ్లక్రితం వరకు ఆమె బిజెపి టికెట్‌తో హిస్సార్ నుంచి బరిలోకి దిగుతారని భావించారు. కానీ ఇటీవలే కమలం పార్టీ 67 మంది అభ్యర్థులతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో హిస్సార్ నియోజకవర్గం ఉన్నా, సావిత్రికి ఆ పార్టీ టికెట్ ఇవ్వలేదు. ఆ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్‌ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కమల్‌గుప్తాకు కేటాయించింది. ఆయన గత రెండుసార్లుగా అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. బిజెపి ప్రకటన తర్వాత ఆమె జిందాల్ చౌక్‌కు చేరుకోగా భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ హిస్సార్ నా ఇల్లు. అక్కడి ప్రజల గోడును వినాల్సిన బాధ్యత నాపై ఉంది అని పేర్కొన్నారు. తాను బిజెపిలో చేరలేదని, కాంగ్రెస్‌ను వీడలేదని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. తన కుమారుడు, కురుక్షేత్ర ఎంపి నవీన్ జిందాల్ ఆధ్వర్యంలో కురుక్షేత్రలో జరుగుతున్న బిజెపి సభ్యత్వ నమోదులో తాను పాల్గొనలేదని వెల్లడించారు. తాను బిజెపి సీనియర్ నాయకత్వం తీసుకొన్న నిర్ణయంతో ఆగ్రహంగా లేనని పేర్కొన్నారు. ఇదే తన చివరి ఎన్నికలని ఆమె ప్రకటించారు. బిజెపి హయాంలో చాలా పనులు చేసినా ఇంకొన్ని మిగిలే ఉన్నాయని వెల్లడించారు. ఈసారి విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పనులు మొత్తం పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి టికెట్ ఇచ్చిన కమల్‌గుప్తాకు స్థానికంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా కార్యదర్శి తరుణ్‌జైన్ నిరసన వ్యక్తం చేశారు. తన ఇంట్లో సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేశారు. ఈసారి నియోజకవర్గ ప్రజలు ఆయన డిపాజిట్ గల్లంతు చేస్తారని పేర్కొన్నారు. ప్రముఖ పారిశ్రామిక కుటుంబానికి చెందిన సావిత్రి జిందాల్ ఆస్తిమొత్తం ఆగస్టు 21 నాటికి 39.5 బిలియన్ డాలర్లు. వీరి కుటుంబానికి పలు రంగాల్లో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఈమె కుమారుడు నవీన్ జిందాల్ ప్రస్తుతం బిజెపి ఎంపిగా ఉన్నారు.


# కర్ణాటకలో 'కొవిడ్' స్కాం కలకలం.. కీలక పత్రాలు గల్లంతు!



**బెంగళూరు, సెప్టెంబరు 6:** కర్ణాటకలో మరో కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. కొవిడ్ సమయంలో కోట్లాది రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు తాజా నివేదికలో వెల్లడైంది. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీ ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కొన్ని కీలక పత్రాలు కనిపించకుండా పోయినట్లు ఆ కమిటీ గుర్తించింది. దీనిపై కేబినెట్‌లో చర్చించిన సిద్ధరామయ్య ప్రభుత్వం బిజెపి హయాంలో చోటు చేసుకున్న ఈ అక్రమాలపై చర్యలకు సిద్ధమవుతోంది. సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ముడా స్కామ్ ఇబ్బందిపెడుతోంది. ఆయన భార్య పార్వతమ్మ పేరిట మైసూర్ ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు, విజయనగరంలో స్థలాలు కేటాయించింది. సిఎం మౌఖిక ఆదేశాలతో మైసూరు నగరాభివృద్ధి సంస్థ అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని బిజెపి ఆరోపించింది. ఈ తరుణంలో బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప హయాంలో చోటుచేసుకున్న అవకతవకలపై తాజా నివేదిక వెలువడింది. కేబినెట్ సమావేశంలో ఈ నివేదికపై చర్చించిన సిద్ధరామయ్య కొన్ని కీలక విషయాలను గుర్తించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వందల కోట్లు దుర్వినియోగం, కొన్ని కీలక పత్రాలు మిస్ అయ్యాయని కమిటీ గుర్తించిందని సిద్ధూ ఆ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. అలాగే కొవిడ్ సమయంలో రాష్ట్రం వెచ్చించిన సొమ్ము మొత్తం విలువ రూ.13 వేల కోట్లు. కానీ దానిని అధికారికంగా ఎక్కడా వెల్లడించలేదు. అందులో రూ.1,000 కోట్లు స్వాహా అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇచ్చిన ప్రాథమిక నివేదికకు రానున్న ఆరునెలల్లో తుదిరూపు ఇవ్వనున్నారు. ముడా స్కామ్ వచ్చిన తరుణంలోనే కొవిడ్ కుంభకోణం నివేదిక వచ్చిన తరువాత మీడియా అడిగిన ప్రశ్నపై న్యాయశాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ అసహనం వ్యక్తం చేశారు. ముడా వ్యవహారంపై విమర్శలు రాబట్టి రెండు నెలలు కూడా కావడం లేదు. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీని ఏడాదిక్రితం ఏర్పాటు చేశారు. అసలు రెండింటిని ఎలా పోలుస్తారు. ఇది దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు.

### కెన్యాలో భారీ అగ్నిప్రమాదం..

# స్కూల్ హాస్టల్‌లో అగ్నికీలలకు 17 మంది విద్యార్థులు సజీవదహనం



**నైరోబి, సెప్టెంబరు 6:** కెన్యాలోని నైరోబీలో నైరీ కౌంటీ పట్టణంలో ఓ పాఠశాల హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ విషాద ఘటనలో 17మంది విద్యార్థులు సజీవదహనం కాగా మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. హాస్టల్ భవనంలో ఆకస్మాత్తుగా చెలరేగిన మంటలు భవనం మొత్తాన్ని చుట్టుముట్టడంతో ఈ పెనువిషాదం చోటుచేసుకుంది. హిల్‌సైడ్ ఎండరాషా ప్రైమరీ పాఠశాల హాస్టల్ భవనంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ అగ్నిప్రమా దానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అగ్నిప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణమని ప్రాథమిక విచారణలో చెబుతున్నా, పాఠశాల యాజమాన్యం, హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీకుంటామని అన్నారు. ఈ అగ్రిప్రమాదంపై దర్యాప్తు నివేది కను కోరిన కెన్యా ప్రభుత్వం, ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించింది. మరోవైపు ఈ అగ్నిప్రమాదంలో హాస్టల్ మొత్తం బూడిద కాగా, మృతులు, క్షతగాత్రుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఈ ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**2017 నాటి ప్రమాదం:** నిజానికి కెన్యాలోని ఏదైనా బోర్డింగ్ స్కూల్‌లో ఇంత భారీ అగ్నిప్రమాదం జరగడం మాములు విషయం కాదు. విద్యార్థులు చాలా సంవత్సరాలు బోర్డింగ్ పాఠశాలల్లో ఉంటారు. ఇలాంటి సమయాల్లో ప్రమాదాలు జరగడం అంటే ఆలోచించాల్సిన విషయమని నిపుణలు అంటున్నారు. 2017లో నైరోబీలోని ఒక ఉన్నత పాఠశాలలో ఇదే విధమైన అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు 10 మంది విద్యార్థులు సజీవదహనమయ్యారు. తాజాగా జరిగిన ప్రమాదం అప్పటి ప్రమాద జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది.

# అమ్మా.. నాకు డబ్బు వద్దు: చెదిరిన కూతురి కల..

### కన్నీరు పెట్టిస్తోన్న కోలకతా డాక్టర్ తల్లి పోస్టు




**కోల్‌కతా, సెప్టెంబరు 6:** తమకు పుట్టిన ఆడపిల్లను మహాలక్ష్మీ అనుకుంది ఆ కుటుంబం అమ్మాయికి ఖర్చు ఎందుకు అనే ఆలోచన లేకుండా నచ్చిన చదువు చదివించారు. ఒకవైపు ఉన్నత విద్యనభ్యసిస్తూ మరోవైపు వైద్యసేవలు అందిస్తోన్న ఆ బిడ్డను చూసి మురిసిపోయింది ఆ తల్లి. పేదలకు సేవ చేయాలన్న తన కూతురి ఆరాటానికి ఉప్పొంగిపోయింది ఆ తల్లి. కానీ ఓ మృగాడి కామవాంఛకు ఆమె కలలన్నీ చెదిరిపోయాయి. పోలీసుల దర్యాప్తు విపక్షాల విమర్శలు దేశమంతా ఆందోళనలు వీటన్నింటి మధ్య బెంగాల్ డాక్టర్ తల్లి వేదనంతా వెళ్లగక్కింది. ఒక లేఖ రూపంలో తన కుమార్తె గురించి వెల్లడించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆ తల్లి రాసిన లేఖ ఇప్పుడు వైరల్‌గా మారింది. మమ్మల్ని ఒంటరిని చేసి, మధ్యలో వదిలేసి వెళ్లిపోయిన ఆ డాక్టర్ తల్లిని నేను. ఈ టీచర్స్ డే సందర్భంగా నా కుమార్తె తరఫున ఉపాధ్యాయులందరికీ సెల్యూట్ చేస్తున్నాను. చిన్నప్పటి నుంచి నా బిడ్డది ఒకటే కల. డాక్టర్ కావాలని ఆరాటపడేది. తనలో ఆ స్ఫూర్తిని నింపింది మీరే. మీలాంటి గొప్ప టీచర్లు తనకు తారసపడటంవల్లే తన కలను నెరవేర్చుకోగలిగింది అంటూ ఉపాధ్యాయులకు వందనాలు చెల్లించుకున్నారు ఆ తల్లి. అలాగే ఓ సందర్భంలో తన కుమార్తెతో జరిపిన సంభాషణను పంచుకున్నారు. అమ్మా నాకు డబ్బు వద్దు. నా పేరు ముందు చాలా డిగ్రీలుండాలి. సాధ్యమైనంత ఎక్కువమంది రోగులకు వైద్యం అందించాలి అంటూ నాతో చెప్పేది. ఆ ఘోరం జరిగిన రోజు కూడా ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లి ఎంతో మంది రోగులకు సహాయం చేసింది. కానీ ఆమె విధుల్లో ఉండగానే హత్య చేశారు. ఆమె కలలను గొంతునొక్కి చిదిమేశారు. నా బిడ్డకు న్యాయం కావాలి అంటూ ఆ తల్లి చేసిన అభ్యర్థనతో ప్రతి హృదయం చెమ్మగిల్లుతోంది. ఇదిలా ఉంటే వైద్యరాలిపై హత్యాచార ఘటనకు కోల్‌కతాలో జరిగిన ఆందోళనల్లో బాధితురాలి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి తండ్రి మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచీ ప్రయత్నించారు. మృతదేహాన్ని చూసేందుకు కూడా మమ్మల్ని అనుమతించలేదు. పోస్టుమార్టం పూర్తయ్యేంతవరకు పోలీస్‌స్టేషన్‌లోనే వెయిట్ చేయించారు. ఆ తర్వాత మృతదేహాన్ని మాకు అప్పగిస్తుండగా ఓ సీనియర్ పోలీస్ అధికారి మా వద్దకు వచ్చి డబ్బులు ఆఫర్ చేశారు. మేం దాన్ని తిరస్కరించాం అని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఈ లేఖవచ్చింది.



# బిజెడి ఎంపి సుజిత్‌కుమార్ రాజీనామా

### వెనువెంటనే బిజెపిలో చేరిక

**భువనేశ్వర్, సెప్టెంబరు 6:** ఒడిశాలోని బిజు జనతాదళ్ రాజ్యసభ సభ్యుడు సీనియర్ బిజెడి నాయకుడు సుజిత్‌కుమార్ తన ఎంపి సభ్యత్వానికి రాజీనామాచేసారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌కడ్ ఆయన రాజీనామాను ఆమోదించారు. రాజీనామా చేసిన తర్వాత వెంటనే సుజిత్‌కుమార్ ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బిజెపిలో చేరారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ ఇతర పార్టీ సీనియర్ల సమక్షంలో ఆయన కాషాయ తీర్థం తీసుకున్నారు. అయితే బిజెడి అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ సుజిత్ కుమార్‌ను పార్టీనుంచి బహిష్కరించారు. అంతకుముందు మమతా మొహంతా కూడా ఇదే విధంగా రాజీనా మాచేసారు. అయితే బిజెపి టికెట్‌పై ఇటీవల ముగిసిన ఉపఎన్నికల్లో మళ్లీ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఒడిశాలో రాజ్యసభ ఎంపిల రాజీనామాల్లో సుజిత్‌కుమార్ రాజీనామా రెండోదిగా చెప్పుకోవచ్చు.

# కమలాహారిస్‌కు విరాళాల వెల్లువ..

### ఆగస్టులో ట్రంప్ కంటే రెట్టింపు!



**వాషింగ్టన్, సెప్టెంబరు 6:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌కు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం. డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30 లక్షల మంది దాతల నుంచి 36.1 కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్‌ఏంజిల్స్, శాన్‌ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13 కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

# వర్షబీభత్సంతో 851 రోడ్లు, బ్రిడ్జిలు ధ్వంసం

## రోడ్ల శాశ్వత మరమ్మతుకు రూ.2,891.31 కోట్లు అవసరం

### తాత్కాలిక మరమ్మతులకు 295.55 కోట్లు

### ఆర్ అండ్ బి అధికారుల అంచనా

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు, భవనాలశాఖ ప్రధాన రహదారులు,వంతెనలు దెబ్బ తినడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ధ్వంసమైన రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలంటే రూ. 2891.31కోట్లు అవసరమవు తున్నాయని ఆర్అండ్బి అధికారులు అంచనా వేశారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.259కోట్లు అవసరం పడుతాయని మదింపుచేశారు. తెలంగాణ వ్యాప్తంగా 851 రోడ్లు బ్రిడ్జిలు ధ్వంసం కావడంతో 585చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా తాత్కాలిక మరమ్మతులతో 455 చోట్ల పునరుద్దరణ పనులు చేశారు. తెలంగాణలోని 32 జిల్లాలలో 2137.1కి.మి నిడివితో రోడ్ల దెబ్బతిన్నాయి. వంతెనలు,రోడ్లు 11805.6మీటర్ల నిడివిలోతుతో కోతలకు గురై కయ్యలు పడ్డాయి. జాతీయరహదారులు, రాష్ట్ర రహదారులు,జిల్లా,గ్రామీణ రహదారులు దెబ్బతినడంతో చాలా చోట్ల దారి మళ్ళించుకొని వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది.

ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 140 చోట్ల రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. 331కి.మి నిడివితో కూడిన రోడ్లు దెబ్బతిన్నాయి. అదే విధంగా 5336.52 మీటర్ల నిడివితో కలిగిన వంతెనలు,రోడ్లు కోతకు గురైనాయి. తాత్కాలిక మరమ్మతుకు రూ.8కోట్ల 67లక్షల రూపాయలు అవసరం అవుతాయి. శాశ్వత మరమ్మతుల కోసం రూ.653.97 కోట్లు అంచనా వేశారు. కరీంనగర్ జిల్లాలో 19 రహదారులు వరదలకు కోతపడి దెబ్బతిన్నాయి 52కోట్లు రూపాయలు శాశ్వత మరమ్మతుకు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు.

జమ్మికుంట నుంచి వచ్చునూరు వెళ్ళె రోడ్డు పలు చోట్లలో గండ్లు పడ్డాయి.నర్సింగాపూర్ వద్ద వంతెన చోట రహదారి దెబ్బతినగా అక్కడ మరమ్మతులుపూర్తి చేశారు. చిగురుమామిడి రేకొండ దారిలో గండ్లు పడ్డాయి .రాయపట్నం -కోదాడ రోడ్డు ధ్వంసం కావడంతో అధికారులు తాత్కాలిక మర్మతు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలకు ఏజన్సీలోని అనేక మండలాల రహదారులు కోతకు గురైనాయి. ఆదిలాబాద్ జిల్లాలో 22 రోడ్లు వంతెనలు కొట్టుకుపోయాయి. 116.4 కి.మి నిడవితో రోడ్లు దెబ్బతిన్నాయి. 179కోట్ల రూపాయలు శాశ్వత మరమ్మతకు అంచనావేశారు. ఉట్నూర్ మండలం శ్యాంపూర్ నుంచి లక్షట్‌పేట్‌కు వెళ్ళే రహదారి కోతకు గురవడంతో ఏడు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. ఇంద్రవెల్లికి వెళ్ళె వడ్‌గాం రోడ్ 15ఏళ్ళక్రితం వేయగా మొన్నటి వర్షంకు పూర్తిగా దెబ్బతిన్నది ద్విచక్రవాహనాలు కూడా వెళ్ళలేని విధంగా ధ్వంసమైంది.

సూర్యపేటలో 47 రోడ్లు,వంతెనలు దెబ్బతినగా శాశ్వత మరమ్మతులకు 94.65కోట్లు రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని అధికారులు అంచనవేశారు. మహబూబాబాద్ లో దెబ్బతిన్న 45రోడ్లు వంతెన మరమ్మతుకు99.67కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఆర్అండ్బి అధికారులు ప్రభుత్వంకు నివేదించారు. భద్రాద్రి కొత్తగూడెంలో 30 చోట్ల ధ్వంసం జరగగా 176కి.మి నిడివి తో కూడిన రహదారులకు మర్మమ్మతులు జరపడానికి రూ. 85.38కోట్లు అవుతాయి.

రాజన్నసిరిసిల్లలో 79.56కోట్ల రూపాయలు శాశ్వత మరమ్మతుకు నిధులు కావాలిన ప్రభుత్వంకు నివేదించారు. మంచిర్యాలలలో రూ.102.96కోట్లు, నాగం కర్నూల్‌లో 173.62కోట్లు, నారాయణపేటలో 117.17 కోట్లు కామారెడ్డిలో రూ. 118.35కోట్లు, గద్వాలలలో 146.06కోట్లు, వరంగల్ 148.52, రోడ్లశాశ్వత మరమ్మతుకు నిధులు అవసరమవుతాయి.



## విస్కీ మిక్స్‌చేసి విక్రయిస్తున్న ఐస్‌క్రీం కెఫేపై ఎక్సైజ్ పోలీసుల దాడి

### 11.5 కిలోల విస్కీ ఐస్‌క్రీం స్వాధీనం

### అదుపులోకి నిర్వాహకులు.. కెఫే సీజ్

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** భావి తరాలను గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు పట్టి పీడిసునతన్నాయి.చివరకు చిన్నారులు ఎంతో ఇష్టంగా తినే ఐస్ క్రీంలో సైతం కొంతమంది అక్రమార్కులు విస్కీ లాంటి మత్తు కలిపి విక్రయిస్తున్నారంటే వారు తమ వ్యాపార స్వలాభం కోసం ఎంతకయినా తెగిస్తారనే విషయం తేటతెల్లమయింది.వివరాల ప్రకారం జూబ్లీహిల్స్ లోని వన్ అండ్ ఫైవ్‌లో హరికే కేఫ్ ఐస్ క్రీం ప్లార్‌లో ఐస్ క్రీంలో విస్కీ కలిపి అమ్మకాలు సాగిస్తున్నరని ఎక్స‌యిజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులకు విశ్వసనీయ సమాచారం అందింది. గురువారం ఎక్సయిజ్ పోలీసు అధికారులు ఆ పార్లర్‌పై దాడులు నిర్వహించారు, దాడిలో వారికి విస్కీలో ఐస్‌క్రీం కలిపి అమ్ముతున్నారనే వచ్చిన సమాచారం పూర్తిగా నిజమని నిర్ధారణ అయింది.ఒక కేజీ ఐస్ క్రీంలో 60యంఎల్ విస్కీ కలిపి వీరుఅమ్మకాలు సాగిస్తున్నారని ఎక్సయిజ్ పోలీసులు నిర్ధారణ చేసుకున్నారు. ఐస్ క్రీం పార్లర్ యజమానులు మరో అడుగు ముందుకు వేసి ఫేస్‌బుక్‌లో ఒక యాడ్ కూడా ఇచ్చి తమ అమ్మకాల జోరుపెంచుకున్నారు. ఎక్సయిజ్ సూపరిండెంట్ ప్రదీప్‌రావు ఆధ్వర్యంలోని బృందం ఆఫ్ కేజీ విస్కీ ఐస్ క్రీంలను మొత్తం 23 పీస్‌లను స్వాధీనం చేసుకుని నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. విస్కీతో ఐస్ క్రీం తయారు చేసిన అక్కడి ఉద్యోగులు దయాకర్‌రెడ్డి, శోభన్‌లుగా ఎక్సయిజ్ పోలీసులు గుర్తించారు. శరత్ చంద్రారెడ్డి అనే వ్యక్తి యాజమాన్యంలో ఈ ఐస్‌క్రీం పార్లర్ నడుస్తోంది.



## ఎపిలో వరద బాధితులకు శ్రీచైతన్య భారీ విరాళం

### రూ. 2 కోట్లను సిఎం చంద్రబాబుకు అందజేసిన డైరెక్టర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని వరదబాధితులకి తామున్నామంటూ శ్రీచైతన్య విద్యా సంస్థలు ముందుకొచ్చి భారీ విరాళం అందించాయి. రూ. 2 కోట్లను ముఖ్యమంత్రి సహాయనిధికి అందించి తామున్నా మంటూ అభయహస్తం అందించారు. రూ. 2 కోట్ల భారీ విరాళాన్ని శ్రీచైతన్య విద్యా సంస్థల డైరక్టర్లు శ్రీధర్, నాగేంద్రలు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి అందజేశారు. ఏపీలో తుఫాన్ సృష్టించిన విలయంతో విజయవాడ అతలాకుతలం అయింది. ఎక్కడ చూసినా ఆర్తనాదాలు మిన్నంటుతున్నాయి. ఇలాంటి వితపత్కర పరిస్థితుల్లో మీకు మేము అండగా ఉన్నామంటూ శ్రీతన్య విద్యా సంస్థలు వరదబాధితులకి విరాళాలను అందించాయి. ఈ సందర్భంగా డైరక్టర్స్ శ్రీధర్, నాగేంద్ర మాట్లాడుతూ నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకి అందించడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం అందించడంలోనూ మేము సైతం అంటూ మరోసారి ముందు కొచ్చినట్టు తెలిపారు. ఇలాంటి దారుణమైన పరిస్థితుల నుంచి విజయ వాడతో పాటు వరద ముంపుకు గురైన ప్రాంతాలు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే శ్రీచైతన్య బృందం సహాయక చర్యల్లో పాల్గొంటూ వరద బాధితులకి ఆహారం పంపినీ చేస్తున్నారని తెలిపారు.

## ఆధ్యాత్మిక ప్రపంచానికి ప్రథమపూజ్యుడు గణపతి

### ప్రజలకు మంత్రి కొండా వినాయక చవితి శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** హిందూ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రపంచానికి ప్రథమ పూజ్యుడు గణపతి అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సకల శాస్త్రాలకు అధిపతిగా ఆటంకాలను తొలగించే విఘ్నేశునిగా గణపతిని పూజిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజలకు మంత్రి కొండా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వినాయకుడు ఈ లోకాన్ని రక్షించేందుకు గాను ఏకదంతుడు, లంబోదరుడు, మహోదరుడు, వక్రదంతుడు, వికటుడు, విఘ్న రాజు వంటి ఎన్నో అవతారాలు ఎత్తాడని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఏడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తున్నదని ప్రకటించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు.

## లంచం అడిగితే మాకు చెప్పండి

### దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలోని తమ పరిధిలో ఎవరైనా ఏదైనా పనికి లంచం అడిగితే తమ కార్యాలయానికి తెలిచేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ ఫరూఖీ వినియోగదారులకు సూచించారు. సంస్థ పరిధిలో అవినీతి రహిత వాతావరణం కల్పించడంతో పాటు, వినియోగదారులకు మెరుగైన, నాన్యమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఇందుకు తమ కార్యాలయంలో అవినీతి ఫిర్యాదులు స్వీకరించేందుకు, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఏదైనా పనికి తమ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది లంచం అడిగితే 040-23454884కు కాని లేదా 7680901912 నెంబరు కాల్ చేసి తెలపాలన్నారు. అంతేకాకుంగ ఈ సెల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వినియోగదారులకు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు గాను పలు అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తున్నట్లు వివరించారు. కొంత మంది అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడుతూ సంస్థకు చెడ్డ పేరు తెస్తున్నారని పేర్కొన్నారు.

ఈ నేపధ్యంలోనే వినియోగదారుల సమస్యలు, ఫిర్యాదులను నరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించి అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టేందుకు ఈ ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే నూతన సర్వీసుల మంజూరు, క్యాటగిరీ మార్పు, టైటిల్ ట్రాన్స్ఫర్, బిల్లింగ్ లోపాలు వంటి ఇతర సేవలను పొందేందుకు సంస్థ వెబ్ సైట్, మొబైల్ యాప్‌ల ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.

**గణేశ మండలాల్లో భద్రతా చర్యలు**

వినాయక చవితి మండపాలకు వినియోగించే విద్యుత్ విషయంలో భద్రతా చర్యలు తీసుకోవాలని ఫరూఖీ తెలిపారు. దీనికి సంబంధిం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండపాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మండపాలకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. సంబంధిత సెక్షన్ అధికారులు తమ పరిధిలోని మండపాలకు విద్యుత్ పరంగా ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. మండపాలకు కరెంట్ కోసం స్థంభాలు ఎక్కవద్దని, సంస్థ సిబ్బంది ద్వారా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల సంక్షేమమే తొలి ప్రాధాన్యత

### విద్యారంగంలోని పదేళ్ల సమస్యలను పరిష్కరిస్తున్నాం

### సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### గిరిజన విద్యా సంస్థల సేవలపై మంత్రి సీతక్క విడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** విద్యార్థుల సంక్షేమానికి తమ ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. విద్యారంగంలో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నో సమస్యలను తమ ప్రభు త్వం పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అస్తిత్వానికి, అభివృద్ధికి, ఆత్మ గౌరవానికి ప్రతీకలుగా సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లు నిలవాలని ఆకాంక్షించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకుల సంస్థల్లో, విద్యాబోధన, మౌలిక వసతులు, భోజన వసతి తదితర అంశాలపై గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.శరత్‌తో కలిసి మంత్రి సీతక్క సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్‌టి గురుకులాల కార్యదర్శి సీతా లక్ష్మి, గిరిజన శాఖ డిప్యూటీ డైరక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఐటిడిఏ పిఓలు డిప్యూటీ డైరక్టర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, డిడిటిఓ, ఏటిడిఓ, అన్ని రకాల గిరిజన విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌లు హాస్టల్స్ వార్డెన్లు తదితరాలు దాదాపు 850 మంది హాజరైన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పలు సూచనలు చేశారు. విద్యార్థులే తమ ప్రజా ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా అంతా కృషి చేయాలన్నారు. పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేశామన్నారు. ఇంకా బోధన, ఇతర సిబ్బంది సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంలో టీచలర్లు, వార్డెన్లు పిల్లల ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించాలని మంత్రి సీతక్క సూచించారు. విద్యార్థులు హాస్టల్ విడిచి వాగులు, వద్దకు, అటవీ ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలని చెప్పారు. విద్యార్థులు జ్వరం బారిన పడితే ఇంటికి పంపకుండా వసతి గృహాల్లోనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. హాస్టల్ విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకున్నప్పుడే, మీ పిల్లలను దేవుడు మంచిగా చూస్తాడన్నారు. నాణ్యమైన వేడి భోజ నాన్ని, వేడిచేసి చల్లార్చిన తాగునీటిని విద్యార్థులకు అందజేయాలన్నారు. ప్రభుత్వం రూపొందించిన ఆహార మెనూను వసతి గృహాల్లో తప్పకుండా అమలు పరచాలన్నారు. హాస్టల్‌కి సరుకులు సరఫరా సరిగా లేకపోతే టెండర్లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేక పరిస్థితుల్లో విద్యార్థుల భోజన అవసరాల కోసం టీచర్లు ఖర్చు చేయాల్సి వస్తే, ఆ నిధులను ఐటిడిఎల ద్వారా ప్రత్యక్షంగా చెల్లించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నచిన్న సమస్యలను బూతద్దంలోపెట్టి చూపే ప్రయత్నాలు జరుగుతు న్నాయని, ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు, ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కొందరు వ్యవహరిస్తున్నారని సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీచర్లు, వార్డెన్లు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఉన్నతాధికారులు ఎస్టీ విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శించాలని సూచిం చారు. ప్రతిరోజు డ్యూటీ టీచర్ ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీ సంక్షేమ శాఖ ముఖ్య మంత్రి వద్ద ఉందని,ఎస్టీ విద్యార్థుల సంక్షే మం పట్ల ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుం దన్నారు.

## విచారణ లేకుండా తహసీల్దార్లు, ఆర్డీఓలపై క్రిమినల్ కేసులు తగదు

### డిజిపిని కోరిన ట్రెసా ప్రతినిధులు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలు జిల్లాలలో విధి నిర్వ హణలో వున్న తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై వరుసగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం పై రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంగ రవీందర్ రెడ్డి, గౌతం త దితరులు శుక్రవారం నాడు డిజిపి జితేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎవరో వ్యక్తులు ఫిర్యాదు చేయగానే ఎలాంటి విచారణ లేకుండా మెజిస్ట్రేట్ హోదాలో వున్న తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై క్రిమినల్ కేసులు ఎలా పమోదు చేస్తారని వారు ప్రశ్నిం చారు.

వనపర్తి, నల్లగొండ, రంగారెడ్డి, మేడ్చల్, కరీంనగర్ జిల్లాలలో ఎలాంటి ము ందస్తు అనుమతి లేకుండా, కనీస విచారణ చేయకుండా తహసీల్దార్లు, ఆర్‌డిఓలపై క్రిమినల్ కేసులు నమోదు చేశారని వారు తెలిపారు. 197 సిఆర్‌పిసి. భారతీయ నా గరిక్ సురక్ష సంహిత 2023 సెక్షన్ 21 కింద ఎవరైనా మెజిస్ట్రేట్ హోదాలో వున్నవారిపై ఫిర్యాదులు అందితే వారిపై కేసు నమోదు చేయడానికి, విచారణ చేయడానికి జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకోవాల్సి వుందిరి ట్రెసా ప్రతినిధులు తెలిపారు. బాచుపల్లి తహసీల్దార్‌పైనా ఏకపక్షంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారని వారు తెలిపారు. వీటిని వెంటనే ఎత్తివేయాలని వారు కోరారు. కాగా తమ వినతికి డిజిపి సానుకూలంగా స్పందించారని ట్రెసా ప్రతినిధులు తెలిపారు.

## పంటలో 33 శాతం నష్టం జరిగితేనే పరిహారం

### మార్గదర్శకాల్లో స్పష్టం చేసిన వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని ఇప్పటికే సర్కార్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పంట నష్ట పరిహారానికి సంబంధించి తాజాగా వ్యవసాయ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. వర్షాలు, వరదల కారణంగా 33 శాతం మేర పంట నష్టం సంభవిస్తేనే పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఈ మార్గర్శకాల్లో వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేసిన అధికారులు 33 శాతం లేక అంతకన్నా ఎక్కవ నష్టం జరిగిన పంటల వివరాలతో కూడిన జాబితాను రూపొందిచాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటలకు సంభవించిన నష్టాలను కూడా వ్యవసాయ శాఖ అధికారులే అంచనా వేయాల్సి ఉంటుందన్నారు.

పంటల నష్టాన్ని మండల వ్యవసాయ అధికారి అంచనా వేస్తే, వాటిని డీఏవోలు విధిగా నిర్ధారించాలని తేల్చిచెప్పారు. ప్రతీ మండలంలోనూ క్షేత్ర స్థాయిలో 25 శాతం సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారులు వేసిన పంట నష్టం అంచాలను ధృవీకరించాలన్నారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతీ మండలంలో పంట నష్టం జరిగిన భూముల్లో 5 శాతం మేర క్షేత్ర స్థాయిలో నిర్ధారించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. మొదటి ఐదు ప్రభావిత మండలాల్లో పర్యటించి, మండలాల వారీగా నష్టం జాబితాలుసిద్ధం చేసి వ్యవసాయ అధికారులు, కలెక్టర్ల సంతకంతో రూపొందించిన జాబితాలను గ్రామ పంచాయితీల్లో అదుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఇక పంట నష్ట పరిహారానికి అర్హులైన రైతుల జాబితాలను ఈ నెల 12 వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయానికి పంపించాలని మార్గదర్శకాల్లో వెల్లడించారు.

## రుణమాఫీ కాలేదని ఆవేదనతో రైతు ఆత్మహత్య

### సూసైడ్‌నోట్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం పక్కనే ఉరివేసుకున్న సురేందర్‌రెడ్డి

### ప్రభుత్వమే ప్రాణం తీసింది

### బిఆర్ఎస్ నేతల ఆరోపణ

**మేడ్చల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రుణమాఫీ కాలేదంటూ సూసైట్ నోట్ రాసి ఓ రైతు అనుమానాస్పదంగా హత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట్ జిల్లా, దుబ్బాక మండలం, చిట్టాపూర్ గ్రామానికి చెందిన సురేందర్‌రెడ్డి (53) మేడ్చల్ పట్టణంలో 15 సంవత్సరాలుగా కుటుంబ సభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా అతను శుక్రవారం తెల్లవారు జామున మేడ్చల్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల వ్యవసాయం కార్యలయం పక్కన ఉన్న ఇనుమ మెట్లకు అతను తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నా చావుకి కారణం చిట్టాపూర్ బ్యాంకులో క్రాప్ లోన్ మాఫీ కాకపోవడమేనని రాసి ఉన్న సూసైడ్ నోట్ మృతదేహం వద్ద లభించింది. ఈ విషయం ఉదయం మేడ్చల్‌లో దహనంలా పాకింది.



నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలివెళ్లిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని, మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి తదితరులు

అనంతరం రుణమాఫీ కాకపోవడంతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడనే ఈ వార్త ప్రచార మాధ్యమాల ద్వారా రాష్ట్రం అంతటా పాకడంతో చర్చనీ యాంశంగా మారింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నగరంలోని గాంధీ ఆస్పత్రిలో గల మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం**

రుణమాఫి కాలేదని మేడ్చల్ మండల వ్యవసాయం కార్యాలయం పక్కన సూసైడ్ నోట్ రాసి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా దుమారంగా మారింది. రైతు కార్యాలయ ఆవరణలో చనిపోయిన విషయాన్ని మేడ్చల్ బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ అధిష్టానికి సమాచారం అందించారు.

దీంతో ఆ పార్టీ ముఖ్యనాయకులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణలోకి తీసుకుని ఎక్కిడికక్కడే రాష్ట్ర వ్యాప్తంగా దీనిపై స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అందులో భాగంగా బీఆర్ఎస్ హయంలో కీలక మంత్రులుగా పని చేసిన హరీశ్‌రావు, మల్లా రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సునితా లక్ష్మా రెడ్డితోపాటు పుట్ట గోపాల్, ఎర్రోళ్ల శ్రీని వాస్‌లు హుటాహుటిన గాంధీ దవాఖానాకు తలరివెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకొర రైతు రుణమాఫి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నట్టేట ముంచిందని అన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## జెయిల్ నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులకు దరఖాస్తులు

### 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

### పిడిలు, లైబ్రేరియన్లకు కూడా అవకాశం

### సర్క్యులర్ జారీ చేసిన కళాశాల విద్య కమిషనర్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్ల నుంచి డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన సర్క్యూలను కళాశాల విద్య కమిషనర్ జారీ చేశారు. ఈ నెల 30 వరకు అర్హులైన జూనియర్ లెక్చరర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందడం కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూనియర్ లెక్చరర్ల నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందడానికి వారికి సంబంధించిన సబ్జెక్టులో పీజీలో 55 శాతం మార్కులను సాధించి ఉండాలి. నెట్, స్లెట్‌లోపాటు పీహెచ్‌డీ కలిగి ఉండాలి. అన్ని అర్హతలున్న వారిలో సీనియారిటీ ఆధారంగా ఎంపిక జరుగుతుందని ఉత్తర్వులో స్పష్టం చేశారు. గతంలో జూనియర్ లెక్చరర్లు నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొంది.. తిరిగి జేఎల్స్‌గా వెళ్లిన వారు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదని ఉత్తర్వులో స్పష్టం చేశారు. అలాగే జూనియర్ కాలేజీల్లో లైబ్రేరియన్స్‌గా పనిచేస్తున్న వారు డిగ్రీ కాలేజీల్లో లైబ్రేరియన్స్‌గా.. వారితోపాటు ప్రభుత్వ జూనియర్ కాలేజీలోల ఫిజికల్ డైరక్లర్లుగా పనిచేస్తూ.. డిగ్రీ కాలేజీల్లో పీడీల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయాలి

### బిజెపి చేస్తున్న వక్రీకరణలను తిప్పికొట్టాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట పక్షోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా జయప్రదంగా నిర్వహించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెంగాణలోని పోరాట కేంద్రాలను కలుపుతూ కళాకారుల బృందం శౌర్య యాత్రను నిర్వహిస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డీజీ నర్సింహారావు, టి సాగర్, జాన్ వెస్లీ తెలిపారు. తెలంగాణ పోరాట చారిత్రక వాస్తవాలను ప్రజలముందు ఉంచడం కోసం తెలంగాణ విలీనం వాస్తవాలు-వక్రీకరణలు పేరుతో బుక్‌లెట్‌ను శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో నాయకులు విడుదల చేశారు. సెప్టెంబర్ 17 చారిత్రక విలీన దినాన్ని వివాదం చేస్తూ మతోన్మాద బీజేపీ వక్రీకరిస్తోందని మండిపడ్డారు. సాయుధ పోరాటంలో ఎటువంటి పాత్రలేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ వక్రీకరణలకి పూనుకుంటుందని విమర్శించారు. భూమి కోసం, భుక్తి కోసం .. వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం ప్రజల మధ్య మత ఘర్షణగా చిత్రీకరిస్తుందని నాయకులు బీజేపీపై మండిపడ్డారు. ముస్లింల నుంచి విమోచనంగా సాగిన పోరాటంగా బీజేపీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, ఓట్ల కోసం వక్ర భాష్యాలు చెబుతున్నారని.. అందుకే కొత్తతరానికి వాస్తవ చరిత్రను తెలియజెప్పే ఉద్దేశంతో పుస్తకం తీసుకురావడం, పక్షోత్సవం కార్యక్రమాలను సెప్టెంబర్ 17 వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 570

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 570 దరఖాస్తులు అందాయి. వీటిలో ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 268 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 77దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమైస్యలకు సంబంధించి 57దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 47 దరఖాస్తులు, విద్యుత శాఖకు సంబం ధించి 28 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 93 దరఖాస్తులు, అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపా ధ్యక్షులు డా.జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు తెలుసుకుని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

**10వ తేదీనాటి కార్యక్రమం 11న నిర్వహిస్తున్నాం**

ఈ నెల 10న జరగాల్సిన ప్రజావాణీ కార్యక్రమాన్ని 11వతేదీన నిర్వ హిస్తున్నామని ఈ మార్పును ప్రజలు గమనించాలని ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య తెలియజేసారు.తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంబంధించిన వివిధ రకాలైన సమస్యలపై ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ బేగంపేటలో రాష్ట్ర స్థాయి ప్రజావాణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.16వ కేంద్ర ఆర్థిక సంఘంతో మహాత్మాజ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించనున్న ముఖ్యమైన సమావేశాల కారణంగా ఈ నెల 10వ తేదీ మంగళవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం 11వతేదీ బుధ వారం రోజున నిర్వహించనున్నట్లు ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య తెలియ జేసారు. అర్జీదారులందరూ ఈ మార్పును గమనించి మంగళవారానికి బదులు, బుధవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని దివ్య కోరారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్

## బాధితులకు అండగా ఉంటామని హామీ
## నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పర్యటన

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంత రావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజక వర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుపోయిన యాకుబ్ సైదాబి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు



మాట్లాడుతూ అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తుంటే తాను ఎంతో చలించి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్యపడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు.

డిప్యూటీ సీఎం, ముఖ్యమంత్రి వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన ఖమ్మంకు బయలుదేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా ప్రజలను కాపాడగలిగారని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు తెలియజేసిన మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మాత్రం పదవి చేపట్టిన అనతికాలంలోనే రెండు మూడు సార్లు ఖమ్మం పర్యటించి సమీక్షలు నిర్వహించారని తెలియజేశారు. స్వతహాగా ముఖ్యమంత్రే ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితుల కష్టాలను చూశారని వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ అధైర్యపడకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ మానవతా దృక్పదంతో ప్రతి ఒక్కరూ ముంపు బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రకృతి ప్రకోపం మూలన పాలేరు, ఖమ్మం, మధిర, మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశ్రయులయ్యారని కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విదాల అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఎప్పటికప్పుడు ఖమ్మం పరిసరాలను తెలుసుకుంటున్నారన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలుపెరగక శ్రమిస్తున్నారని రూ.600కోట్ల రూపాయలతో మున్నేరుకు కరకట్ట కట్టడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలో పెద్దతండ, నాయుడుపేట, సారధినగర్, బొక్కలగడ్డ, మోతెనగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముంపు బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# నవరాత్రులకు ఖైరతాబాద్ గణేశుడు సిద్ధం

## 70 అడుగుల ఎత్తులో 'శ్రీసప్తముఖ మహాశక్తి గణపతి'గా దర్శనం
## నేడు తొలిపూజ చేయనున్న గవర్నర్, సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 6,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోనే ప్రఖ్యాతి గాంచిన ఖైరతాబాద్ మహా గణేశుడు నవ రాత్రులకు సిద్ధ మయ్యాడు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసారి 70 అడుగుల ఎత్తుతో వినాయకుడిని పూర్తిగా పర్యావరణ హితంగా తయారు చేశారు. ఈ నేపథ్యంలో నేటినుంచి భక్తులకు సప్త ముఖ శక్తి వినాయకుడిగా దర్శనమివ్వనున్నాడు. ఈ నేపథ్యంలో తొలి రోజు శనివారం జరిగే పూజల్లో గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి పాల్గొని పూజలు చేయనున్నారు.



# ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్ పోటీని వీక్షించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్‌లో జరుగుతున్న ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్-2024లో భాగంగా శుక్రవారం జరిగిన సిరియా-మారిషస్ మధ్య జరిగిన మ్యాచ్‌ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వీక్షించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఎ.జితేందర్‌రెడ్డి, అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి తదితరులు కూడా పాల్గొన్నారు.

# సినీహీరో రాజ్‌తరుణ్‌పై చార్జ్‌షీట్

## ధర్మం గెలిచిందన్న లావణ్య
## ఇదివరకే ముందస్తు బెయిల్ పొందాడు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** తెలుగు సినిమా హీరో రాజ్ తరుణ్‌పై నార్సింగి పోలీసులు ఉప్పరిపల్లి కోర్టులో చార్జ్‌షీట్ వేశారు. అందులో లావణ్య-రాజ్ తరుణ్‌లు కలిసి ఒకే ఇంట్లో ఉంటూ పదేళ్ల సహజీవనం చేసినట్లు ఆధారాలున్నాయని పోలీసులు పేర్కొన్నారు. వీరిద్దరు ఉంటున్న ఇంట్లో అందుకు సంబంధించిన సాక్ష్యాలను కూడా సేకరించామని చార్జిషీట్‌లో తెలిపారు. లావణ్య అందించిన ఫొటోలు, వీడియోలు, చాటింగ్, కాల్ రికార్డింగ్, ఆడియోలన్నీ వీరిద్దరి బంధాన్ని రుఢీ చేస్తుందని వివరించారు. ఈ కేసులో రాజ్ తరుణ్‌ను నిందితుడిగా చేర్చినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలే రాజ్ తరుణ్ ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. పోలీసులు సిసి టీవీ పుటేజీలు, వీరిద్దరు ఉంటున్న ఇంటి పక్కల వారిని కూడా విచారించి అన్ని సాక్షాలను సేకరించారు. లావణ్య తమ పెళ్లికి సంబంధించిన ఫోటోలు, తనకు వచ్చిన కడుపును తొలగించిన ఆధారాలను పోలీసులకు అందజేశారు. లావణ్య కేసు పెట్టినప్పటి నుంచి రాజ్ తరుణ్ కనిపించకుండా పోయాడు.

**న్యాయం, ధర్మం గెలిచింది : లావణ్య**

శుక్రవారం నార్సింగి పోలీసులు వేసిన చార్జిషీట్ విషయం తెలుసుకున్న లావణ్య పలు మీడియా సంస్థలతో మాట్లాడుతూ న్యాయం, ధర్మం గెలిచిందని పేర్కొన్నారు. నార్సింగి పోలీసులు అడిగిన ప్రతీ ఆధారంను ఇచ్చానని, వారు కూడా అన్ని రకాల విచారణలు చేపట్టిన అనంతరం చార్జిషీట్ వేశారని వివరించారు. పదేళ్ల నుంచి మేమిద్దరం కలిసి ఒకే ఇంట్లో ఉంటూ, సహజీవనం చేస్తున్నామని, ఈ విషయం మా ఇరు కుటుంబసభ్యులకు తెలుసని పేర్కొంది. ఇప్పటికీ రాజ్ తరుణ్ అంటే నాకు ఇష్టమని, నా భర్త అతడేనని, జీవితాంతం అతడితోనే కలిసి జీవిస్తానని లావణ్య స్పష్టం చేసింది.

# బాధితురాలిని పరామర్శించే తీరిక సిఎంకు లేదా? మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఘటన భాధితురాలని మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి శుక్రవారం వెళ్లి పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. బాధితురాలిని పరామర్శించే తీరిక సీఎంకు లేదా అని ప్రశ్నించారు. ఇది అత్యం పాశవిక ఘటన అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు నిత్యాకృత్యమయ్యాయని ఆరోపించారు. ఆమెకు రూ. 10లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో మహిళలపై చాలా అత్యాచారాలు జరిగాయని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు పట్టిష్టంగా అమలు చేశారని ఇప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.

## అస్తమించిన మరో ఉద్యమ నేత
# జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూత

## భువనగిరిలో జరిగిన అంత్యక్రియలు

**భువనగిరి ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కెరటం, భువనగిరి ప్రాంతంలో ఉద్యమాన్ని ఉగ్రూత లూగించి, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు అన్నివర్గాల ప్రజలను కలుపుకుని స్వరాష్ట్ర సాధన కోసం తనదైనశైలిలో పోరాటం సాగించిన జిట్టా బాల కృష్ణారెడ్డి నింగికెగిశారు. కొన్ని రోజులుగా ఆయన బ్రెయిన్ ఇన్స్‌పెక్షన్‌తో సికిందరాబాద్‌లోని



శుక్రవారం భువనగిరిలో ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి భౌతికకాయవద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. నెలరోజులుగా మృత్యువుతో పోరాడి ఓడిన జిట్టా బాలకృష్ణారెడ్డి, శుక్రవారం చనిపోవడంతో తెలంగాణ ఉద్యమకారులు శోకసముద్రంలో మునిగి పోయారు. భువనగిరి శివారులోని తన ఫామ్ హౌస్ వద్ద అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. జిట్టా మరణవార్త అనుచరులు, అభిమానులు శోక సంద్రంలో కన్నీరు మున్నీరుగా విలపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌తో కలిసి ఉద్యమంలో పాల్గొన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి... ఉద్యమంలో మంచి పేరు తెచ్చుకున్నారు. నాలుగైదుసార్లు భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో జిట్టా బాల కృష్ణారెడ్డి పని చేశారు.

ఇదిలా ఉండగా.. జిట్టా బాలకృష్ణారెడ్డి వార్త తెలుసుకుని భువనగిరి, ఆలేరు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు ఆవేదనకు లోనయ్యారు. తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుంచి భువనగిరి కోటకు లైట్లు వేయడం, భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం, అన్ని గ్రామాల్లో యువతను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం పోరాటంలో ఉత్సాహపరచడం, గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం, సాగు, తాగునీటి కాలువల కోసం అనేక ఉద్యమ పోరాటాలు చేశారు. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉండి ఉద్యమంలో కీలకంగా పని చేశారు. అయితే 2009లో పొత్తులో భాగంగా భువనగిరి టికెట్‌ను టీడీపీకీ కేటాయించారు. దీంతో ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన జిట్టా రెండో స్థానంలో నిలిచారు. 2022లో బీజేపీలో చేరి పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెల్‌లో చేరారు. అక్కడి నుంచి జిట్టా బాలకృష్ణారెడ్డి మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో 2023 అక్టోబర్ 20న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో సైతం ఆయన భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అంత్య క్రియలల్లో జిట్టా బాలకృష్ణ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని పాడే మోసారు.

**మృతుని కుటుంబానికి హరీశ్‌రావు పరామర్శ**

తెలంగాణ ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి బాధాకరమని సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం బాల కృష్ణారెడ్డి భౌతికాయాన్ని సందర్శించి నివాళ్ళులర్పించారు. అనంతరం బాలకృష్ణారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రైతులకు అండగా ఉంటాం

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఆ కష్టాల్లో ఉన్న రైతులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగాను అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల్లో వివిధ ప్రాంతాల్లో నష్టపోయిన పంటలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వర్షాలు, వరద ముంపునకు గురై దెబ్బతిన్న వరి, పత్తి, పామాయిల్, మొక్కజొన్న తదితర పంటలకు జరిన నష్టాలను ప్రత్యక్షంగా వీక్షించారు.

రైతులతో మాట్లాడి వారి బాధలు, నష్టాలను అడిగి తెలుసుకున్నారు. కష్టాల్లో ఉన్న మీకు మేము ఉన్నామంటూ భరోసా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం వాటి వివరాలను వెల్లడిస్తూ రాష్ట్రంలో ప్రస్తుతం పంట నష్టాలపై చేస్తున్న సర్వేను త్వరిత గతిన పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

వర్షాభావంతో నీట మునిగిన పంటల వివరాలను రైతులు సంబంధిత క్లస్టర్‌లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి, నష్ట పోయిన పంటల వివరాలను అందివ్వాలని సూచించారు. పంట నష్టాలతో పాటు, వ్యవసాయ రుణాలు మాఫీ కాని అర్హులైన రైతులు సైతం తమ పంటు, బ్యాంకు ఖాతాలు తదితర వివరాలను అందించాలని చెప్పారు.



సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భటివిక్రమార్కకు చెకు 2ను అందజేస్తున్న దృశ్యం

# వరద బాధితుల సాయం కోసం రెండున్నర కోట్ల విరాళం ప్రకటించిన జిఎంఆర్

**శంషాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవడానికి తమ వంతు సహాయంగా జిఎంఆర్ సంస్థ రెండు కోట్ల 50 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సంభవించిన వరదలకు తీవ్రంగా నష్టపోయిన వారికి సహకరించడం కోసం తమ వంతు సహాయంగా రెండు కోట్ల 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలను కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయ చర్యలలో తమ వంతు సహకారాన్ని అందించడం కోసం ఈ మొత్తాన్ని అందజేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## రాజకీయాలు పక్కన పెట్టి సచివాలయానికి వెళ్లా బండి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** తెలంగాణలో వరద, వర్ష ప్రభావంతో తీవ్ర నష్టం జరిగిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. ఖమ్మంలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్, రాష్ట్ర మంత్రులతో కలిసి పర్యటన చేశామన్నారు. సెక్రటేరియట్‌లో సమీక్ష చేపట్టామని ఆయన తెలిపారు. శుక్రవారం సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి వద్ద జరిగిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్‌తో కలిసి సమీక్షలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వర్షాలు, వరదల కారణంగా తెలుగు రాష్ట్రాల్లో భారీ నష్టం సంభవించిందని, కేంద్ర ప్రతి విషయాన్ని పరిశీలిస్తుందన్నారు. వరద నష్టంపై తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక అందిందన్నారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ఇచ్చిన నివేదికలను పరిశీలించిన అనంతరం రెండు రాష్ట్రాలకు కేంద్రం సాయం అందిస్తుందన్నారు. తెలంగానను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రయత్నిస్తామని ఆయన పేర్కొన్నారు. నిబంధనల మేరకు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం సహాయం చేస్తుందన్నారు. వరదల కారణంగా ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రం ఉన్నందున రాజకీయం చేయడం తగదని, ఇది రాజకీయాలతో కూడిన సమస్య కాదని వ్యాఖ్యానించారు.

# ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.2 కోట్ల విరాళం

## సిఎం సహాయనిధికి విరాళాల వెల్లువ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 6:** వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ఇతర రంగాల్లోని ప్రముఖులు స్పందించాలని కోరారు. వరద బాధితులను ఆదుకోవడానికి చేతనైనంత సహాయాన్ని అందించండీ, మానవత్వం ప్రదర్శించాల్సిన సమయం ఇది' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం సిఎం సహాయనిధికి తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ. 2కోట్లు విరాళంగా ప్రకటించారు. కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య...సిఎం రేవంత్‌రెడ్డికి చెక్‌ను అందజేశారు. కెమిలాయిడ్స్ కంపెనీ చైర్మన్ రంగరాజు రూ.కోటీ, శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు రూ.కోటీ, విర్కో ఫార్మా రూ.కోటీ విరాళంగా అందించారు.

# బొలేరో.. ఏసి బస్సు ఢీ

## 12 మంది మృతి
## 16 మందికి తీవ్రగాయాలు

**ఆగ్రా, సెప్టెంబరు 6:** రాష్ట్ర హైవేపై ఘోరప్రమాదం జరిగింది బొలేరో ఏసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో 12 మంది మృతిచెందారు. మరో 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆగ్రా ఆలీగఢ్ బైపాస్‌రోడ్డులోని మాటై గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం ప్రమాదంజరిగింది. బస్సు ఆగ్రానుంచి డెహ్రాడూన్ వెళుతున్నట్లు సమాచారం. ముందు వెళుతున్న బొలేరోను బస్సు వెనకనుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంపై సీఎం యోగి దృష్టిసారించారు. సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఉన్నతాధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. చాలా అంబులెన్స్‌లు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నాయి. కాగా మరణించిన అందరూ ఆగ్రాలోని ఖండౌలీ ప్రాంతానికి చెందినవారుగా గుర్తించారు. బొలేరో వాహనంలో ఇరవైమందికి పైగా ప్రయాణీకులతో ఆగ్రానుంచి ఆలిఘర్‌కువెళుతున్నట్లుతేలింది. ఆగ్రా ఆలిగఢ్ బైపాస్ రోడ్డులోని మాటై గ్రామ సమీపంలో వెనకనుంచి వస్తున్న ఎసీ బస్సు గట్టిగా ఢీకొట్టగా ప్రయాణీకులు నుజ్జునుజ్జు అయ్యారు. ఈ ప్రమాదం చూసి అటుగా వెళుతున్న వాహనాలు పాదచారులు వెంటనే సహాయక చర్యలుచేపట్టారు. బొలేరోలో చిక్కుకున్న వారిని బయటకు తీసారు. అప్పటికి కొంతమందికి గాయాలు కాగా మరికొందరు చనిపోయారు. ఈఘోరప్రమాదంగురించి అధికారులకు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి దికారులు చేరుకునే సమయానికే పదిమంది చనిపోయారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఇద్దరు మరణించారు.

# పాముతో చెలగాటం.. యువకుడు మృతి

**నిజామాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవవార్త :** సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడం ద్వారా ప్రాచుర్యం పొందాలని కొందరు చేస్తున్న విన్యాసాలు చివరికి ప్రాణాలే హరి స్తున్నాయి. నిజామాబాద్ జిల్లా బాన్సువాడ మండలం దేశాయిపేటలో పోచారం కాలనీకి చెందిన ఓ యువకుడు పామును పట్టుకుని విన్యాసాలు చేయబోయి ప్రాణాలు కోల్పోయాడు. మోచి శివరాజు(18) తండ్రి గంగారం పాములను పట్టేవాడు. తండ్రితో కలసి శివరాజు కూడా పాములు పట్టడం నేర్చుకున్నాడు. ఈ క్రమంలో పామును పట్టుకున్న గంగారం దానిని కుమారుడికి ఇచ్చాడు. ఊరిబయటకు వెళ్లి వదిలివస్తానని శివరాజు పాముతో చెలగాటమాడుతూ కొంతసేపు గడిపాడు. ఆ తరువాత పామును ఒకచేత్తో పట్టుకుని దాని తలను నోట్లో పెట్టుకున్నాడు. పళ్లతో పామును కరిచిపెట్టుకుని తల దువ్వుకోవడం వంటి పనులు చేశాడు. ఈ యువకుడు చేస్తున్న సాహసాన్ని చూసి ఆ దారిన వెళుతున్న కొందరు సెల్‌ఫోన్‌లలో రికార్డు చేశారు. అయితే అతని ప్రయత్నం బెడిసికొట్టి కొంతసేపటి తరువాత పాము ఒక్క సారిగా నోట్లో కాటువేసింది. దాంతో నేరుగా విషం నోట్లోకి వెళ్లిపోవడంతో శివ రాజు కిందపడి నురుగలు కక్కుతూ మృతి చెందాడు. పోలీసులు కేసునమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

# మండపాలకు తరలుతున్న గణనాథులు.. జంటనగరాల్లో ట్రాఫిక్‌జామ్‌లు

## మండపాల వద్ద భద్రతను పర్యవేక్షిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** ఈ యేడాది గణేశ ఉత్సవాలు శనివారం నుంచి మొదలు కానుండడంతో శుక్రవారం జంటనగరాలు, శివార్లలో వేల సంఖ్యలో గణనాథులు మండపాలకు తరలివెళుతున్నవేళ అనేకచోట్ల ట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడ్డాయి. శుక్రవారం కొన్నిచోట్ల కాస్త ఎక్కువగా కనిపించింది. గణేశ ఉత్సవాల ప్రారంభం కోసం గ్రేటర్ పరిధిలో అన్ని మండపాల వద్ద పోలీసులు భద్రతను స్వయంగా పర్యవేక్షించసాగారు. ఈ ఉత్సవాలకు హైదరాబాద్ మహానగరం సిద్ధమయింది. విగ్రహాల తయారీ మొదలుకుని, వాటిని ప్రతిష్ఠించి, పూజాదికాల నిర్వహణ, నిమజ్జనం వరకు సాగే కార్యక్రమాలు క్రమపద్ధతిలో సాగడం విదితమే. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గణేశ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగనుండగా అన్నిచోట్ల వేద పండితులతోపాటు ప్రముఖులు పాల్గొననుండడంతో పోలీసులు భద్రతను భారీగా చేబట్టారు. అన్నిరకాల విగ్రహాలు లక్షకుపైగా ఉండే వీలుందని పోలీసులు చెబుతున్నారు. మండపాలలో ప్రతిష్ఠించే విగ్రహాలు 25 వేల నుంచి 35 వేల వరకు వుండే అవకాశాలున్నాయి. కాగా వినాయక విగ్రహాల విక్రయాలు వారం పదిరోజుల నుంచి జోరందుకున్నాయి. హైదరాబాద్ వరకు వస్తే ధూల్‌పేట్ వినాయక విగ్రహాల తయారీకి ప్రసిద్ధి చెందిన విషయం తెలిసిందే. ఇక్కడి నుంచి 30వేలకుపైగా విగ్రహాలు ఇతర ప్రాంతాలకు తరలినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇందులో 15 వేల వరకు పెద్ద విగ్రహాలు వున్నాయి. ఈ విగ్రహాలు తరలివెళుతున్న క్రమంలోనే జంట నగరాలు, శివారు ప్రాంతాలలో రహదారులపై అనేకచోట్ల ట్రాఫిక్ జాంలు తలెత్తాయి. విగ్రహాలు రోడ్లపై ఉండే కరెంటు తీగలు, కేబుల్ వైర్లకు తాకకుండా జాగ్రత్త వహించాల్సి ఉండడంతో చాలాచోట్ల విగ్రహాలు పావు గంట నుంచి అరగంట వరకు రహదారులపై ఆగిపోతున్నాయి. దీనివల్ల ట్రాఫిక్‌జామ్‌లు తలెత్తాయి. శివార్లలోనూ ఇదే పరిస్థితి వుంది. భారీ విగ్రహాల తరలింపు కష్టంతో కూడుకున్నదవడంతో ఎక్కడా ఎలాంటి అపశృతులు దొర్లకుండా ఆయా ప్రాంతాల పోలీసులు బందోబస్తు చేబట్టారు. విగ్రహాలు సాఫీగా తరలివెళ్లేందుకు వీలుగా బల్దియా అధికారులు రహదారుల వెంట ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను నరికివేసి, ఇబ్బందులు లేకుండా చూశారు. ఇదే సమయంలో విగ్రహాల తరలింపు సమయంలో మరోవర్గం వారు ఉండేచోట ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు జాగ్రత్తలు చేబట్టారు. కాగా విగ్రహాల తరలింపు శుక్రవారంరాత్రి బాగా పొద్దుపోయే వరకు కొనసాగింది. ఈ కారణంగా పలుచోట్ల రహదారులపై వాహనాలు ఆగిపోయాయి. రహదారులపై గణేశ విగ్రహాల కొనుగోలు కోసం చాలా మంది రోడ్లపై కనిపించడం గమనార్హం. ఇక గణేశ ఉత్సవాలు మొదలుకానున్నవేళ పెద్ద విగ్రహాలు ఏర్పాటైనచోట పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఖైరతాబాద్ విగ్రహంతోపాటు ఇంకొన్నిచోట్ల ఈ ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు నిమజ్జనం జరిగే వరకు అమల్లో వుంటాయి. మండపాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా వుండేలా ఏర్పాట్లు చేయగా అన్ని మండపాల వద్ద ఆయా ప్రాంతాల పోలీసులు సెక్టార్ల వాకీగా భద్రతను పర్యవేక్షించసాగారు. గణేశ ఉత్సవాలకు భద్రతా ఏర్పాట్ల గురించి కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తన బృందంతో ఇప్పటికే పలుమార్లు క్షేత్రస్థాయి అధికారులతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు.

**ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనంపై వీడని సందిగ్ధత**

ఇదిలా ఉండగా గణేశ ఉత్సవాలు శనివారం మొదలు కానుంచడగా సోమవారం నుంచి నిమజ్జనం ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు ట్యాంక్‌బండ్ పై భాగంలో నిమజ్జనం కోసం సర్కారు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. కేవలం నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్‌మార్గ్ ప్రాంతాలలోనే నిమజ్జనం కోసం ఏర్పాట్లు సాగుతున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేసేందుకు హైకోర్టు నుంచి అనుమతులు లేక పోవడంతో పోలీసులు, పౌర విభాగాల అధికారులు ఏం చేస్తారనేది చూడాల్సి ఉంది.

# సినీమహిళల భద్రత కోసంన కమిషన్ ఏర్పాటు చేయాలి

## సర్కార్‌కు మూవీ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** చలన చిత్ర పరిశ్రమలో పనిచేస్తున్న మహిళల భద్రత, రక్షణను మరింత మెరుగు పరచడం కోసం వారి తరపున ప్రాతినిధ్యం వహించేలా ఓ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక ప్రకటనలో కెమెరా ముందు, వెనక ప్రతీ ఒక్కరికీ భద్రతతో కూడిన పరిస్థితులు ఉండాలన్న దానికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. భద్రత, సాధికారితలకు చలన చిత్ర పరిశ్రమ ప్రతిరూపంగా నిలిపేందుకు సలహాలను అహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.

# తెరపైకి నందమూరి బాలకృష్ణ తనయుడు



**నందమూరి** కుటుంబ ప్రతిష్టాత్మక వారసత్వాన్ని కొనసాగిస్తూ విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు మనవడు, నటసింహ నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ, సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ హనుమాన్ విజయంతో దూసుకుపోతున్న క్రియేటివ్ మేకర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోస్ట్ ఎవైటెడ్ డెబ్యూ చేస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమైన ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఎం తేజస్వి నందమూరి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. అద్భుతమైన కథనంలో మన ఇతిహాసాలు ఆధారంగా రూపొందించబడే ఈ చిత్రాన్ని మోక్ష పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. మోక్షజ్ఞను కథానాయకుడిగా పరిచయం చేయడానికి బాలకృష్ణ, కుటుంబం సరైన ప్రాజెక్ట్, దర్శకుడి కోసం చూశారు. లార్జర్ దెన్ లైఫ్, విజువల్స్ వండర్స్ చిత్రాలను రూపొందించడంలో ప్రశాంత్ వర్మ తన సత్తాచాటారు. ప్రశాంత్ వర్మట్రాక్ రికార్డ్, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్, చెప్పుకోదగ్గ పాన్ ఇండియా విజయాన్ని సాధించడంతో, ప్రశాంత్ వర్మ, మోక్షజ్ఞ లాంచ్‌ప్యాడ్‌కు పర్ఫెక్ట్ ఛాయిస్ నిలిచారు. సోషియో-ఫాంటసీ కోసం ప్రశాంత్ వర్మతో కలిసి పని చేయాలనే నిర్ణయం, బాలకృష్ణ విజన్‌కి అనుగుణంగా మోక్షజ్ఞ సినీ రంగ ప్రవేశం చిరస్మరణీయంగా, మైల్ స్టోన్‌గా వుంటుంది. మోక్షజ్ఞ తన అరంగేట్రం, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ అందించడానికి శిక్షణ తీసుకున్నారు. నందమూరి అభిమానులను ప్రేక్షకులని అలరించడానికి నటన, ఫైట్లు, డ్యాన్స్‌లో ఎక్స్‌టెన్సీవ్ ట్రైనింగ్ తీసుకున్నారు. మోక్షజ్ఞ పుట్టిన రోజును సెలబ్రేట్ చేసుకుంటూ మోక్షజ్ఞ స్టైలిష్ అండ్ మోడరన్ అవతార్ ప్రజెంట్ చేసే బ్రాండ్ న్యూ స్టిల్ విడుదల చేశారు. తన మెస్మరైజింగ్ ప్రజెన్స్, ఆకర్షణీయమైన చిరునవ్వుతో కనిపించిన మోక్షజ్ఞ లుక్ అదిరిపోయింది. సోషల్‌మీడియాలో సెన్సేషనల్ వైరల్ అవుతోంది. ప్రశాంత్ వర్మ తన హీరోలను అద్భుతంగా ప్రజెంట్ చేయడంలో దిట్ట. ఈ లుక్ చూస్తుంటే మోక్షజ్ఞని అభిమానులు కోరుకునే విధంగా ప్రజెంట్ చేయబోతున్నారని అర్థమౌతోంది. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, మోక్షజ్ఞ పరిచయం చేయడం గొప్ప గౌరవం, అలాగే పెద్ద బాధ్యత. బాలకృష్ణ నాపై నాకథపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. ఈ స్క్రిప్ట్ మన ఇతి హాసాల నుండి స్ఫూర్తి పొందింది. ఇది చెప్పవలసి అద్భుతమైన కథల బంగారు గని. ఇది కూడా పివిసియులో ఒక భాగం, యూనివర్స్‌ని నెక్స్ లెవల్‌కి తీసుకెళ్తుంది. అన్నారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ, మోక్షజ్ఞ సినిమా లాంచ్ చేయడం ఆనందంగా వుంది. ఎస్ఎల్‌వి సినిమాలో మాకు ఈ సువర్ణావకాశం ఇచ్చిన బాలకృష్ణకి కృతజ్ఞతలు. మోక్షజ్ఞ తన అరంగ్రేటానికి సరిగ్గా అద్భుతమైన స్క్రిప్ట్‌తో ప్రశాంత్ వర్మ ముందుకు వచ్చారు. ఈ సినిమా పట్ల మేమంతా ఎక్సయిటింగ్ గా ఉన్నాం. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తాం అన్నారు.

# 'సరిపోదా శనివారం' హిట్ చేసిన ప్రేక్షకులకు థాంక్‌యూ

## నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్‌బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా, ఎస్‌జె సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం విజయ వేడుక నిర్వహించింది. నిర్మాత దిల్‌రాజు దర్శకులు హను రాఘవపూడి. శివనిర్వాణ, రాహుల్ సంకృత్యాన్ అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. విజయ వేడుకలో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, ఈ రోజు ఇక్కడికి వచ్చిన నా పెద్ద ఫ్యామిలీకి లవ్‌యూ ఆల్. థాంక్‌యూ సోమచ్. ఈ రోజు ప్రతి టీం మెంబర్ మనసు విప్పి సంతోషంగా మాట్లాడుతుంటే అది నిజమైన సక్సెస్‌కి నిర్వచనం. ఈ వేడుక చూస్తుంటే మనసు నిండిపోయింది. చుట్టూ వరదలు వున్నాయి. చాలా మందికి కష్టంగా వుంది. ఇలాంటి పరిస్థితిలో సరిపోదా శనివారం ఆడియన్స్ కొంచెం రిలీఫ్ ఇచ్చింది. బయట చాలా గ్లూమీగా వుంది. కాసేపు మైండ్ దాని నుంచి తీసేయడానికి వాళ్లందరికీ కొంచెం ఎంటర్‌టైన్మెంట్ ఇచ్చిదన్నది ఈ సినిమాకి దక్కిన బిగెగస్ట్ సక్సెస్. ఇలాంటి పరిస్థితిలో సినిమాకి బ్రహ్మరథం పట్టిన ఆడియన్స్ థాంక్‌యూ. సినిమా సక్సెస్ అవుతుందని నమ్మాను ఆ నమ్మకాన్ని నిజం చేసి చూపించారు. ఈ సినిమాకి పనిచేసిన వారందరికీ పేరు పేరున థాంక్స్. మీ అందరి కష్టం వల్లే సక్సెస్ ని ఇంత ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. శనివారం మాత్రమే రెచ్చి పోయే శనివారమోడు అంటారు. సినిమా నచ్చితే రెచ్చేపోయేవాళ్లని తెలుగు ప్రేక్షకులు అంటారు. థాంక్‌యూ సోమచ్ అన్నారు. మూవీ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, ఈ వేడుకకు విచ్చేసిన శివ, హను అన్న, రాహుల్, దిల్‌రాజుకి థాంక్‌యూ. ఈ సినిమాకోసం అందరూ అహర్నిషలు కష్టపడ్డారు. ఈ సక్సెస్ టీం అందరిది. నా డైరెక్షన్ టీం అందరికీ పేరు పేరున థాంక్‌యూ. ఎడిటర్ కార్తిక్‌కి, లిరిక్‌రైటర్ భరధ్వాజ్, నిర్మాత కళ్యాన్‌కి థాంక్‌యూ. నేను రాసిన దానికంటే అద్భుతంగా పెర్ఫామ్ చేసిన నాని, సూర్య, ప్రియాంక, సాయికుమార్‌కి పేరుపేరున థాంక్‌యూ, నానితో మళ్లీ వర్క్ చేయాలని ఉంది. నాని మా అందరికీ చాలా ప్రౌడ్‌గా ఫీల్ చేయిస్తున్నారు. థాంక్‌యూ సోమచ్ అన్నారు. యాక్టర్ ఎస్జే సూర్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఎంతో ప్రేమించిన మీ గుండెల్లో చోటిచ్చిన ఆడియన్స్‌కి థాంక్స్ చెప్పడానికి ఈ వేడుకకు వచ్చాను. నన్ను తెలుగు ప్రేక్షకుల్లోకి తీసుకొచ్చిన నా డైరెక్టర్ వివేక్ ఆత్రేయకు ధన్యవాదాలు. సరిపోదా శనివారం మంచి మూవీ. అని అన్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం ఈ సినిమాకి అవకాశం ఇచ్చిన డివివి ఎంటర్ టైన్‌మెంట్. థాంక్‌యూ వివేక్. చారు పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుంది. నాని నా ఫేవరేట్ ఇండస్ట్రీలో 16ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు ఇంతగా సపోర్టు ఇచ్చిన ఆడియన్స్‌కు థాంక్‌యూ సోమచ్ అన్నారు. ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా ఈ సినిమా లో పనిచేసిన అందరికీ పేరు పేరున కంగ్రాట్స్. ఈ సినిమాకు గూస్‌బంప్స్ మ్యూజిక్ ఇచ్చిన జెక్స్‌కి కంగ్రాట్స్. తెలుగులో 16 ఏళ్లుగా అన్ని వేరియేషన్స్ ఇస్తున్న ఎకైక హీరో నాని. తను చాలా హార్డ్‌వర్క్ చేసిన హీరో. ప్రతి నాయకుడిగా సూర్య అద్భుతంగా నటించారు. ప్రియాంక చాలా క్యూట్‌గా చేసింది. ఈ సినిమాని తెలుగు స్టేట్స్‌లో రిలీజ్ చేయడానికి ఇచ్చిన దానయ్యకి థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ హనురాఘవపూడి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇండస్ట్రీలో 16ఏళ్లు పూర్తి చేసుకున్న నానికి అభినందనలు. వివేక్ ఆత్రేయ అంటే చాలాఇష్టం, సరిపోదా శనివారంలో సీన్స్‌ని అద్భుతంగా డీల్‌చేశాడు. జెక్స్ అద్భుతమైన మ్యూజిక్‌ఇచ్చారు. టీం అందరికీ కంగ్రాట్స్ తెలిపారు. డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ మాట్లాడుతూ, ఇంత గొప్ప సక్సెస్ అందుకున్న 'సరిపోదా శనివారం' టీంకు కంగ్రాట్స్. ఈ క్రెడిట్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయకి దక్కుతుంది. ఇండస్ట్రీలో 16ఏళ్లు పూర్తిచేసుకున్న నానికి అభినందనలు. తెలుగులో నాని లాంటి నటుడు వుండడం గర్వంగా ఉంది అన్నారు. డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ, ఆడియన్స్‌కి ఇంత గొప్ప ఎంటర్ టైన్మెంట్‌ని అందిస్తూ 16 ఏళ్లు పూర్తి చేసుకున్న నానికి కంగ్రాట్స్. ఈ సినిమాలో వివేక్ ఎంత కష్టపడ్డాడోసినిమాచూస్తే అర్థంఅవుతుంది. ఈసినిమాలో పనిచేసినవారందరికీ పేరుపేరున థాంక్‌యూ అని అన్నారు.



# '35 - చిన్న కథ కాదు' కి ఫెంటాస్టిక్ రెస్పాన్స్



హీరో విశ్వదేవ్

నివేదథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రలు పోషించిన ఫీల్ గుడ్. హోల్సమ్ ఎంటర్‌టైనర్ '35- చిన్న కథ కాదు' సురేష్ ప్రొడక్షన్ ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమని రచన, దర్వకత్వం వహించారు. ఈ సినిమా ప్రిమియర్స్‌కి అద్భుతంగా రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హార్ట్ టచ్చింగ్ ఎమోషన్స్. హోల్సమ్ ఎంటర్‌టైన్‌తో అలరించి బ్యూటీఫుల్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈ నేపథ్యంలో హీరో విశ్వదేవ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు. **'35- చిన్న కథ కాదు' ప్రిమియర్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?** ప్రిమియర్స్ నుంచి ఫెంటాస్టిక్ రెస్పాన్స్ వచ్చింది. యూనానిమస్‌గా అందరూ సినిమా అద్భుతంగా వుందని చెప్పడం చాలా ఆనందంగా వుంది. విమర్శకులు, ప్రేక్షకుల ముక్త కంఠంతో సినిమాని ప్రశంసిస్తున్నారు. సినిమాకి అందరూ డిస్టింక్షన్ మార్కులు వేశారు. **ఈ సినిమా కోసం దాదాపు నెలరోజులు వర్క్ షాప్ జరిగిందని విన్నాం?** సినిమాలో డైలెక్ట్ ట్రైనింగ్, స్క్రిప్ట్ రీడింగ్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. క్యారెక్టర్స్‌పై ఎక్కువ చర్చించుకునేవాళ్లం. క్యారెక్టర్ ఆర్క్‌ని లోతుగా అర్దం చేసుకోవడానికి ఎక్కువ డిస్కర్షన్ చేసుకునేవాళ్లం. **కెరీర్ బిగినింగ్‌లోనే ఫాదర్ క్యారెక్టర్ చేయడం ఎలా అనిపించింది? స్టీరియోటైప్ అవుతుందేమో ఆలోచించారా?** స్టీరియో టైప్ అనేది ప్రతి ఇండస్ట్రీలో వుండే సమస్య. దాన్ని చేంజ్ చేయవచ్చనని నమ్ముతాను. కొత్తదనం చూపడం మన చేతుల్లో వుంటుంది. '35 - చిన్నకథ కాదు'లో నా క్యారెక్టర్ వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. **నివేదథామస్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** నివేదథామస్ చాలా సపోర్ట్ చేశారు. నేను కొత్తవాడిననే ఫీలింగ్ కలిగించలేదు. అంతా ఒక వేవ్‌లెంత్‌లో పనిచేశారు. అందుకే సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. గౌతమీ, భాగ్యరాజ్ చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమాకి చాలా వాల్యూ యాడ్ చేశారు. **గౌతమి ఎప్పుడూ సెట్‌లో రానా ఇన్వాల్మెంట్ ఎలా ఉంటుంది?** మంచి కథను ఎంచుకోవడంలో రానా ఎక్స్‌పర్ట్. మంచి కథలు, కొత్త కథలు చెప్పాలని తపన ఆయనలో వుంటుంది. **మీ కెరీర్‌లో '35- చిన్న కథ కాదు' ఎలాంటి అనుభూతి ఇచ్చింది?** ఇప్పటివంకు నేను చేసినవన్నీ బావున్నాయనే జోన్ లోనే చేశాను. అదిరిపోయేందనుకునే సినిమా మాత్రం '35- చిన్న కథ కాదు' నా కెరీర్‌లో అన్ని విషయంలో తృప్తినిచ్చిన సినిమా ఇది. **ఇలాంటి సినిమాలు స్టూడెంట్స్‌కి స్పెషల్ షోలు వేస్తుంటారు. మీకు అలాంటి ప్లాన్స్ ఉన్నాయా?** సినిమా అందరికీ నచ్చుతుంది. ఆడల్ట్స్‌కి కనెక్ట్ అవుతుంది. అడల్ట్స్, పిల్లలు, గ్రాండ్‌పేరెంట్స్ కలిసి చూడాల్సి నమూవీ.



హీరోయిన్ మీనాక్షిచౌదరి

# 'ది గోట్' లో నన్ను నేను రిలేట్ చేసుకునే క్యారెక్టర్

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్(ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఎజిఎస్ ఎంటర్ టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్, గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్‌తో నేషనల్ వైడ్‌గా ఈ సినిమా హ్యూజ్ బజ్‌క్రియేట్ చేస్తోంది. 'దిగోట్' సెప్టెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **విజయ్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** విజయ్‌తో వర్క్ చేయడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. విజయ్ పాలిటిక్స్‌కి ఎంటర్ అయ్యే ముందు చేసిన లాస్ట్ సినిమా ఇది. ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో స్కిన్ షేర్ చేసుకోవడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్. సినిమా రిలీజ్‌కోసం చాలా ఎక్సయిటింగ్‌గా ఎదురు చూస్తున్నాను. **ఈ ప్రాజెక్ట్‌లో ఎలా వచ్చారు?** -డైరెక్టర్ వెంకట్‌ప్రభు ఈ క్యారెక్టర్ కోసం అప్రోచ్ అయ్యారు. లుక్ టెస్ట్ చేసిన తర్వాత క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్ అని సెలెక్ట్ చేశారు. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?** నాది యంగ్ మోడరన్, కాలేజీ గోయింగ్ గర్ల్ క్యారెక్టర్. వెరీ ఫన్ అండ్ లవింగ్‌గా వుంటుంది. నా పర్సనల్ లైఫ్‌లో కూడా రిలేటబుల్ క్యారెక్టర్ ఇది. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్‌కి ఒక లేయర్ వుంటుంది. కథలో నా క్యారెక్టర్‌కి చాలా ఇంపార్టెన్స్ వుంటుంది. సినిమా ఎక్సయిటింగ్‌గా వుంటుంది. **మహేష్‌బాబుతో వర్క్ చేశారు. ఇప్పుడు విజయ్‌తో చేశారు. వారి మధ్య ఎలాంటి పోలికలు కనిపించాయి?** ఈ ఇద్దరితో వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఇద్దరూ చాలా క్రమశిక్షణ గల హీరోస్. సెట్స్‌లో అందరినీ సమానంగా గౌరవిస్తారు. వారితో వర్క్ చేయడం లైఫ్ టైం ఆపర్చ్యునిటీ. **గోట్‌లో స్నేహ, లైలా లాంటి సీనియర్స్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** స్నేహ, లైలా లాంటి సీనియర్స్‌తో వర్క్ చేయడం గ్రేట్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్. కెరీర్ బిగినింగ్‌లోనే ఇలాంటి అవకాశం రావడం ఆనందంగా వుంది. అందరూ నన్ను చాలా కేర్‌గా చూసుకున్నారు. **డైరెక్టర్ వెంకట్ ప్రభు గురించి?** వెంకట్ ప్రభు కూల్ పర్సన్ చిల్‌గా వుంటారు. ఆయన ఫిల్మ్‌మేకింగ్ యూనిక్‌గావుంటుంది. చాలా సపోర్టివ్‌గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం వెరీ న్యూఎక్స్‌పీరియన్స్. **బ్యాక్‌టు బ్యాక్ సినిమాలు చేయడం వెనుక స్పెష్ ప్లాన్ ఉందా?** స్పెషల్ ప్లాన్ అంటూ ఏవీ లేదండి. ఇందులో 2023లో సైన్ చేసిన సినిమాలు కూడా వున్నాయి. లక్కీ భాస్కర్. మెకానిక్ రాకీ బ్యాక్ టు బ్యాక్ రిలీజ్‌కి రావడం కో ఇన్సిడెంట్. **మీ సినిమాల ఎంపిక ఎలా వుంటుంది?** స్క్రిప్ట్ మోస్ట్ ఇంపార్టెంట్. కథ నచ్చితే తర్వాత నా క్యారెక్టర్ గురించి చూస్తాను. డిఫరెంట్ క్యారెక్టర్ చేయాలని ఇష్టపడతాను. అందులో నాది వెరీ డిఫరెంట్ అవతార్.

# మిస్టర్ సెలబ్రిటీ' నుంచి 'గజానన' పాట

సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలబ్రిటీ అనే సినిమా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్‌కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్యపాత్రలను పోషించారు. తాజాగా మిస్టర్ సెలబ్రిటీ నుంచి పాటను రిలీజ్ చేశారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆ వినాయకుడి నామస్మరణే వినిపిస్తోంది. వినాయకచవితి స్పెషల్ మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ హుషారైన దైవ భక్తిగల పాటను రిలీజ్ చేశారు. 'గజానన' అంటూ సాగే ఆ పాటను మంగ్లీ ఆలపించారు. గణేష్ రాసిన ఈ పాటకు వినోద్ ఇచ్చిన బాణీ హుషారుగా అనిపించింది. ఇక వినాయక చవితి నవరాత్రుల్లో ఈ పాట మార్మోగిపోయేలా కనిపిస్తోంది. గజానన అంటూ సాగే ఈ పాటలో వరలక్ష్మి శరత్‌కుమార్ వేసిన స్టెప్పులు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. చాలా రోజుల తరువాత వరలక్ష్మి శరత్‌కుమార్ ఇంత ఎనర్జీగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఈ వీడియో సాంగ్‌ని చూస్తుంటే నిజంగా ఉత్సవం జరిగినట్టు అనిపిస్తోంది. తెరపై ఈ పాట కచ్చితంగా ఓ పండుగలా ఉండబోతోందని పిస్తోంది. ఈ చిత్రాన్ని ఎన్ పాండురంగారావు, చిన్నరెడ్డయ్య సంయుక్తంగా ఆర్పి సినిమాస్ బ్యానర్ మీద నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు చెందిన రవికిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా ఈ మూవీ నుంచి విడుదల చేసిన టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు. తారాగణం: వరలక్ష్మి శరత్‌కుమార్, సుదర్శన్ పరుచూరి, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు. సాంకేతిక వర్గం: బ్యానర్– ఆర్పి సినిమాస్, నిర్మాత – చిన్న రెడ్డయ్య, ఎన్ పాండురంగారావు, రచయిత, దర్శకుడు, చెందిన రవికిషోర్, కెమెరా మెన్:శివకుమార్ దేవర కొండ.



# 'ఎస్‌డిఐ 18' నుంచి ఐశ్వర్యలక్ష్మి పరిచయం

మెగా సుప్రీం హీరో సాయి దుర్గతేజ్ స్ట్రాంగ్ కంటెంట్ సబ్జెక్టులను ఎంచుకుంటూ వరస సూపర్ హిట్స్‌తో దూసుకుపోతున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్ బస్టర్ విజయాల తర్వాత, రోహిత్ కెపి దర్శకుడిగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత, నిర్మాతలు కె.నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్‌కి ప్రాముఖ్యత ఉంది. మేకర్స్ సాయి దుర్గ తేజ్ సరసన నటించడానికి మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మిని ఎంపిక చేశారు. ఐశ్వర్య పుట్టినరోజు సందర్భంగా వసంతగా ఆమె క్యారెక్టర్‌ని పరిచయం చేశారు. ఏడారి లాంటి ల్యాండ్ స్కేప్‌లో సెట్ చేసిన పోస్టర్‌లో ఐశ్వర్య లుక్ ఆకట్టుకుంది. ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో వేసిన మ్యాసీవ్ సెట్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ హై -ఆక్టేన్, పీరియడ్ - యాక్షన్ డ్రామాలో సాయి దుర్గతేజ్ పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తు న్నారు. ఈ సినిమా కోసం ఆయన సరికొత్త మేకోవర్ అయ్యారు. ఈపాన్ ఇండియా మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. తారాగణం: సాయి దుర్గతేజ్, ఐశ్వర్యలక్ష్మి. రచన, దర్శకత్వం: రోహిత్ కె.పి.



# వరద బాధితులకు అండగా నిలుస్తాం : చిత్ర పరిశ్రమ

ఎప్పుడు ప్రకృతి విపత్తులు సంభవించినా బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో వచ్చిన వరదల వల్ల ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. దీంతో బాధితులను ఆదుకోవడానికి సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. చిత్రపరిశ్రమలోని అన్ని విభాగాలు కలిసి సాయం చేసేందుకు నడుం బిగించారు. ఈ సందర్భంగా పిల్మ్ ఛాంబర్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సినీ పరిశ్రమ చేయబోతున్న యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, విజయవాడ, ఖమ్మంలో వరదలు వల్లచాలా మంది బాధ పడుతున్నారు. ఇలాంటి విపులు ఎప్పుడు వచ్చినా సాయం చేసేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. అలాగే ఈసారి కూడా ఎలాంటి సహాయ సహకారాలు చేస్తే బాగుంటుంది అనే దానిపై చర్చించాము. పిల్మ్ ఛాంబర్ తరఫున ఏపీకి రూ.25 లక్షలు, తెలంగాణకు రూ. 25 లక్షలు. అలాగే తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ తరఫున ఏపీకి 10లక్షలు, తెలంగాణకు 10లక్షలు, అలాగే ఫెడరేషన్ తరఫున చెరో 5లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాం. రెండు రాష్ట్రాల సీంఎం రిలీఫ్‌ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్ నంబర్స్ అలాగే, ఛాంబర్ నుంచి ఒక అకౌంట్ నంబర్ ఇస్తున్నాం. సహాయం ఇవ్వాలకునే వారు ఈ అకౌంట్స్‌కు డబ్బులు పంపించవచ్చు అని తెలిపారు. సీనియర్ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ, ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా మన పరిశ్రమ ఆదుకునే విషయంలో ముందుంటుంది. ఇప్పుడు కూడా సినీపరిశ్రమ అండగా ఉంటుంది. మా కుటుంబం నుంచి కోటి రూపాయలు అందిస్తున్నాం. ఎవరికీ ఎలాంటి సాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. అని చెప్పారు. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లా డుతూ, మేము ఈ స్థాయికి రావడానికి కారణం ప్రజల ఆదరణే. ఇప్పుడువాళ్లు కష్టాల్లో ఉన్నారు. ఇలాంటి సమయంలో మనం వాళ్లను ఆదుకోవాలి. అలాగే మాకు ఎప్పుడూ అండగా ఉండే ప్రభుత్వాలకు మద్దతును తెలియజేయడానికే ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాం' అని చెప్పారు.





భాగ్యశ్రీ బోర్సే న్యూ లుక్

# వినాయక ప్రసాదాలు

### తీపి ఉండ్రాళ్లు...

కావలిసినవి : బియ్యప్పిండి: 1 కప్పు, నెయ్యి: కొద్దిగా ఉప్పు, చిటికెడు



నీళ్లు : 1 కప్పు.
ఉండ్రాళ్లలో నింపడానికి... పచ్చికొబ్బరి కోరు: 1 కప్పు కొబ్బరి పొడి: 1/2 కప్పు, వేయించిన గసాలు : 1 కొద్దిగా యాలకుల పొడి: 1/2 స్పూను.

**తయారు చేసే విధానం :** కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చేయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి.
ఒక గిన్నెల్లో నీళ్ల తీసుకుని వేడి చెయ్యాలి. కప్పు నెయ్యివేసి మరిగిన తరవాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బాల్‌లాగా తయారుచేసి అందులో కొబ్బరి పాకాన్నికొద్దిగా ఉంచి మూసివేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి. వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

### కుడుములు

**కావలసిన పదార్థాలు :** నానబెట్టిన మినప్పప్పు:1 కప్పు ఇడ్లీరవ్వ: 2 కప్పులు, తగినంతపనస ఆకులు : కొన్ని



**తయారు చేసే విధానం :** మినపప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులనుపై పిండిని కొద్ది వేసి ఆకులతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస ఆకులతో ఉడికించిన ఈ కుడుములు ఆరోగ్యానికి చాలా మంచిది.

### శ్రీ వినాయక వందనం !

శ్రీ గణనాయక విశ్వ వినాయక
శ్రీ గణనాయక విద్యా వినాయక
శ్రీ గణనాయక సిద్ధి వినాయక
శ్రీ గణనాయక బుద్ధి వినాయక
శ్రీ వినాయక వందనం !
శ్రీ గణనాయక జ్ఞాన వినాయక
శ్రీ గణనాయక పర్యావరణ వినాయక
శ్రీ గణనాయక కైలాస వినాయక
శ్రీ గణనాయక కరుణా వినాయక
శ్రీ వినాయక వందనం !
శ్రీ గణనాయక విఘ్న వినాయక
శ్రీ గణనాయక మట్టి వినాయక
శ్రీ గణనాయక హేరంభ వినాయక
శ్రీ గణనాయక పార్వతీ వినాయక
శ్రీ వినాయక వందనం !

- ఎల్ ప్రఫుల్ల చంద్ర

### తాలికలు :

**కావలసినవి :** గోధుమపిండి : 1/4 కప్పు, నీళ్లు: సరిపడినన్ని, యాలకులపొడి: చిటికెడు, బియ్యపిండి



: ఒక కప్పు. తయారు చేసే విధానం : గోధుమ పిండి, చపాతీ పిండిలా కలుపుకొని సేమియాలా సన్నగా పాలికలు తయారుచేసుకొని వెడలానపటి పళ్లెంలో వేసుకొని ఆరనివ్వాలి. ఒక గినెనలో రెండు కప్పుల నీళ్లు పోసి తాలికలు ఉడికించాలి. తరువాత పొడిగా చేసిన బెల్లం వేసి మరికొంతసేపు ఉడికించి, తర్వాత బియ్యప్పిండి నీళ్లల్లో కలిపి మరిగే నీళ్లల్లో ఉండలు కట్టకుండా వేసుకోవాలి. కొద్దిగా ఉడికిన తరువాత యాలకుల పొడి వేయాలి. ఇష్టమైనవారు ఇందులో పాలు కూడా పోసుకోవచ్చు.

# సర్వ దేవతల రూపం గణపయ్య



**తొండమునేకదంతమును**
**తారపు బొజ్జయు**
**వామహస్తమున్**
**మెండుగా మ్రోయు గజ్జెలును**
**మెల్లని చూపుల్**
**మందహాసమున్**
**కొండొక గుజ్జురూపమును**
**కోరిన విద్యలకెల్ల నొజ్జవై**
**యుండెడి పార్వతీతనయ !**
**ఓయి గణాధిపా! నీకు**
**మ్రొక్కెదన్.**

ఏనుగు తల ఉంటుంది. తలకు తొండం ఉంటుంది. ఆ తొండానికి ఒక దంతం ఉంటుంది. పెద్ద బొజ్జ ఉంటుంది. అందమైన చేతులు, రమ్యంగా చిరుసవ్వడి చేసే గజ్జెలు ఉంటాయి. చల్లని చూపు మందహాసంతో, కొంచెం పొట్టిగా కనిపించే ఆ దేవుడు ఎవరు ఏ విద్యలను మనసార కోరుకుంటే గురువుగా వాటిని ప్రసాదించే వాడు పార్వతీపుత్రుడు. ఆ వినాయకుడు శివుని ప్రమధగణాలకు అధిపతి. అందుకే ఓ గణాధిపా నీకు మొక్కుతున్నాం.. అంటూ ప్రార్థిస్తున్నాం. మన హిందూ సాంప్రదాయంలో ప్రతిరోజు ఏదో ఒక పండుగ ఉంటుంది. పండుగ వస్తుందంటే ముఖ్యంగా పిల్లలకు ఎంతో సంబరం. వాళ్ల ఉత్సాహం ఇంత అంతాకాదు వినాయకుని పేరు విన్న పలికిన ఏదో తెలియని శక్తి మనల్ని ఆవహించినట్టుగా అనుభూతి కలుగుతుంది.
తాము చేపట్టే ఏ కార్యక్రమమైనా సరే ఎటువంటి ఆటంకం కలగనీయడు విఘ్నేశ్వరుడు అని ప్రతిభక్తుడు నమ్ముతాడు. ఏ పూజ కానీ వ్రతం కానీ ఏ శుభకార్యం కానీ ప్రారంభించే ముందు పసుపు విఘ్నేశ్వర పూజ చేస్తాం. చివరకు వినాయక చవితి వ్రతానికి కూడా పసుపు గణపతి పూజ చేసి తీరాలి అని శాస్త్రాలు చెపుతున్నాయి. వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఒకటి. పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. 1892లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి ప్రజల మద్దతు సాధించాడు. భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో అతను చేసిన కృషి అనన్య సామాన్యం. వినాయక చవితినాడు ఉదయాన్నే మేల్కొని, అభ్యంగన స్నానమాచరించి, శుభ్రమైన దుస్తులు ధరించి వినాయకుని వ్రతమాచరించాలి. ఇంటిని శుభ్రపరచుకొని అరటి బోధలతో మండపం ఏర్పాటు చేసి పాలవెల్లి కట్టిన పీఠంపై తెల్లని వస్త్రం పరచి, మట్టి వినాయకుని ప్రతిష్టించి 21 రకాల పత్రాలతోను, షోడశోపచారాలతో పూజించాలి. వినాయకునికి పానకము, వడపప్పు, కుడుములు, మోదకాలు, కొబ్బరి, చెరకు, బెల్లం, ఉండ్రాళ్ళు, లడ్డూలు, నైవేద్యం సమర్పించాలి. వినాయకోత్పత్తి కథను అందులోని ముఖ్యమైన ఉపకథలను చదువుకుని అక్షింతలను తలపై ధరించాలి. వినాయకుడి కోసం ఏర్పాటు చేసిన గృహ మండపంలో ఆ ఇంటిలో చదువుకునే పిల్లలు ఉన్నట్లయితే వారి పాఠ్యపుస్తకాలు, నోట్సులు, పెన్నులు, పెన్సిల్లు మొదలైనవి వినాయకుని వద్ద ఉంచటం ఆనవాయితీగా వస్తున్నది. అట్టా చేయటం వల్ల పిల్లలు ఎటువంటి ఆటంకం లేకుండా చదువులో ముందుకు సాగుతారని నమ్మకం. అలాగే గృహ యజమాని వ్యాపారస్తులు అయినట్టయితే వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు సాగించే పుస్తకాలను విఘ్నేశ్వరుని ముందు ఉంచి ఎటువంటి ఆటంకాలు లేకుండా వ్యాపారం సాగాలని కోరుకుంటారు. వినాయక చవితి నాడు విఘ్నేశ్వరుడిని 21 రకాల ఆకులతో పూజిస్తారు. వినాయక చవితి అంటే ముఖ్యంగా మూడు కార్యక్రమాలు తప్పనిసరి. విగ్రహం తేవడం. మండపాల్లో పెట్టే నవరాత్రుల పాటూ పూజించడం, ఆఖరుగా నిమజ్జనం చేయడం. మనం మట్టితో చేసిన వినాయకుని ప్రతిమను మాత్రమే పూజించాలి. ఎందుకంటే మట్టితో చేసిన ప్రతిమ పంచభూతాల సమాహారం. ఆ మట్టి ప్రతిమను పూజించటం ద్వారా మనం పంచభూతాలను వాటి అధిష్టాన దేవతలను పూజిస్తున్నాం. ఇది ఇతర పదార్థాలతో చేసిన గణపతిని పూజించడం ద్వారా నెరవేరదు. వినాయకుని విగ్రహాన్ని నీళ్లలో నిమజ్జనం చేయడం ద్వారా ఆ విగ్రహంలో ఉన్న పంచ తత్వాలు క్రమంగా వాటిలో లీనం అవుతాయి. వినాయకుడంటే అందరికి ఎంత భక్తిభావమో, తన భక్తుల పట్ల గణపతికి కూడా వల్లమాలిన వాత్సల్యం ఆ స్వామి రూపం, ఆ స్వామి నామాలు మనకు ఎన్నో విషయాలను ప్రబోధిస్తాయి. భాద్రపద శుద్ధ చవితినాడు యథావిధిగా వినాయకుని పూజించి వ్రతకల్పములోని శమంత కోపాఖ్యానాన్ని విని అక్షతలు తలపై వేసుకున్న వారికి ఆరోజు చంద్ర దర్శనం అయినా కూడా అపనిందలు కలగవు అని



శ్రీకృష్ణుడు చెప్పాడు. ఆ నాటి నుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రోజు దేవతలు, మహర్షులు, మనుషులు తమ శక్తి




తగినట్లుగా గణపతిని పూజించి తమ కోరికలు తీర్చుకుంటున్నారు. ఈకథను చదివిగాని, వినిగాని తలపై అక్షతలను వేసుకొని వినాయక వ్రతాన్ని ముగించాలి. చివరగా వినాయకుని ఎదుట వీలైనన్ని గుంజీలు తీసి సాష్టాంగ నమస్కారాలు చేయాలి. అలాగే గణపతి నవరాత్రుల్లో వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణపతి మండపాలలో విగ్నేశ్వరుని చేతిలో ఉన్న లడ్డూలను వేలం పాట ద్వారా సొంతం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు భక్తులు. వినాయక చతుర్థినాడు సమీపంలోని వినాయక ఆలయాలను సందర్శించడం ద్వారా అష్టైశ్వర్యాలు, మానసిక సంతృప్తి లభిస్తాయి.
అలాగే ఆలయాల్లో 108 ఉండ్రాళ్లతో పూజ, గణపతి ధ్యానశ్లోకం, గరికతో గణపతి గకార అష్టోత్తరం, గణేశ నవరాత్రి ఉత్సవములు నిర్వహిస్తే వంశాభివృద్ధి, సకలసంపదలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. అలాగే మీ గృహానికి వచ్చిన ముత్తైదువులకు తాంబూలముతో పాటు గణపతి స్తోత్రమాల, గరికతో గణపతి పూజ, శ్రీ గణేశారాధన, శ్రీ గణేశోపాసన వంటి పుస్తకాలను అందజేయడం ద్వారా దీర్ఘసుమంగళీ ప్రాప్తం కలుగుతాయని అంటారు. శ్రీ గణేశోపాసన వంటి పుస్తకాలను అందజేయడం ద్వారా దీర్ఘసుమంగళీ ప్రాప్తం కలుగుతాయని అంటారు. బొజ్జ గణపయ్యకు కుడుములు, ఉండ్రాళ్లంటే మహాప్రీతి. తొల పూజ అందుకునే విఘ్నేశ్వరునికి ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించి పనులకు శ్రీకారం చుడితే ఏ ఆటంకమూ రాదని చెబుతారు. ఉండ్రాళ్లు తయారుచేసి బొజ్జ గణపయ్య ఇష్టపడి తినేలా చేయండి. ఇంట్లో పూజకోసం ఏర్పాటు చేసుకున్న మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేసేవరకు, ఉదయం, సాయంత్రం రెండు పూటలా నైవేద్యం పెట్టి హారతి ఇస్తుండాలి. పూజ పూర్తయ్యాక అక్షతలు వేసి విగ్రహాన్ని కదిలించాలి. తప్పుల్ని క్షమించమని కోరుతూ పూజ ముగించాలి. ఈ చవితి రోజున చంద్రుడిని చూడడం దోషం, చవితి చంద్రుడు ఈ రోజు నుండే ఆకాశంలో విహరిస్తాడు. ఎవరైనా చంద్రుడిని పొరపాటున చూస్తే ఈ మంత్రం జపము చేయడం చాలా మంచిది.
**సింహః ప్రసేన మవదీత్, సింహో జాంబవంతాహతః**
**సుకుమారక మారోధీ, స్తవహ్యేశ స్యమంతకః**
సర్వేజనా సుఖినోభవంతు.

- రేపాక రఘునందన్

---

పాలు పోషకాలతో నిండి ఉంటాయి చిన్నా, పెద్దా.. అందరూ క్రమం తప్పకుండా తీసుకుంటే




# పాలతో అందం ఆరోగ్యం !

అనారోగ్యం బారిన పడకుండా ఉంటాం.
పాలలోని పోషకాలు మనకు శక్తితోపాటు రక్షణనూ ఇస్తాయి. మరి ఈ పాలలో ఉండే మరిన్ని సుగుణాలేంటో చూద్దామా..
పాలలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్ పాంథోనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి మూలకాలు, విటమిన్-ఎ, డి, బి6 లాంటి పోషకాలుంటాయి. వీటిలోని క్యాల్షియం దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఆస్టియోపోరోసిస్ నుంచి కాపాడుతుంది. మాంస కృత్తులు కండరాలు బలపడటానికి దోహదపడతాయి.
రోజూ రాత్రిపూట గ్లాసు పాలు తాగితే చక్కగా నిద్రపడుతుంది. కండరాలన్నీ సాంత్వన చెందుతాయి కూడా. . బరువు తాగ్గాలనుకునేవారికిపాలు చక్కటి ఎంపిక. గోరువెచ్చని పాలలో కాస్తంత పసుపు వేసుకుని తాగితే గొంతునొప్పి, జలుబు దూరమవుతాయి.
. పోషకాలుండే పాలను రోజూ రెండు పూటలా తాగితే చర్మం కాంతిమంతంగా తయారవ్వుతుంది. పాలలోని విటమిన్లు, మినరల్స్ ఒత్తిడిని తగ్గిస్తాయి. బడలికగా, అలసటగా అనిపించిన ప్పుడు ఓ గ్లాసు పాలు తాగి చూడండి. నిస్సత్తువ వెంటనే పోతుంది. క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే శరీరం డీ హైడ్రేట్ అవదు.

# కురులపై వాతావరణ కాలుష్యం

**వాతావరణ కాలుష్యం** మన కురులపై చూపే దుష్ప్రభావమెంతో ! దానితోడు రసాయనాలు ఎక్కువ. ఉండే షాంపూలను వాడితే జుట్టు మరింత పాడవుతుంది. మరేం చేద్దామంటారా? తలస్నానానికి ముందు ఈ చికిత్సలు ప్రయత్నిస్తే సరి. కప్పు నీటిలో కొన్ని వేపాకులు, 10-15 తులసి ఆకులు వేసి మరిగించాలి. గోరువెచ్చగా అయ్యాక నీటిని వడకట్టి పక్కన ఉంచాలి. ఆకులను మిక్సీ పట్టి, ఆ మిశ్రమంతో పాటు 3 స్పూన్ల కలబంద గుజ్జును ఆ నీటికి కలపాలి. ఆపై మాడు నుంచి కురుల వరకు దీన్ని పట్టించి, పావుగంట



య్యాక తలస్నానం చేస్తే సరి. ఇది తలపై ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంతోపాటు కురులు చిట్లడాన్నీ నివారిస్తాయి. శీకాయ, ఉసిరి ప్యాక్ కూడా కురులకు దివ్యౌషధం. అయితే దీని తయారీకి రెండు రోజులు కేటాయించాలి మరి. ఒక ఇనుప కడాయి తీసుకొని సమపాళ్లలో రెండు పొడులనూ తీసుకొని నీటిలో నానబెట్టాలి. రెండోరోజు మాడు, కురులకు పట్టించి, మృదువుగా రుద్దాలి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేసి చూడండి. మెరిసే కురులు సొంతమవుతాయి. ఇవి చుండ్రునీ నివారిస్తాయి. ముల్తానీ మట్టి మోముకి చేసే మేలెంతో మనకు తెలుసు. మాడునీ ఆరోగ్యంగా ఉంచుతుందని తెలుసా? రెండు స్పూన్ల ముల్తానీ మట్టికి మజ్జిగను కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. అయిదు నిమిషాలు పక్కన పెట్టి, తర్వాత తలకు రాసుకోవాలి.
ఆరాక చల్లని నీటితో తలస్నానం చేయాలి. జుట్టు బరకగా, పొడిబారుతున్నట్లు కనిపిస్తోంటే దీన్ని ప్రయత్నించండి. వాటికి తేమను అందించి మృదువుగా చేయడమే కాదు.. చెమట కారణంగా ఏర్పడే దురద, దద్దుర్లనూ తగ్గిస్తుంది.

---







# నిమిషంలో మండపం అలంకరణ..



చిన్నా, పెద్దా మెచ్చే వినాయకచవితి పండగలో గణేశుడి ఆసనం.. అలంకరణది ప్రత్యేక స్థానం. ఇతరుల కంటే వైవిధ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడానికి పోటీలు పడుతుంటారు. అయితే ఈ సారి మీకంత శ్రమ అక్కర్లేకుండా రెడీమేడ్‌గా దొరుకుతున్నాయివి. కోరుకున్నట్లు కస్టమైజ్డ్ చేసే ఈ డెకార్ స్టాండులనీ, అలంకరణ సామగ్రిని అందిస్తున్నారు వెండార్లు. వీటితో క్షణాల్లో విఘ్నేశ్వరుడి కోసం వేదికను తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు, తర్వాత వాటిని జాగ్రత్తగా వాడుకోవచ్చు. వాటినోసారి మీరూ చూసేయండి.









---

# వెండి వస్తువులు కొత్తగా..

**వర్షాకాలంలో వెండి వస్తువులు నల్లగా మారే అవకాశాలు ఎక్కువ.** ఇందుకు కారణం గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటమే. ఇలా గాల్లోని తేమతో జరిగే రసాయనిక చర్య వల్ల వెండి నల్లగా మారిపోతుంది. ఫలితంగా అది మెరుపుని కోల్పో తుంది అందుకే వెండి వస్తువులను వీలైనంత వరకు గాలి తేమ తగలని ప్రదేశంలో భద్రపరచాలంటారు. అయితే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఒక్కోసారి ఇవి నల్లగా మారి మెరుపు కోల్పోతుంటాయి. ఇలాంటప్పుడు కొన్ని ఇంటి చిట్కాలతో తిరిగి వాటిని మెరిపించ వచ్చుంటు న్నారు నిపుణులు.

**వేడి నీళ్లతో...** వెండి నగలు, వస్తు వులపై బాగా మురికి పేరుకు పోయినప్పుడు వేడి నీళ్లతో దాన్ని సులభంగా శుభ్రం చేయచ్చు. ఇందుకోసం రెండు కప్పుల వేడి నీళ్లలో కొద్దిగా డిటర్జెంట్ పౌడర్‌ని కలపాలి. ఆ తర్వాత శుభ్రం చేయాలనుకుంటున్న వెండి వస్తువుల్ని అందులో కొద్దిగా కాసేపు ఉంచాలి. అనంతరం బయటకు తీసి, మెత్తని బ్రష్‌తో సన్నితంగా రుద్దాలి. ఆ తర్వాత పొడిగా ఉన్న మెత్తని వస్త్రంతో తుడిచేస్తే ఫలితం ఉంటుంది.

**ఉప్పు నీళ్లతో..** కాస్త నల్లగా మారిన వెండి వస్తువుల్ని ఉప్పు నీళ్లతో సులభంగా శుభ్రం చేసుకోచ్చు. కొన్ని నీళ్లు తీసుకని అందులో కొద్దగా ఉప్పు కలపాలి. దానిలో నల్లగా మారిన వెండి వస్తువుల్ని కాసేపు ఉంచాలి. ఆ తర్వాత మెత్తటి బ్రష్‌తో రుద్దిదతే నలుపు పూర్తిగా వదిలిపోయి పూర్వపు మెరుపును సంతరించుకుంటాయి.

**టూత్‌పేస్ట్‌తో...** టూత్‌పేస్ట్‌లో ఉండే క్యాల్షియం వెండి వస్తువులను ధగధగలాలా



చేస్తుంది. ఈ క్రమంలో కొద్దిగా పేస్ట్‌ని తీసుకుని దాన్ని వెండి వస్తువుకు పల్చని పొరలా పూయలి. టూత్‌పేస్ట్ పూర్తిగా ఆరిపోయే దాకా ఆగాలి. ఆ తర్వాత టిష్యూ పేపర్‌తో తుడిచి నీటితో శుభ్రం చేసేయాలి. ఇలా చేస్తే వాటి మెరుపు తిరిగొస్తుంది. ఇంకా వెండి వస్తువుల నలుపు పూర్తిగా వదలకపోతే ఇది పద్ధతిని మరోసారి పాలో అయితే సరి.

---

# ఆరోగ్యకరమైన హద్దులు అవసరం

కచ్చితత్వంతోనూ, డిమాండింగ్‌గానూ ఉండాలి. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. కచ్చితత్వంతో ఉండడానికీ, ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు. అందరిలో మంచివాళ్లుగా పేరొందాలనుకునే తాపత్రయమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే. ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేక పోతారు. ముందు మీరు ఎలాంటి సంశయాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి. టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించాలనే విషయాన్ని వాళ్లకు అర్థమయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నదీ ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగుతారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలుకుంటారు.



# పారాలింపిక్స్‌లో భారత్ పతకాల పంట





## హైజంప్‌లో పసిడితో మెరిసిన ప్రవీణ్

## జూడోలో గంట మోగించిన పార్మర్

## భారత్ ఖాతాలో 26కు చేరిన పతకాలు


**న్యూఢిల్లీ:** పారాలింపిక్స్-2024లో భారత్ పతకాల మోత మోగిస్తోంది. హై జంప్ టి64 విభాగంలో భారత్ ఖాతాలో పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ గెలుపుతో ఆరో స్వర్ణం చేరింది. దీంతో పారా ఒలింపిక్స్‌లో భారత్ 6 పసిడి పతకాలు సాధించడం ఇదే తొలిసారి. ఇక ఈ పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ కైవసం చేసుకున్న పతకాల సంఖ్య 26కి చేరింది. ఇందులో 6 స్వర్ణ పతకాలు, 9 రజతపతకాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక టోక్యోలో రజతానికి పరిమితమైన ఉత్తరప్రదేశ్ పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ ప్యారిస్‌లో మాత్రం పొరపాట్లకు తావివ్వ లేదు. శుక్రవారం నాటి ఈవెంట్లో 21 ఏళ్ల ప్రవీణ్ అత్యుత్తమంగా 2.08 మీటర్ల దూరం దూకి గోల్డ్ మెడల్ ఖాయం చేసుకున్నాడు. 2.06 మీటర్లతో రెండో స్థానంలో ఉన్న అమెరికాకు చెందిన డెరెక్ లాక్సిడెంట్, 2.03 మీటర్లతో మూడో స్థానంలో ఉన్న ఉజ్బెకిస్తాన్ పారా అథ్లెట్ తెముర్బెక్ గియాజోవ్‌లను వెనక్కి నెట్టి ప్రవీణ్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుని పారా విశ్వ క్రీడ వేదికపై త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించాడు. ప్రవీణ్ సాధించిన స్వర్ణంతో ప్యారిస్ ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన భారత్ అథ్లెట్లలో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో అవనీ లేఖరా, పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో నితేశ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ అంటిల్, పారా ఆర్చరీ పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో హర్వీందర్ సింగ్, పారా అథ్లెటిక్స పురుషుల క్లబ్‌త్రోలో ధరంబీర్ ఉన్నారు. మరోవైపు పారాలింపిక్స్‌లో చరిత్రలో పురుషుల జూడోలో భారత్ తొలి పతకం నెగ్గింది. పురుషుల 60 కేజీల జే 1విభాగంలో భారత్ పారా అథ్లెట్ కపిల్‌పార్మర్ అద్భుతన ప్రదర్శనతో కాంస్యం దక్కించుకున్నాడు. బ్రాంజ్ మెడల్ ఈవెంట్‌లో కపిల్ కేవలం 33 సెకన్లలోనే ప్రత్యర్థి బ్రెజిల్‌కు చెందిన డి ఒలివెరా పనిపట్టాడు. ప్రత్యర్థి వీపు మ్యాట్‌కు తగిలేలా పడేసి కపిల్ విజేతగా నిలిచి భారత్ తరపున జూడోలో పతకం నెగ్గిన తొలి అథ్లెట్‌గా చరిత్ర సృష్టించాడు.



# హాకీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ రెడీ

## చైనా వేదికగా 8 నుండి 17 వరకూ టోర్నీ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో కాంస్య పతకంతో మెరిసిన భారత్ పురుషుల హాకీ జట్టు మరో టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఈ నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకూ చైనా వేదికగా పురుషుల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024 జరగనుంది. ఈ టోర్నీలో ఆతిథ్య చైనాతో పాటు, భారత్, పాకిస్థాన్, దక్షిణ కొరియా, జపాన్‌లు పాల్గొననున్నాయి. ఈ నెల 8వ తేదీన చైనాతో జరిగే తొలి మ్యాచ్‌లో భారత్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. అలాగే 9వ తేదీన జపాన్, 11న మలేషియాతో, 12న కొరియాతో, 14న పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. ఈ నెల 17న ఫైనల్ జరగనుంది. కాగా ఈ టోర్నీ కోసం 18 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టు పయనమైంది. దీనికి సంబంధించిన జట్టు సభ్యులను ఇప్పటికే హాకీ ఇండియా ప్రకటించింది. ఈ జట్టులో పలువురు కొత్త ఆటగాళ్లకు అవకాశం దక్కింది. సీనియర్ ప్లేయర్స్ అయిన మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ, హార్దిక్ సింగ్‌లకు ఈ టోర్నీ నుండి విశ్రాంతినిచ్చారు. పారిస్ ఒలింపిక్స్‌తో వీడ్కోలు కలిపిన స్టార్ గోల్ కీపర్ శ్రీజేశ్ స్థానంలో కిషన్ బహదూర్ పాఠక్, సూరజ్ కర్కేరాలు ఎంపికయ్యారు. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో ఆడిన జట్టులోని 10 మంది ఆటగాళ్లకు ఈ టోర్నీలో మళ్లీ అవకాశం దక్కింది.



## డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో.. నీరజ్ ఇన్, నదీమ్ ఔట్

**న్యూఢిల్లీ:** బ్రస్సెల్స్ డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు భారత్ బల్లెం వీరుడు, ఒలింపిక్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా అర్హత సాధించాడు. ఈ పోటీలు ఈ నెల 13, 14 తేదీల్లో జరగనున్నాయి. ఇక నీరజ్ గాయం కారణంగా జ్యూరిచ్ డైమండ్ లీగ్‌కు దూరంగా ఉన్నప్పటికీ 14 పాయింట్లతో నాలుగో స్థానం సాధించి బ్రస్సెల్స్ లీగ్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. ఈ జాబితాలో గ్రెనడా ఆటగాడు అండర్సన్ పీటర్స్ 29 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 21 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. చెక్ రికపబ్లిక్‌కుచెందిన జాకుబ్ వడ్లెజ్ 16 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. అదేవిధంగా మోల్డోవాకు చెందిన ఆండ్రియన్ మర్దారే 13 పాయింట్లు, జపాన్‌కు త్రోయర్ రొడెరిక్ జెంకీ డీన్ 12 పాయింట్లతో టాప్-6లో చోటు దక్కించుకున్నారు. అయితే ఈ డైమండ్ లీగ్ పోటీలకు ప్యారిస్ ఒలింపిక్స్ బంగారు విజేత, పాకిస్థాన్ స్టార్ జావెలిన్ రతోయర్ అర్షద్ నదీమ్ అర్హత సాధించా లేకపోయాడు.

# ఈ క్రికెటర్లు చాలా రిచ్ గురూ



## సొంత ఫ్లైట్స్‌తోనూ శ్రీమంతులు

## వరల్డ్ రిచ్ క్రికెటర్లలో తొలి మూడు స్థానాల్లో భారత్ స్టార్లు

**న్యూఢిల్లీ:** క్రికెటర్ అంటేనే కోట్ల రూపాయల సంపాదన. అదే గుడ్ విల్ ఉన్న ఆటగాడు అయితే వారి ఆదాయం గురించి చెప్పక్కర లేదు. ఇక భారత్ దేశంలో క్రికెట్ స్టార్‌ల సంపాదన చూస్తే కళ్లు తిరుగుతాయి. భారత్ క్రికెట్ బోర్డు నుండి వేతనాలు, ఐపీఎల్ ఫీజులు, అడ్వర్టైజ్‌మెంట్లు, బ్రాండ్ ఎండార్స్‌మెండ్‌లతో సంపాదన భారీగా ఉంది. ఖరీదైన బంగ్లాలు, రిసార్ట్‌లు, కోట్ల రూపాయల విలువైన కార్లతో లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నారు. అంతేకాదు కొందరు క్రికెటర్లు అయితే సొంతంగా ప్రైవేట్ ఫ్లైట్స్‌ను సమకూర్చుకున్నారు. మార్చితో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను విరాట్ కోహ్లీ దేశంలో అత్యధికంగా రూ.66 కోట్ల పన్ను చెల్లించిన క్రికెటర్‌గా నిలిచాడు. రెండో ప్లేస్‌లో రూ.38 కోట్లతో ఎంస్‌ధోనీ, రూ.28 కోట్లతో మూడో స్థానంలో సచిన్ టెండూల్కర్, రూ.23 కోట్లతో తర్వాత గంగూలీ, రూ.13 కోట్ల రూపాయలను హార్దిక్ పాండ్యా, రూ.10 కోట్లు రిషబ్ పంత్ పన్ను కింద చెల్లించారు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్ల జాబితాలో భారత్ క్రికెటర్లు తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. వారిలో సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే రిచెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నారు. సుదీర్ఘ కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించి, క్రికెట్ గాడ్‌గా సచిన్ టెండూల్కర్ పేరు సంపాదించాడు. అతనికి సొంతంగా ఒక ప్రైవేట్ జెట్ కూడా ఉంది. ఈ జెట్ విలు రూ.250 కోట్లుగా ఉంది. ఇక రెండో స్థానంలో ఉన్న ధోనీ ఇండియాకు మూడు ఐసిసి ట్రోఫీలు అందచేసిన ఏకైక కెప్టెన్‌గా ఉన్నాడు. ఇతనికి సొంతంగా రూ.110 కోట్ల విలువైన ప్రైవేటు జెట్ ఉంది. ఇక రన్ మెషీన్‌గా పేరొందిన విరాట్ కోహ్లీ ప్రపంచంలోని ధనవంతులైన క్రికెటర్లలో మూడో స్థానంలో ఉన్నాడు. అతడు ప్రస్తుతం ఏటా సచిన్, ధోనీ కంటే ఎక్కువ సంపాదిస్తున్నాడు. అతని వద్ద ఖరీదైన కార్లు, ప్రైవేట్ జెట్ ఉన్నాయి. అతడి జెట్ విలువ రూ.120 కోట్లు. కాగా కపిల్ దేవ్‌కు క్రికెట్ చరిత్రలో గొప్ప ఆల్ రౌండర్‌గా గుర్తింపు ఉంది. 1983లో ఇండియాకి తొలి సారి ప్రపంచ కప్‌ను అందించాడు. స్వాతంత్ర్యానంతరం ప్రైవేటు జెట్‌ను కొనుగోలు చేసిన మొదటి వ్యక్తిగా నిలిచాడు. ఇతని వద్ద ఉన్న ప్రైవేట్ జెట్ విలు రూ.110 కోట్లు. టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా దేశంలో అత్యంత ధనిక క్రికెటర్లలో ఒకడుగా ఉన్నాడు. ఇతని వద్ద రూ.40 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ ఉంది.

# బుచ్చిబాబు టోర్నీలో ఫైనల్స్‌కు హైదరాబాద్



**న్యూఢిల్లీ:** తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బుచ్చిబాబు క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ జట్టు ఫైనల్స్‌కు చేరింది. ఆతిథ్య తమిళనాడు ప్రెసిడెంట్స్ ఎలెవన్‌తో ముగిసిన సెమీ ఫైనల్లో హైదరాబాద్ జట్లు 64 పరుగులు తేడాతో విజయం సాధించింది. దులీప్ ట్రోఫీ-2024 కోసం హైదరాబాద్ జట్టు రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ ఈ మ్యాచ్‌కు దూరం కాగా, రాహుల్ సింగ్ జట్టును నిపిస్తున్నాడు. మూడు విభాగాల్లో సమిష్టిగా రాణించిన హైదరాబాద్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 260 పరుగులు లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 68.2 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (5/62), అనికేత్‌రెడ్డి (4/59)లు ప్రెసిడెంట్స్ ఎలెవన్ పతనాన్ని శాసించగా, రోహిత్ రాయుడు ఓ వికెట్ తీశాడు. ప్రెసిడెంట్ ఎలెవన్ బ్యాటర్లలో రాధాకృష్ణ 40 పరుగులు, మాధవ ప్రసాద్ 39 పరుగుల టాప్ స్కోరర్లుగా నిచిలిచారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 78.4 ఓవర్లలో 313 పరుగులు చేసింది. హిమతేజ 91 పరుగులతో తృటిలో శతకాం చేజార్చుకోగా, నితేశ్ కణ్ణా 59 పరుగులు, సీవీ మిలింద్ 58 పరుగులతో హాఫ్ సెంచరీలు చేసి తమ సత్తా చాటారు. తనయ్ గ్యాగరాజన్ 40 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 9వ వికెట్‌కు 54 పరుగులు జోడించాడు. అనంతరం తమిళనాడు ప్రెసిడెంట్ ఎలెవన్ 100.4 ఓవర్లలో 327 పరుగులు చేసింది. 14 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకుంది. రితిక్ ఈశ్వరన్ 100 సెంచరీలు చేయగా, విమల్ 75 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించాడు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (7/95) ఏడు వికెట్లతో సత్తా చాటగా, సీవీ మిలింద్ (2/59) వికెట్ల తీశాడు. 14 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ 81 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగకుల డిక్లేర్ చేసింది. రోహితన రాయుడు 104 బంతుల్లో 61 పరుగులు, సీవీ మిలింద్ 53 పరుగులతో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. కాగా ఈ నెల 8వ తేదీన ప్రారంభమయ్యే ఫైనల్లో హైదరాబాద్ చత్తీస్‌గఢ్‌తో తలపడనుంది.

# చందాకొచ్చర్ దంపతులకు సుప్రీం నోటీసులు

**ముంబై, సెప్టెంబర్ 6:** ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. చందాకొచ్చర్ దంపతుల అరెస్టు అక్రమం అంటూ గతేడాది బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. అనంతరం ఈ విషయంపై సిబిఐ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సిబిఐ అప్పీల్‌ను స్వీకరిస్తూ ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియచేయాలంటూ న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, పివి సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం కొచ్చర్ దంపతులకు తాజాగా నోటీసులు జారీచేసింది. ఈయేడాది ప్రారంభంలో ఇదే కేసులో విడియోకాన్ గ్రూప్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్‌కు బెయిల్ మంజూరు చేసినందుకు వ్యతిరేకంగా వీరిపై ఏజెన్సీ దాఖలు చేసిన మరో పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టు తెలిపింది. విడియోకాన్ గ్రూప్ కంపెనీకు 2012లో మంజూరు చేసిన రుణాల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు చందా కొచ్చర్ దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అప్పుడు బ్యాంకు సిఇఒ హోదాలో ఉన్న ఆమె రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయగా, అది నిరర్ధక ఆస్తిగా మారడంతో ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. విడియోకాన్‌కు మంజూరు రుణంలో కోట్లాది రూపాయలకు దీపక్ కొచ్చర్ నిర్వహించే న్యూపవర్‌లో విడియోకాన్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్ పెట్టుబడులుగా పెట్టినట్లు పేర్కొంది. ఈ కేసులో



చందా కొచ్చర్ దంపతులు మోసం, అక్రమాలకు పాల్పడ్డారని సిబిఐ అభియోగాలు మోపింది. ఐపిసి, మనీ లాండరింగ్ నియంత్రణ చట్టం నిబంధనల కింద చందా కొచ్చర్, దీపక్ కొచ్చర్‌తో పాటు విడియోకాన్ గ్రూపునకు చెందిన వేణుగోపాల్ ధూత్, న్యూపవర్ రెన్యూవబుల్స్, సుప్రీమ్ ఎనర్జీ, విడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్, విడియోకాన్ ఇండస్ట్రీస్‌లపై ఎఫ్ఐఆర్‌ను సిబిఐ నమోదు చేసింది.

# బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ అభయహస్తం..

**ముంబై, సెప్టెంబర్ 6:** భారత బిలియనీర్ గౌతమ్ అదానీ సంస్థ పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌తో వాణిజ్యం చేస్తున్న విషయం విదితమే. ప్రస్తుతం ఆ దేశంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభంలోనూ అదానీ గ్రూప్ అండగా ఉంటుందని కీలక ప్రకటన వెలువరించింది. అదానీ పవర్ సంస్థ బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేస్తున్న విషయం విదితమే. అయితే ప్రస్తుతం ఆ దేశం నుంచి రావాల్సిన చెల్లింపు బకాయిలు దాదాపు 800 మిలియన్ డాలర్లకు చేరుకున్నప్పటికీ, నిరంతరాయంగా సరఫరా కొనసాగిస్తామని అదానీ గ్రూప్ హామీ ఇచ్చిందని వెల్లడైంది. అయితే బకాయిల చెల్లింపులను వేగవంతం చేయాలని అదానీపవర్ బృందం ప్రస్తుత బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఈ క్రమంలో ప్లాంట్‌ను నిర్మించడంలో చేసిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి రుణదాతల నుంచి పెరుగుతున్న ఒత్తిఇని ఎదుర్కొంటున్నట్లు గ్రూప్ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తెలియచేసింది. ఈ క్రమంలో ఆలస్యం కారణంగా వచ్చే వడ్డీతో పాటు చెల్లింపులు త్వరలో క్లియర్ అవుతాయని అదాని గ్రూప్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. వాస్తవానికి అదానీ గ్రూప్ జార్ఖండ్‌లోని అదానీ పవర్ 1,600 మెగావాట్ల గొడ్డ ప్లాంట్ బంగాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు (బిపిడిబి)తో 100 శాతం సరఫరా ఒప్పందాన్ని కొనసాగిస్తున్న విషయం విదితమే. దీని నుంచి సగటున నెలవారీ 90 నుంచి 100 మిలియన్ డాలర్లు విలువైన విద్యుత్ పంపిణీ కొనసాగుతోంది. కంపెనీ గతంఒ అధికారంలో ఉన్న షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో గొడ్డ పొంట్ల నుంచి 1చ496 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి నవంబర్ 2017లో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం విదితమే. అదానీ నేతృత్వంలో కొనసాగుతున్న గొడ్డ పవర్ ప్లాంట్ దాదాపు 2 బిలియన్ డాలర్ల వ్యయంతో ఏర్పాటు చేయబడింది. ఇది ఇండియాలో మొట్టమొదటి కమీషన్డ్ ట్రాన్స్‌నేషన్ పవర్ ప్రాజెక్ట్. ఇక్కడ ఉత్పత్తి చేయబడిన విద్యుత్‌లో 100శాతం మరొక దేశానికి సరఫరా చేయబడుతోంది. అదానీపవర్ ఈప్లాంటులో జూన్ 2023 నుంచి ఉత్పత్తిని ప్రారంభించిబంగ్లాదేశ్‌కు నిరంతరాయంగా సరఫరాకు కొనసాగిస్తోంది.



# రెండో అతిపెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా భారత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** భారత్‌లో 5జి స్మార్ట్‌ఫోన్ల వినియోగం రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతుంది. తాజాగా విడుదలైన డేటా ప్రకారం భారత్ ప్రపంచంలోనే రెండో అతి పెద్ద 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా నిలిచింది. అగ్రరాజ్యం అమెరికాను దాటి ఈ ఘనతను సాధించడం విశేషం. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 5జి స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో చైనా మొదటి స్థానంలో ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా 32శాతం వాటాను కలిగి ఉండగా, భారత్ 13శాతం వాటాను కలిగి ఉందని నివేదిక తెలిపింది. జాబితాలో 10శాతం మార్కెట్ వాటాతో అమెరికా మూడవ స్థానానికి పడిపోయింది. కంపెనీల వారీగా ఆపిల్, శాంసంగ్ గ్లోబల్ 5జి హ్యాండ్‌సెట్ షిప్‌మెంట్‌లలో ముందున్నాయి. మొత్తం 5జి స్మార్ట్‌ఫోన్లలోఆపిల్ కంపెనీ 25శాతం వాటాను కలిగి ఉంది. ప్రధానంగా ఐఫోన్ 15, ఐఫోన్ 14 సిరీస్‌ల అగ్రగామిగా ఉన్నాయి. తర్వాత శాంసంగ్ 5జి హ్యాండ్‌సెట్‌లలో 21శాతం కంటే ఎక్కువ వాటాతో రెండోస్థానంలో ఉంది. ముఖ్యంగా గెలాక్సీ ఎ సిరీస్, ఎస్24సిరీస్ ఎక్కువ షిప్‌మెంట్‌లను కలిగి ఉన్నాయి. బడ్జెట్ ధరల్లో 5జి హ్యాండ్‌సెట్‌లు లభిస్తుండడంతో అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ఈ విభాగంలో అధిక వృద్ధిని సాధించాయి.



# సెబి చీఫ్‌పై కాంగ్రెస్ మరో సంచలన ఆరోపణ

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6:** సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డు ఛైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. ముంబైలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబి దర్యాప్తు చేస్తున్న ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించిన కాంగ్రెస్, ఇది అవినీతికి సంబంధించిన వ్యవహారమని దుయ్యబట్టింది. దీనిపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. ఇది కేవలం సొంత ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాదు. అవినీతికి సంబంధించిన కేసు. సెబి సభ్యురాలిగా ఉన్న బుచ్, ముంబైలోని ఓ ప్రాపర్టీని 208-19లో క్యారల్ ఇన్ఫో సర్వీసెస్ అనే సంస్థ అద్దెకు ఇచ్చారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక కేసుల్లో సెబి దర్యాప్తు చేస్తున్న ఓ కంపెనీకి క్యారల్ ఇన్ఫో అనుబంధ సంస్థగా ఉన్న ఈ రెండు కంపెనీల ప్రమోటర్లు కూడా ఒకరే. 2018-19 నుంచి 2023-24 వరకు అద్దె రూపంలో మాధవి మొత్తంగా రూ.2.16 కోట్లు పొందారు అని మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా ఆరోపణలు చేశారు. సెబీకి సమగ్రత, జవాబుదారీతనం పతనమైందనడానికి ఇంత



కంటే ఏం ఆధారాలు కావాలని కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేష్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసు కోవడం లేదన్నారు. 2017 నుంచి 2021 వరకు సెబి సభ్యురాలిగా ఉన్న మాధవి, 2022 మార్చి 2న సెబి ఛైర్ పర్సన్‌గా నియమితుల య్యారు. 2017 వరకు సెబిలో చేరినప్పటి నుంచి, ఇప్పటి వరకు ఐసిఐసిఐ బ్యాంకు అధికారి హోదాలో జీతభత్యాలు అందు కున్నారని తెలిపింది. సెబి సభ్యురాలిగా ఉన్నప్పుడు ఐసిఐసిఐబ్యాంకుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరుపుతూనే, అదేబ్యాంకు నుంచి ఆదాయం పొందా రన్న విషయం ప్రధాని మోడీకి తెలుసా అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రశ్నించారు.

# రూ.5లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో సూచీలు ఆద్యంతం ఒత్తిడికి గురయ్యాయి. మరి కొన్ని గంటల్లో వెలువడబోయే అమెరికా ఉద్యోగ డేటాపై దృష్టిసారించిన ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇది మార్కెట్ సెంటి మెంట్‌ను దెబ్బ తీసింది. ఫలితంగా వరుసగా మూడోరోజు సూచీలునష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకు పైగా కుంగిపోగా, నిఫ్టీ 2,900 మార్క్‌ను కోల్పోయింది. ఫలితంగా దాదాపు రూ.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్ ఉదయం 82,171 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై, చివరికి 1,017 పాయింట్లు నష్ట పోయి 81,183 పాయింట్ల వద్ద ముగిసింది.

నిఫ్టీ 292 పాయింట్ల నష్టంతో 24,852 పాయింట్ల వద్ద నిలిచింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బిపిసి ఎల్, ఐసి ఐసిఐ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, కోల్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, దివీస్ ల్యాబ్స్, ఎల్‌అండ్‌టి, హీరో మోటార్ కార్ప్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.